మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 27.09.2026 | సంపుటి : 01 | సంచిక : 268 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 27.09.2026 | Volume : 01 | Issue : 268 | Pages : 12 | Cost : 2/- |

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దినపత్రిక మరియు ప్రజావాణి ఛానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

## – ప్రధాని పదవికి వన్నెతెచ్చిన మహనీయుడు: సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి, సెప్టెంబర్26 :** మౌనమునిలా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో శనివారం మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్‌రెడ్డి కొనియాడారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేలా కీలక ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ మిగతా2లో...




# 30న ఇండియా బ్లాక్ కీలక భేటీ

## - సీఈసీ వ్యవహారం, 'సర్'పై ఉమ్మడి కార్యాచరణకు కసరత్తు

**న్యూఢిల్లీ:సెప్టెంబర్26 :** ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కొనసాగుతున్న వివాదాల నేపథ్యంలో ఇండియా బ్లాక్ కీలక సమావేశానికి సిద్ధమైంది. సెప్టెంబరు 30న న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ పార్టీల నేతలు సమావేశం కానున్నట్లు నవతెలంగాణ తెలిపింది. ఎన్నికల కమిషన్ వ్యవహారంపై భవిష్యత్ మిగతా2లో...

### అంగన్‌వాడీ కేంద్రాలకు

# మహర్దశ

**తెలంగాణలో 5,008 కేంద్రాల ఆధునీకరణకు చర్యలు**

**రూ.30.04 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి:కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్26 :** తెలంగాణలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. 'సక్షమ్ అంగన్‌వాడీ' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 5,008 కేంద్రాలను ఆధునీకరించేం దుకు రూ.30.04 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి వెల్లడించారు.ఆధునీకర ణలో భాగంగా చిన్నారులకు అనువైన వాతావరణం, మిగతా2లో...

### ఈసీనెట్‌పై సమీక్షకు

# ఈసీ ఆదేశం

- సీనియర్ డిప్యూటీ ఈసీ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- ఎస్ఐఆర్‌పై నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనన్న ఎన్నికల సంఘం




# తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ

## – రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనితకు కేసీఆర్ నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్26 :** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెకు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, ధిక్కార స్ఫూర్తికి చాకలి ఐలమ్మ నిలువెత్తు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. నాటి రాచరిక, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా మిగతా2లో...



# నవంబర్ తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు : ట్రంప్

**వాషింగ్టన్ సెప్టెంబర్26 :** కాల్పుల విరమణ కోసం ఇరాన్ చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరస్కరించినట్టు తెలుస్తోంది. నవంబరులో అగ్రరాజ్యంలో జరగనున్న మధ్యంతర ఎన్నికల తర్వాత , టెహ్రాన్‌పై మళ్లీ దాడులు చేసేందుకు సిద్ధమవ్వాలని ట్రంప్ భావిస్తున్నట్టు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. మిగతా2లో...

# కాంగ్రెస్ నేతలకు సవాల్

- 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ
- లక్ష మంది జన సమీకరణకు ఏర్పాట్లు.. వెయ్యి బస్సులు



**సిరిసిల్ల,సెప్టెంబర్26 :** ప్రజా పాలనకు వెయ్యి రోజులు దాటిన సందర్భంగా ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ కాంగ్రెస్ నేతలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. 'చలో సిరిసిల్ల' పేరుతో చేపడుతున్న కార్యక్రమంలో సీఎం పాదయాత్రతో పాటు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సభకు లక్ష మంది జనాన్ని సమీకరించాలని మిగతా2లో...

# విజయవంతంగా గణేశ్ నిమజ్జనాలు

## - ప్రశాంతంగా ముగిశాయి.. సీపీ సజ్జనార్




### ఖైరతాబాద్ ఉప ఎన్నికలో

# పోటీ చేస్తాం

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటన**

**ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా తీసుకెళ్తామని వెల్లడి**



**హైదరాబాద్,సెప్టెంబర్26 :** ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన తరపున ప్రత్యక్షంగా పోటీ చేస్తామని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. త్వరలో తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రధాన అంశాలుగా తీసుకుని మిగతా2లో...

# సీఎం రాకతో.. గులాబీ లో గుబులు



- సిరిసిల్ల సీఎం సభతో రాజకీయాల్లో పెను మార్పు
- వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల లో కాంగ్రెస్ జెండా ఎగురనుంది.
- సీఎం సభకు భారీ జన సమీకరణకు నాయకుల పిలుపు

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26,ప్రజావాణి**

సిరిసిల్లకు సీఎం రాకతో గులాబీలో గుబులు మొదలైందని ఈనెల 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించనున్న సభతో సిరిసిల్ల రాజకీయం లో పెను మార్పు రానుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం సభ జన సమీకరణపై శనివారం సిరిసిల్లలోని సాయి మణికంఠ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు హాజరైయ్యారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అనేక మిగతా2లో...

# మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలోనూ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సీఎం పేర్కొన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేయడంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకారం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు.

మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో విద్యా హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ--పునరావాస చట్టం వంటి కీలక చట్టాలు అమల్లోకి వచ్చిన విషయాన్ని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. భూమిలేని పేదలకు కూడా పరిహారం అందేలా పునరావాస చట్టం ద్వారా హక్కులు కల్పించారని తెలిపారు.మన్మోహన్ సింగ్ జ్ఞాపకార్థం ఢిల్లీలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం కోరారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలను, దేశానికి అందించిన కృషిని భావితరాలకు గుర్తుచేసే అవకాశం ఏర్పడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# 30న ఇండియా బ్లాక్ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణతో పాటు పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరుతూ పార్లమెంట్‌లో మరోసారి నోటీసు ఇచ్చే అంశాన్ని కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. 'సర్' అమలు, ఎన్నికల సంఘం నిర్ణయాలపై తమ అభ్యంతరాలను ఉమ్మడిగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిపక్ష పార్టీలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి.

**'సర్'పై ఉమ్మడి వైఖరికి కసరత్తు**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సంఘంలోనే 'సర్'కు సంబంధించిన కొన్ని నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు వచ్చిన వార్తలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 30న జరిగే సమావేశంలో ఈ అంశంపై ఉమ్మడి వైఖరిని ఖరారు చేసే అవకాశముంది.ఎన్నికల కమిషన్ వ్యవహారంపై ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం కోసం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇండియా బ్లాక్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలతో ఆయన చర్చలు జరిపి సమావేశానికి అనుకూలత సాధించే ప్రయత్నం చేస్తున్నట్లు నవతెలంగాణ పేర్కొంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో పాటు పలువురు నేతలతోనూ ఆయన సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది.

**దేశవ్యాప్త ఆందోళనలపై చర్చ**

ఎన్నికల కమిషన్ పనితీరు, 'సర్'పై ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నిరసనలు నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు జరిగినట్లు సమాచారం. జమ్మూకాశ్మీర్, అసోం, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, మణిపూర్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాల్లోనూ నిరసనలు నమోదయ్యాయి. సెప్టెంబరు 30 సమావేశంలో దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణ, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహం, 'సర్'పై ఉమ్మడి వైఖరి తదితర అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఆర్‌జేడీ, డీఎంకే, ఆప్ తదితర పార్టీల అగ్రనేతలు సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**మరోసారి తొలగింపు నోటీసుపై కసరత్తు**

జ్ఞానేష్ కుమార్‌పై పార్లమెంట్‌లో మరోసారి తొలగింపు నోటీసు ఇచ్చే అంశంపైనా ప్రతిపక్ష పార్టీలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం లోక్‌సభ, రాజ్యసభల్లో నోటీసు సమర్పించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో 'సర్' అమలుపై తమ అభ్యంతరాలను ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇక సెప్టెంబరు 29న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఎన్నికల కమిషన్ అంశంతో పాటు తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. అనంతరం సెప్టెంబరు 30న జరిగే ఇండియా బ్లాక్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఈసీనెట్‌పై సమీక్షకు ఈసీ ఆదేశం

**న్యూఢిల్లీ:సెప్టెంబర్26 :** ఈసీనెట్ వ్యవస్థ పనితీరుపై సమీక్ష చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నేతృత్వంలో ఏర్పాటయ్యే ఈ కమిటీలో ఐఐటీ లేదా ఐఐఐటీకి చెందిన స్వతంత్ర నిపుణుడిని కూడా చేర్చనున్నారు. ఈసీనెట్ సంబంధిత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుందా అనే అంశాన్ని కమిటీ పరిశీలించి నివేదిక సమర్పించనుంది. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నేపథ్యంలో ఈసీనెట్, ఓటరు నమోదు ప్రక్రియపై వివాదం నెలకొన్న సమయంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈసీనెట్‌లో రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారులకు వారి చట్టబద్ధ అధికారాలకు అనుగుణంగా పాత్ర ఆధారిత ప్రాప్యత ఉందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్‌లో ఇప్పటికే పలు మార్పులు చేసినట్లు తెలిపింది.ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని ఉత్తర్వులు, షెడ్యూళ్లను ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ పేర్కొంది. 2025 జూన్ 24న జారీ చేసిన ఎస్ఐఆర్ ఉత్తర్వును సుప్రీంకోర్టు 2026 మే 27న సమర్థించిందని తెలిపింది. ఎస్ఐఆర్‌పై కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయంటూ వచ్చిన కథనాల నేపథ్యంలో ఈసీ ఈ వివరణ ఇచ్చింది.ఇదే సమయంలో ఎస్ఐఆర్‌లో నోటీసులు అందుకున్న ఓటర్లకు ప్రక్రియను సులభతరం చేసే చర్యలను కూడా ఈసీ ప్రకటించింది. అవసరమైన పత్రాల సేకరణకు బూత్ స్థాయి అధికారులు సంబంధిత ఓటర్ల ఇళ్లకు వెళ్లేలా నిర్ణయించింది. ఢిల్లీ, మహారాష్ట్రలో క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలు గడువును పొడిగించడంతో పాటు భవిష్యత్తులో ఎన్నికల సంఘం సమావేశాల అజెండాను ముందుగానే సభ్యులకు అందించి, సమావేశ నిర్ణయాల వివరాలను నమోదు చేయాలని నిర్ణయించింది.ఈసీనెట్, ఓటరు జాబితా నిర్వహణకు సంబంధించిన అధికారాలపై ఇటీవల ఎన్నికల కమిషనర్ల మధ్య అభ్యంతరాలు వ్యక్తమైనట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో తాజా సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సంఘం మాత్రం తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామని స్పష్టం చేసింది.

(మొదటి పేజీ తరువాయి)

# సీఎం రాకతో.. గులాబీ లో గుబులు.

ఇబ్బందులు ఎదుర్కొ న్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. సిరిసిల్లలో ఈనెల 30న నిర్వహించనున్న సీఎం సభతో ఉత్తర భారతదేశ రాజకీయాల్లోనూ మార్పులు వచ్చేలా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతి న్నప్పటికీ.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.సిరిసిల్లను ఆత్మహత్యలకు నిలయంగా కాకుండా ఆత్మహత్యల విముక్తి ప్రాంతంగా మార్చడంతో పాటు ప్రజలకు చేతినిండా పని కల్పించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదైన కేసుల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.



దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. 2014లో కాంగ్రెస్ నుంచి 18 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే.. వారిలో 13 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని పదవులు ఇచ్చిన చరిత్ర కేటీఆర్‌దేనని విమర్శించారు.సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆయన నాయకత్వంపై విభేదించిన పలువురు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు.కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, ఈనెల 30న జరిగే సీఎం సభకు భారీగా ప్రజలను తరలించాలని కోరారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల 30న సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సభ అందుకు పునాదిగా మారుతుందని అన్నారు. 1989 నుంచి సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలవకపోయినా.. పార్టీని నమ్ముకుని కార్యకర్తలు అనేక ఇబ్బందులు, కేసులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని మంత్రి లక్ష్మణ్‌కుమార్ కోరారు.

**భారీ జన సమీకరణకు సన్నాహాలు**

సిరిసిల్లలో జరగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. భారీ జన సమీకరణకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించేలా నాయకులు, కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించారు. సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏ.ఎం. సి చైర్మన్ లు,మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలకు సవాల్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు.జిల్లాలోని మండలాల వారీగా కాంగ్రెస్ ముఖ్య నేతలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వరుసగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సభకు ప్రజలను తరలించే ఏర్పాట్లు, పాదయాత్రలో పాల్గొనే వారి సమీకరణ, ఇతర నిర్వహణ అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి జన సమీకరణ కోసం సుమారు వెయ్యి బస్సులను వినియోగించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డులోని ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా మీదుగా చేనేత చౌక్ నుంచి రగుడు సమీపంలోని సభా ప్రాంగణం వరకు సీఎం రేవంత్‌రెడ్డి పాదయాత్ర నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. సిరిసిల్ల, కోనరావుపేట ప్రాంతాల నుంచి రెండు వేల మందికి పైగా పాదయాత్రలో పాల్గొనేలా సన్నాహాలు చేస్తున్నారు.సభా ఏర్పాట్లను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో పాటు ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావులు పరిశీలించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితర అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడంపై అధికారులు దృష్టి సారిస్తున్నారు.

**రాజకీయంగా ఆసక్తి**

సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బలమైన రాజకీయ ప్రాబల్యం ఉండటంతో కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఈ సభపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ నిర్వహిస్తుండటంతో కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. జిల్లాలో కొనసాగుతున్న జన సమీకరణ, సన్నాహక సమావేశాలతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఇటీవల సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించిన భూముల వ్యవహారాలు, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు వచ్చిన భూ ఆక్రమణలపై విచారణ అంశాలు కూడా రాజకీయంగా చర్చకు వచ్చాయి.

# నవంబర్ తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు : ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ఓడరేవులపై అమెరికా తమ దిగ్బంధనాన్ని ఎత్తివేస్తే , దానికి బదులుగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడంతోపాటు అణు చర్చలను పునరుద్ధరిస్తామని టెహ్రాన్ ప్రతిపాదించింది.

ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఈ శాంతి ప్రణాళికను అగ్రరాజ్యానికి తెలియజేశామని , దీనిపై ఒప్పందం కుదిరితే హర్మూజ్‌ను ఏడు రోజుల్లో తిరిగి తెరుస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే దీనిపై ట్రంప్ విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, హర్మూజ్ పేరుకు బదులుగా ట్రంప్ జలసంధి అని రాసి ఉన్న మ్యాప్ ఫోటోను ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం హర్మూజ్‌లో అమెరికా దిగ్బంధనంతోపాటు ఇరాన్ ఆంక్షలు అమల్లో ఉన్నాయి.

# అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత సదుపాయాలు, ఆరోగ్యంపోషణకు అవసరమైన వసతులను అభివృద్ధి చేయనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలుగానే కాకుండా చిన్నారుల ప్రాథమిక విద్య, ఆరోగ్యం, సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలిచేలా చర్యలు చేపట్టనున్నారు.రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక వసతుల మెరుగుదలకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాదిలో 5,938 కేంద్రాలకు మరుగుదొడ్లు, 3,815 కేంద్రాలకు తాగునీరు, 14,271 కేంద్రాలకు విద్యుత్ సదుపాయం కల్పించినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.అంగన్‌వాడీల బలోపేతంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు ఆరేళ్లలోపు పిల్లలకు ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ వంటి సేవలు మెరుగ్గా అందే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయి.

# తెలంగాణ తెగువకు ప్రతీక చాకలి ఐలమ్మ

(మొదటి పేజీ తరువాయి)

రైతాంగ హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.భూస్వాముల ఆధిపత్యాన్ని ఎదురించి ప్రజల హక్కుల కోసం ఐలమ్మ పోరాడారని కేసీఆర్ గుర్తుచేశారు. అణచివేతకు గురైన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన ధైర్యం, న్యాయపోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం, బహుజన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం సామాజిక న్యాయానికి ప్రేరణగా నిలిచిందన్నారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ సాధన ఉద్యమంలో ధిక్కార భావన కొనసాగిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఆమె పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు తమ ప్రభుత్వ హయాంలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించామని తెలిపారు.ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా రైతాంగం, మహిళలు, శిశువులు, బహుజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, కులవృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో పోటీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నారు.ఖైరతాబాద్ స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నికకు మార్గం ఏర్పడింది. దానం అనర్హతకు సంబంధించిన పరిణామాల నేపథ్యంలో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే సమయాన్ని బట్టి ఎన్నిక నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని నివేదికలు పేర్కొంటున్నాయి.ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కవిత వ్యాఖ్యానించారు. ఈ అంశంపై కాంగ్రెస్‌పై ఆమె విమర్శలు చేశారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రి యలో గందరగోళం ఉందని, రీ-ఎడిట్ అవకాశం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొని, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వంపై కూడా కవిత పలు విమర్శలు చేశారు. ఫామ్‌హౌస్‌ల అంశంతో ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆరోపించారు. తాను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన ఆస్తుల వివరాలకు సంబంధించి ఆరోపణలు నిరూపిస్తే ఆ మొత్తాన్ని తిరిగి ఇస్తానని పేర్కొన్నారు. ఖైరతా బాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# విజయవంతంగా గణేశ్ నిమజ్జనాలు

**హైదరాబాద్:సెప్టెంబర్26 :** నగరంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో ముగిశాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. నిమజ్జనాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.గణేశ్ శోభాయాత్రలు, నిమజ్జనాల సందర్భంగా పోలీసు సిబ్బంది నిరంతరం విధుల్లో పాల్గొన్నారని సీపీ తెలిపారు. ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణేశ్ విగ్రహాల నిమజ్జనాలను పోలీసులు సమన్వయంతో పర్యవేక్షించారని సజ్జనార్ తెలిపారు. భక్తులు పోలీసులకు సహకరించడం వల్లే నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.నిమజ్జనాల్లో విధులు నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు, గణేశ్ ఉత్సవ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ పండుగలు, ప్రజా కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ సమన్వయంతో పనిచేస్తుందని సజ్జనార్ పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ సమస్యలను సీడబ్ల్యూసీ దృష్టికి రేవంత్

## - 29 న ఢిల్లీకి సీఎం



**హైదరాబాద్ :సెప్టెంబర్26:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ నెల 29న ఢిల్లీ వెళ్లనున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించనున్నారు. ఓటర్లకు నోటీసులు, పత్రాల సమర్పణ, ఓటర్ల జాబితా సవరణలో ఎదురవుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ అనుసరించాల్సిన తదుపరి కార్యాచరణపై కూడా చర్చించే అవకాశం ఉంది.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే గౌతు శిరీష




**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాసలో చేపడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ స్థలాన్ని సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, తదుపరి చేపట్టాల్సిన పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తయితే ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులు, పాదచారులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పనుల పురోగతిని అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష స్పష్టం చేశారు.

## పుట్టపహాడ్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. ఆంజనేయులుకు 'జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ' పురస్కారం




**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)**కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో విద్యాబోధనలో అంకితభావం, విద్యార్థుల ప్రగతి పట్ల నిరంతర తపన కనబరుస్తున్న పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ ఎం. ఆంజనేయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు--2026కు ఎంపికయ్యారు. ఈ ప్రకటన పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.సమయపాలన, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం:గత నాలుగేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా 100 శాతం హాజరుతో విధులు నిర్వహిస్తూ ఆంజనేయులు తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకుని, పదో తరగతి విద్యార్థులతో పాటు (ఎన్ఎంఎంఎస్) పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. శాస్త్రీయ దృక్పథం, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల--సమాజ అనుసంధానంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయం.పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం:విద్యాబోధనకే పరిమితం కాకుండా పాఠశాల మౌలిక వసతుల కల్పనలోనూ ఆయన తనవంతు తోడ్పాటు అందించారు. తన తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో సొంత నిధులతో అసెంబ్లీ డయాస్ (వేదిక) నిర్మించి సేవాభావాన్ని చాటుకున్నారు.హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు:ఆంజనేయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేంద్ర బహదూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ పురస్కారం పుట్టపహాడ్ పాఠశాలకే కాక మొత్తం గ్రామానికే గర్వకారణమని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# దొరల గడీలను గడగడలాడించిన దీరవనిత చాకలి ఐలమ్మ

- వల్లంపట్లలో ఘనంగా జయంతి వేడుకలు



**మద్దూరు సెప్టెంబర్ 26, ప్రజా వాణి,**మండలంలోని వల్లంపట్ల గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి గ్రామ యువకులు,గ్రామస్థులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ..వారు మాట్లాడుతూ తెలంగాణ నేల ఉరిమిన ఉరుము... గర్జించిన సింహం... దొరల గడీలను గడగడలాడించిన దీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు.బానిస సంకెళ్లను తెంచిన అగ్నిశిఖ మన వీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ)! నేడు ఆ పోరాట స్ఫూర్తిమూర్తి 131వ జయంతి సందర్భంగా, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకకు మా యొక్క హృదయపూర్వక ప్రణామాలు అర్పిస్తున్నమన్నారు.చరిత్ర తిరగరాసిన వీర నారి:పౌరుషానికి నిలువెత్తు రూపం: ఐలమ్మ కేవలం ఒక మహిళ కాదు, నైజాం నిరంకుశత్వ గుండెల్లో నిద్రపోయిన విప్లవాగ్ని! "నా నేల మీద పంట నాదే... నా హక్కును కాలరాసే ధైర్యం ఏ దొరకూ లేదు" అని దొరల, రజాకార్ల తుపాకులకు ఎదురొడ్డి నిలబడిన వీరనారి.సాయుధ పోరాట మూలవిరాట్టు: పాలకుర్తి మట్టిలో ఐలమ్మ విసిరిన పోరాట విత్తనమే, అక్షరాలా కోటి రత్నాల తెలంగాణ సాయుధ పోరాటమై మహా వృక్షంలా మారింది. ఆంధ్రమహాసభ పిలుపుతో త్యాగానికి సిద్ధపడి, భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కోటగిరి/ప్రజావాణి:** –నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.దొరల రజాకర్ల అంచివేతకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.పటేల్,పట్వారీ వ్యవస్థలను ఎదిరించిన ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.భూమి కోసం భుక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోటగిరి మండల రజక సంఘం అధ్యక్షులు ప్యాట్ల పెంటయ్య,కోటగిరి గ్రామ రజక సంఘం గౌరవాధ్యక్షులు కాశిరాం,బాలయ్య,రజక సంఘం ప్రతినిధులు గజేందర్,పెంటయ్య,సతీష్,ఎర్రన్న, రజక సంఘం యువకులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 02వ తేదీన "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" ప్రారంభం

- మదనపల్లిలో కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్" గురించి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యాన రైతులకు, పారిశ్రామికవేత్తలకు, విద్యార్థులకు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- ఈనెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 05 వరకు అవగాహన కార్యక్రమాలు..
- జిల్లా నుంచి సుమారుగా రూ.2,252 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది.
- ప్రెస్ మీట్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రజా వాణి** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" అంశంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుపుకొని, రాయలసీమలో "గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్" తో హార్టికల్చర్ ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడానికి ఒక ఉద్యమం ప్రారంభిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ మదనపల్లెలో దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యాన రైతులకు, పారిశ్రామికవేత్తలకు, విద్యార్థులకు, ప్రజలకు, అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారుగా 10 జిల్లాల్లో ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ – రాయలసీమ రైజింగ్ ప్రాజెక్ట్ కింద లబ్ధి పొందడానికి అవకాశాలు ఉన్నాయని, ఈ 10 జిల్లాల్లో అనంతపురం జిల్లా కూడా భాగస్వామ్యమై ఉందన్నారు. దీనిలో భాగంగా సుమారుగా రాబోయే 3 సంవత్సరాలలో సుమారుగా లక్ష కోట్ల రూపాయలకు సంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు ప్రకాశం, మార్కాపురంతో పాటు రాయలసీమ జిల్లాల్లో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ పరిధిలోకి తీసుకొచ్చారని, ఈ జిల్లాల్లో హార్టికల్చర్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారన్నారు. దీనిలో గవర్నమెంట్ కి సంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు, ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు కూడా ఉన్నాయన్నారు.ఉద్యానవన శాఖ, జల వనరుల శాఖ, పంచాయతీరాజ్ శాఖ మరియు ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది అన్నారు. మొత్తం ఒక లక్ష కోట్ల పెట్టబడిలో ప్రభుత్వ పెట్టుబడి 40,000 కోట్ల రూపాయలు కాగా, అందులో ఉద్యానవన రంగం కింద హార్టికల్చర్ కి సంబంధించిన పనులు చేయించుకోవడానికి 14,906 కోట్లు, నీటిపారుదల మౌలిక సదుపాయాల కోసం (హెచ్ఎన్ఎస్ఎస్ కావచ్చు, కెనాల్ నెట్వర్క్, మోడర్నైజేషన్స్, డ్రిప్ ఇరిగేషన్) ఇరిగేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి 20,844 కోట్లు, గ్రామీణ స్థాయి నుండి రోడ్లని బాగు చేయాలనే ఉద్దేశంతో రూరల్ రోడ్ డెవలప్మెంట్ వర్క్స్ కూడా సుమారుగా 4,562 కోట్ల రూపాయలు కేటాయించడం జరుగుతుందని, అన్నీ కలుపుకుంటే 40 వేల కోట్లు ప్రభుత్వ తరఫు నుంచి (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) గౌరవ సీఎం గారి ఆదేశాల మేరకు ఈ యొక్క 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' అని ఒక ప్రాజెక్ట్ ప్రిపేర్ చేయడం జరిగిందని, దాన్ని అక్టోబర్ 2వ తేదీన ప్రారంభిస్తారన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తరఫు నుంచి 40 వేల కోట్లు ఇన్వెస్ట్మెంట్ చేసినప్పుడు, దానితో కలుపుకొని ప్రైవేట్ సంస్థలు, కంపెనీలు, పారిశ్రామికవేత్తలు అందరి దగ్గర నుంచి కూడా సుమారుగా 60 వేల కోట్లు ఇన్వెస్ట్మెంట్ వస్తుందని గవర్నమెంట్ దృష్టిలో ఉందన్నారు. ఇవి రెండూ కలుపుకున్నట్లయితే సుమారుగా లక్ష కోట్ల రూపాయల దాకా మొత్తం ఈ 10 జిల్లాల్లో అమలు చేయబోతున్నామన్నారు.అనంతపురం జిల్లాలో కూడా దీనికి సంబంధించి సుమారుగా 41 క్లస్టర్లలో, 32 మండలాల్లో ఎలిజిబుల్ క్లస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, ఇవి 338 ఆర్ఎస్కే (RSK) పరిధిలో --- మేజర్ గా హార్టికల్చర్ ఇంపార్టెంట్ గా ఉన్న ఆర్ఎస్కేలను ఎంపిక చేసి, దాని నుంచి 41 క్లస్టర్లు చేయడం జరిగిందన్నారు.రాబోయే కాలంలో ఎల్.నినో లాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు, క్లైమేట్ కి ఇబ్బంది లేకుండా పంటలు పండించే విధానం మీద దృష్టి పెడతామని, వాతావరణ మార్పులను తట్టుకునే నూతన ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపు మరియు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ కోసం 896 హెక్టార్లలో 369 కోట్ల రూపాయలు కేటాయించారని, ఇంకొక లక్ష హెక్టార్ల దాకా సుమారుగా 880 కోట్లతో సూక్ష్మ నీటిపారుదల మరియు ఫర్టిగేషన్ విస్తరణ కోసం కేటాయించారని, ఇవన్నీ కలుపుకున్నట్లయితే సుమారుగా 2,252 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డిపిఆర్ లన్నీ కూడా ప్రిపేర్ చేయడం జరిగిందన్నారు. ఇందులో హార్టికల్చర్, ఎపిఎంఐపి ఎపిసిఎన్ఎఫ్ ఈ మూడింటిని అనుసంధానం చేసుకొని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సహకారాన్ని తీసుకొని, నీళ్లు సక్రమంగా ఇవ్వడానికి ఈ మూడు డిపార్ట్మెంట్లను కలుపుకొని ముందుకు తీసుకెళ్తామన్నారు.రాయలసీమలో పండిన పంటలని గ్లోబల్ మార్కెట్ కి తీసుకెళ్లాలి, అక్కడ మంచి రేటు రావాలి, మంచి ఆదాయం రావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రణాళిక చేశారని, కాబట్టి జిల్లాల్లో ఉన్న హార్టికల్చర్ రైతులందరికీ దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నేటి నుంచి రాబోయే అక్టోబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యాన రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారని, స్కూల్స్ ద్వారా "నా జిల్లా – నా పంట", వ్యాసరూప పోటీలు, లోకల్ ఫ్రూట్స్ గురించి పిల్లలకు తెలియజేయడం, కాలేజీల్లో "హార్టికల్చర్ టెక్ ఛాలెంజ్" ద్వారా బజ్ క్రియేట్ చేయడం, సెప్టెంబర్ 29 నుండి 41 క్లస్టర్లలో రైతుల కోసం డెమోన్స్ట్రేషన్స్, ఫెర్టిగేషన్, ఫార్మ్ పాండ్స్ వంటి వాటిపై "తోట బడి" పాఠశాలల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించడం, ఐ.అండ్.పిఆర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రచార రథం, కళాజాతాలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా 60–90 సెకన్ల వీడియోల ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేసి, నాణ్యత పెంచి, గ్లోబల్ మార్కెట్‌ను అందిపుచ్చుకోవాలని, పంట దిగుబడితో పాటు నాణ్యతను పెంచడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందుతుందని, ఈ విషయాన్ని ప్రతి రైతుకూ చేరవేయాలని కోరారు.ఈ ప్రెస్ మీట్ లో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పోలీసుల నిర్బంధాలను ఖండించాలి

- జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..
- 26 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగుతున్న నిరసనలను జయప్రదం చేయండి...





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం లో సిపిఐ యంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దిల రామారావు, సిపిఐ యంఎల్ నాయకులు కుత్తుం లోకనాదం, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్,పిన్నింటి నాగేశ్వరరావు, రైతుసంఘం నాయకులు పోతనపల్లి అప్పారావు ,అర్ వైయ్యే జిల్లా నాయకులు మద్దిల కైలాస్, కార్మిక సంఘ నాయకులు మామిడి వెంకట్రావు,మద్దిల పాపారావు,కోనారి వల్లభరావు,నెయ్యల రామక్రిష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఎలక్షన్ కమిషన్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్ష నాయకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు చేపట్టిన నిరసనలపై ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.ఈ నిరసనల్లో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపంకర్ భట్టాచార్య, యోగేంద్ర యాదవ్ తదితరులు లను పోలీసులు నిర్బంధించడం దారుణం. జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యబద్ధంగా డిమాండ్ చేస్తున్న వారిని అడ్డుకోవడం, నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడని తెలిపారు. ప్రత్యేకించి ఓటర్ల జాబితాలపై కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఆర్ ఐ నేపథ్యంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉన్న ప్రజల ఆందోళనలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉంది. ఈ అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రతిపక్ష నాయకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధుల గొంతును అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదని తెలియజేసారు ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం, పోలీసులు గౌరవించాలని నిర్బంధించిన నాయకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు .. అలాగే ఆంధ్ర ప్రదేశ్ లో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు.శాంతియుత నిరసనలకు ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా చూడాలని డిమాండ్ చేసారు..

# వత్సవాయి గ్రామంలో పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ



**వత్సవాయి, సెప్టెంబర్ 26 మన ప్రజావాణి** మండల వ్యవసాయ అధికారి వత్సవాయి మండలంలోని వత్సవాయి గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించి , పంటలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక యాజమాన్యం, పురుగు--తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రైతులకు సూచించిన అంశాలు:

వర్షాలు తగ్గగానే, వీలైనంత త్వరగా మురుగు నీరు తొలగించి, అంతరకృషి చేసి, నేల ఆరుదల చేయాలి.

అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవు. అందువల్ల పరిస్థితుల్లో మొక్కలు ఎర్రబడటం, వడలటం, ఎండిపోవడం జరుగుతుంది.

దీని నివారణకు 2% (20 గ్రాములు) యూరియా లేదా 2% (20 గ్రాములు) పొటాషియం నైట్రేట్‌ను 1% (10 గ్రాములు) మెగ్నీషియం సల్ఫేట్‌తో కలిపి లీటరు నీటికి కలిపి 5--7 రోజుల వ్యవధితో రెండు మూడు సార్లు పిచికారీ చేయాలి.

పిచికారీ ఎండ ఉన్న సమయంలో మాత్రమే చేయాలి. చల్లగాలులు ఉన్న సమయంలో పిచికారీ చేసినట్లయితే, నీటిమంపసనకు గల మొక్కలు పోషకాలను సమర్థవంతంగా తీసుకోలేవు.

2% పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారీ చేయడం ద్వారా పొటాషియం మరియు నత్రజని లోపాలను సవరించవచ్చు.

గాలిలో తేమ ఎక్కువగా ఉండటం వలన పురుగులు మరియు తెగుళ్ల వ్యాప్తికి అవకాశం ఉంది. కాబట్టి తగు జాగ్రత్తలు వహించాలి.ముందు జాగ్రత్తగా లీటరు నీటికి 3 గ్రాముల మాంకోజెబ్ లేక కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలి.

తెగులు సోకిన పొలంలో లీటరు నీటికి 1 మి.లీ. ప్రొపికోనజోల్ లేక కాప్టాన్ ం 1 గ్రాము హెక్సాకొనజోల్ కలిపి 15 రోజుల వ్యవధిలో చల్లుకోవాలి.

ప్రత్తిలో కాయ కుళ్ళు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి వారం రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

పొటాషియం నైట్రేట్‌ను ఏ పురుగు మందు/తెగులు మందులతోనైనా కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

ప్రతి పంటను ఎటువంటి పరిస్థితుల్లో కూడా 150--160 రోజుల తర్వాత పొడిగించరాదు. ప్రత్తి మొళ్లను తగలపెట్టకుండా షెడ్డరుతో భూమిలో కలియ దున్నుకోవాలి,ఈ కార్యక్రమంలో నీటి సంగం అధ్యక్షులు ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, రైతులు పెద్ది రామారావు, గుత్త గంగాధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్



**గరిడేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి):** గరిడేపల్లి మండలం గారకుంటతండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్ దుస్తులను శనివారం గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ గ్రామ పెద్దలతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, వీఓఏ సుధాకర్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికల్లో వస్తున్నా పట్టించుకోని వ్యవసాయ అధికారులు.. దీని వెనుక అసలు లక్ష్యం ఏంటి?

- ఎన్నిసార్లు వార్తలు వచ్చినా కదలని అగ్రికల్చర్ అధికారులు!
- రైతాంగం ఆగం అవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వైనం!
- కౌంటర్లపైనే పెట్టి విక్రయిస్తున్నా కంటికి కనిపించడం లేదా?
- మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారా? అని రైతుల నిలదీత!





**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 26 (ప్రజావాణి):** ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో నిషేధిత, నాసిరకం బయో మందుల విక్రయాలు ఎంత విచ్చలవిడిగా సాగుతున్నాయో చెప్పడానికి నిత్యం పత్రికల్లో వస్తున్న కథనాలే నిదర్శనం. అయినా కూడా ఇక్కడి వ్యవసాయ శాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం, తనిఖీలు చేయకపోవడం వెనుక అసలు లక్ష్యం ఏంటని రైతాంగం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. ఏమాత్రం భయం లేకుండా ఫెర్టిలైజర్ షాపుల నిర్వాహకులు కౌంటర్ల పైననే అనుమతి లేని, నిబంధనలకు విరుద్ధమైన బయో మందుల డబ్బాలను ఉంచి రైతులకు దర్జాగా విక్రయిస్తున్నారు. షాపుల్లో సీఐబీ (సెంట్రల్ ఇన్సక్టిసిడ్స్ బోర్డు) అనుమతులు, కంపోజిషన్ లేబుళ్లు లేని ఉత్పత్తులను బహిరంగంగానే అమ్మకానికి ఉంచడం అధికారుల పర్యవేక్షణ లోపానికి పరాకాష్టగా మారింది. పంటల్లో అధిక దిగుబడి వస్తుందని నమ్మబలికి అమాయక రైతులకు ఈ నకిలీ మందులను అంటకడుతున్నారు. కళ్లముందే ఆధారాలు కనిపిస్తున్నా, పత్రికల్లో ఆధారాలతో సహా వార్తలు వస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు కనీసం తనిఖీలు చేయకపోవడం వెనుక వ్యాపారుల ప్రయోజనాలను కాపాడటమే అసలు లక్ష్యమా అని రైతాంగం ప్రశ్నిస్తోంది.

**మామూళ్ల మత్తే కారణమా?:**

కళ్లముందే ప్రమాదకరమైన నిషేధిత మందుల విక్రయాలు సాగుతున్నా మండల వ్యవసాయ శాఖ అధికారులు (ఏఓ) గానీ, డివిజన్ అధికారులు గానీ కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. అధికారుల నిరంతర పర్యవేక్షణ లోపం, వ్యాపారులతో ఉన్న పరోక్ష సంబంధాల వల్లే మండలంలో ఈ నకిలీ, నిషేధిత బయో మందుల విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయని స్థానిక రైతాంగం మండిపడుతోంది. పత్రికల్లో ప్రచారం అయినప్పుడైనా స్పందించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారా? లేక వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారా? అని రైతులు నిలదీస్తున్నారు. రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, నకిలీ దందాను ప్రోత్సహించడమే అధికారుల అంతర్గత లక్ష్యంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులైనా స్పందిస్తారా?:**

మండల అధికారుల తీరుపై నమ్మకం లేదని, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వెంకటాపురం మండలంలోని అన్ని ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ షాపులపై, గోదాములపై ఆకస్మిక దాడులు నిర్వహించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన నిషేధిత బయో మందులను సీజ్ చేసి, సదరు వ్యాపారుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# క్రీడల్లో మెరిసిన ఎంజీపీ బాయ్స్ విద్యార్థులు

- జిల్లా స్థాయి పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం
- ఖేలో ఇండియా గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గౌడ్



**ఆర్మూర్ టౌన్ సెప్టెంబర్ 26(మన సమగ్ర ప్రజావాణి):** ఎంజీపీ బాయ్స్, కుద్వాన్‌పూర్ ఏ ఆర్మూర్ పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో సత్తా చాటారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు, ఖేలో ఇండియా గేమ్స్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఎంజీపీ బాయ్స్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. పలువురు విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ గౌడ్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న ఖేలో ఇండియా గేమ్స్‌కు తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించిన పీడీ ప్రదీప్‌ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

# మంచాలలో అడ్డదిడ్డంగా కరెంటు కోతలు....







**రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 26 (ప్రజావాణి):** అడ్డదిడ్డంగా అమలవుతున్న కరెంటు కోతలు రైతంగనే ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని. విద్యుత్ సరఫరాతో రైతులు కంటికి రెప్పలా కాపాడుతున్న వరి పైరు కళ్ల ముందే ఎండిపోవడంతో ఆవేదన ఆగ్రహంగా మారుతుంది. మంచాల గ్రామంలో కళ్ల ముందే ఎండుతున్న పంటలు.. గ్రేటర్ లో పెరుగుతున్న వినియోగభారం. గ్రేటర్ లో 85 మిలియన్ యూనిట్ వినియోగం. ఉమ్మడి జిల్లాలో 45 - 46 మిలియన్ల యూనిట్లు 20 లక్షల కనెక్షన్లపై అధిక వత్తిడి. తరచూ ట్రిప్పు అవుతున్న ఫీడర్లు. వరుసగా కాలిపోతున్న విద్యుత్ మోటర్లు. రైతులపై పెరుగుతున్న మర్మతుల భారం. ఎండుతున్న పంటల్లో రోడ్లు ఎక్కుతున్న రైతులు రోజుకు 12 గంటలకు మెరుగైన కరెంటు ఇవ్వాలని రైతుల ఆందోళన

మంచాల మండలంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు సకాలంలో సాగునీరు అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను వెంటనే పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మంచాల గ్రామ కార్యదర్శి దూసరి సత్తయ్య, శాఖ సభ్యులు ఏర్పుల యాదయ్య, చీర కొమురయ్య, ఏర్పుల కృష్ణ, నరసింహ, ఏడుపుల బాలరాజ్, శివకుమార్, రమేష్, వర్గాల ప్రభాకర్, గడ్డం దర్శన్, జంగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు....

# వల్లంపట్ల నుండి వెళ్ళే ఉప్పరోని గడ్డకు రోడ్డును బాగుచేయండి..... మహా ప్రభో

- గుంతల రోడ్డుతో వాహన దారులకు నరకం
- పట్టించుకోని అధికారులు... ప్రజా ప్రతినిధులు



**మద్దూరు సెప్టెంబర్ 26, ప్రజా వాణి,** మండలంలోని వల్లంపట్ల నుండి ఉప్పరోని గడ్డ గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నరకయాతన పడుతున్న పట్టించుకునే అధికారులు.. ప్రజా ప్రతినిధులు కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని ఏండ్లుగా చుట్టు ఉన్న పరిసర ప్రాంతాల ప్రజలు, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు ఈ గుంతల రోడ్డు మీద నుంచే ప్రయాణం చేయాలి, వర్ష కాలంలో గుంతల్లో నీరు నిలిచి గుంత లోతు తెలియక ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులు నిమ్మకునిరెత్తినట్లు అలసత్వం ఇటు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో రోడ్లపై ప్రయాణం చేసే ప్రజలకు శాపంగా మారింది. ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు గ్రామాలను సుందరీకరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నేడు గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు,పట్టించుకోవడం లేదని సమీప గ్రామాల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు సైతం నేల నేల ఎంచక్కా వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యల పరిష్కారం నామ మాత్రంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. అసలే వర్ష కాలం కావడంతో ఆ రోడ్డుపై పాదచారులు సైతం ప్రయాణం చేయడం కష్టంగా ఉందని ఆరోపిస్తున్నారు. తక్షణమే రోడ్డు మర్మత్తులు చేపట్టి రోడ్డునూ బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# రామచంద్రాపురం గ్రామంలో భీముడు యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్.





**హుజూర్నగర్ సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంలో భీముడు యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. గణేష్ ని 11 రోజులు భక్తిశ్రద్ధలతో పూజిస్తూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదాన్ని స్వీకరించడానికి రామచంద్రపురం, భోజ్య తండా, భీమ్లా తండా, కృష్ణ తండా, మట్టపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్నప్రసాదాల వితరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భీముడు యువసేన కమిటీ సభ్యులు చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రపురం మాజీ సర్పంచ్ మాలోతు బుజ్జి భీముడు నాయక్, రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షుడు రూపావత్ పటేల్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ నవీన్ నాయక్, ఒంటి పులి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య, సేవాలాల్ కన్వీనర్ తులసి రామ్ నాయక్, రామచంద్రాపురం ఉప సర్పంచ్ మాలోతు రాజు నాయక్, రామచంద్రపురం వార్డు సభ్యులు, సర్పంచ్లు నరసింహారావు, బోసు నాగు, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, సైదులు, రాముడు, కోటేశ్ నాయక్, గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు





**సెప్టెంబర్ 26 ప్రజావాణి న్యూస్/సంగెం**

సంగెం: మండలంలోని గవి చర్ల.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన ధీశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మహిళలు సైతం అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ నిరూపించారని పేర్కొన్నారు.ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు, మార్కెట్ డైరెక్టర్ నాగరాజ్.బాష్పాక సదయ్య సర్పంచ్. ఉప సర్పంచ్ సంపత్. కార్యదర్శి శరత్ కుమార్. రజక సంఘం అధ్యక్షులు ముప్పు రమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రామకృష్ణ. రజక సంఘం అందరూ పాల్గొని ఉత్సాహంగా గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు జయంతి వేడుకలు.సంగెం లో నిర్వహించినగౌరవాధ్యక్షులు మునుకుంట్ల మోహన్. కోటి. అలుగునూరి రమేష్. ముప్పు నాగేష్.ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామస్తులు పాల్గొని వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన రజక సమితి

- పాల్గొన్న ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన వీరనారి చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణికగా ఐలమ్మ నిలిచారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం నేటి తరానికి సైతం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకోవడంతో పాటు, ఆమె స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం -- శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మరియు బిఆర్ఎస్ నాయకులు మొలుగు ఆనంద్ రావు





**కూకట్ పల్లి న్యూస్ (26 సెప్టెంబర్ 2026)ప్రజావాణి** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ జయంతికార్యక్రమాలు కూకట్ పల్లిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోలుగు ఆనంద్ రావు పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మొలుగు ఆనంద్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు,పోరాటస్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాటు రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# : కన్నెపల్లి:అంగన్వాడీ కేంద్రాల్లో సెప్టెంబర్ ఈసీసి స్ డే నిర్వహణ

- పిల్లలలో 'భాషా నైపుణ్యాల' పెంపొందేలా ప్రత్యేక కార్యక్రమాలు.



**దండేపల్లి: గూడెం** అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అభివృద్ధిలో భాగంగా సెప్టెంబర్ నెల ఈసీసిస్ డే కార్యక్రమాన్ని "భాషా నైపుణ్యాలు" (లాంగ్వేజ్ స్కిల్స్ ) అనే ముఖ్య అంశంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భాషాభివృద్ధికి సంభాషణలు ఒ కథల ప్రాముఖ్యత: పిల్లల్లో భాషా వికాసం మరియు సృజనాత్మకత పెరగడానికి వినడం, మాట్లాడడం మరియు కథలు చెప్పడం ఎంతగానో దోహదపడతాయని ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులకు వివరించనున్నారు.పిల్లల నాటకీకరణ ఒ పాటలు: చిన్నారులతో "చిన్ని విత్తనం భూమి లోపల", "అందమైన చెట్టురా", "ఏ , బి , సి ఆల్ఫాబెట్స్" పాటలు పాడించడంతో పాటు "కోడి – కుందేలు" నాటకీకరణ మరియు "మా పెరటి తోట" కథలను మౌఖికంగా చెప్పించడం జరుగుతుంది. తల్లిదండ్రుల భాగస్వామ్యం: పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు మరియు కమ్యూనిటీ సభ్యులతో కూడా పాటలు పాడించి, కథల పుస్తకాల ద్వారా పిల్లలకు కథలు చెప్పించేలా ప్రోత్సహిస్తారు.ఇంటి వద్ద అనుసరించాల్సిన పద్ధతులు: రోజువారీ జీవితంలో పిల్లలతో రోజూ కనీసం 10 నిమిషాలు మాట్లాడటం, చిన్న చిన్న కథలు చెప్పడం, వారి భావాలను ఓపికగా వినడం మరియు వారిని అభినందించడం ద్వారా పిల్లల్లో ఆలోచనా శక్తి, భావోద్వేగ అభివృద్ధి మరియు సృజనాత్మకత మెరుగవుతాయని తల్లిదండ్రులకు మార్గదర్శకత్వం చేస్తారు.అంగన్వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్లు ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రాధాన్యత కల్పిస్తూ ముందస్తుగా తల్లిదండ్రులను ఆహ్వానించి, బోధనా సామగ్రిని సిద్ధం చేసుకొని సమర్థవంతంగా నిర్వహించనున్నారు. ఈసీసిస్ డే రోజున పిల్లల పురోగతిని సమీక్షించి, ఫోటోలు/వీడియోలను యాప్‌లో నమోదు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత, సర్పంచ్ చుంచు నాగేష్, ఉప సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ ముత్తే నారాయణ వార్డు సభ్యులు మహేష్ ఆకుల తిరుపతి తదితరులు,పల్లె దవాఖానా డాక్టర్ శ్రీ వాణి, విజయ లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ స్వరూప, సంధ్య, ఆయా మల్లవ్వ, ఆశా రాధ, తల్లులు పిల్లలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జైపూర్ , సెప్టెంబరు 26,ప్రజావాణి :**సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) శ్రీ చెన్నకేశవుల చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అధికారులు, ఉద్యోగులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈడీ చిరంజీవి మాట్లాడుతూ... తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పేదలు, అణగారిన వర్గాల భూమి హక్కుల కోసం ఆమె వీరోచితంగా పోరాడారని తెలిపారు. పంటను ఆక్రమించేందుకు జరిగిన యత్నాలను ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఆమె ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ఐలమ్మ పోరాట పటిమను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టడం ఆ సేవలకు లభించిన నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చూపిన బాటలోనే పయనించడమే మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీఎం (ఫైనాన్స్) ఈ. భీభత్స, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎమ్ఓఏఐ ప్రధాన కార్యదర్శి కే. సంతోష్, ఏజీఎం (పీసీఎస్) వీవీ సుధాకర్ రెడ్డి, చీఫ్ (ఓఅండ్ఎమ్) కే. శివప్రసాద్, పర్సనల్ హెచ్ఓడీ ఎస్వీ రాజేశ్వర్ రావుతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్ పల్లి తూర్పు కమాన్ వద్ద ఘనంగా చాకలి ఐలమ్మ గారి జయంతి వేడుకలు

- పాల్గొని నివాళులర్పించిన జ్ఞానమాల నిర్వహకులు పోతురాజు రమేష్, మద్దెల గిరి
- రజక సంఘం అధ్యక్షులు ముసలి బాలరాజు





**కూకట్పల్లి : సెప్టెంబర్ 26 (ప్రజావాణి )**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కూకట్పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో తూర్పుకమాన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి జ్ఞానమాలలు వేసి నివాళులు అర్పించిన జ్ఞానమాల కార్యదర్శి మద్దెల గిరి మరియు సలహాదారులు పోతురాజు రమేష్ అలాగే కూకట్పల్లి రజక సంఘం అధ్యక్షుడు ముసలి బాలరాజు, చిన్న మరియు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బీర్కూర్ పీహెచ్‌సీలో నెలవారీ సమీక్ష సమావేశం



బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వైద్యాధికారి బాపురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వైద్య సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సమీక్షించారు.ఈ సందర్భంగా గర్భిణుల నమోదు, వారి ఆరోగ్య పరీక్షలు, ప్రసవాల వివరాలు, చిన్నపిల్లలకు టీకాలు, పిల్లల ఆరోగ్య పరిస్థితి, రక్తహీనత నివారణ, కుటుంబ నియంత్రణ, అంటువ్యాధుల నియంత్రణ, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, ఆశా కార్యకర్తల పనితీరు, ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమీక్షించారు.గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని వైద్యాధికారి బాపురెడ్డి సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

- పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయం:
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్ ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 26**పెద్దపల్లి: వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం నిర్వహించి ఆమె సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పట్టుదల, తెగువ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్యాయానికి తలొగ్గకుండా ఆత్మగౌరవం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు ఆదర్శప్రాయమని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను, ప్రజల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని తెలుసుకుని స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రమేష్, రామ్మూర్తి, కుమారస్వామి, అంజిబాబు, నవీన్ కుమార్, సంపత్, కృష్ణ, అశోక్, మల్లికార్జున్, మల్లయ్యతో పాటు బీఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పోదరి చంద్రశేఖర్, నాంసాని సురేష్ బాబు, బిక్షపతి, కాశిపాక వాసు, అఫ్జల్ బాబా, పల్లె మధు, నూగిల వీరేశం, రాజేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, రజక సంఘం ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

# తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని చాకలి ఐలమ్మ

- వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్య వస్థకు వ్యతిరేకంగా వీరనారి పోరాటం
- మహిళల్లో ఆత్మగౌరవం, ధైర్యాన్ని నింపిన ఐలమ్మ: మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని





**హుజురాబాద్ ప్రజావాణి సెప్టెంబర్ 26:**తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ నిలబడటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రజల్లో చైతన్యం పెరగడానికి దోహదపడిందన్నారు. తనకు ఎదురైన అన్యాయాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాన్య ప్రజల హక్కుల సమస్యగా భావించి పోరాడిన ఆమె జీవితం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మహిళలు కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించగలరని, హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో చాటిచెప్పారని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్, రామారావు లక్ష్మణ్‌తో పాటు రజక సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జన్నారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

- జన్నారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి
- రైతుల ఫిర్యాదులను పట్టించుకోకుండా కాలయాపన -- సమస్యలు చెప్పిన ప్రజలతో దురుసు ప్రవర్తనపై ఆగ్రహం





**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**జన్నారం మండల పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు, ప్రజలు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలపై అధికారులకు దరఖాస్తులు, ఫిర్యాదులు అందిస్తున్నప్పటికీ వాటిపై సకాలంలో స్పందించకుండా పక్కన పెడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు వంటి అత్యవసర సమస్యలపై రైతులు అధికారులకు ఫోన్ చేసినా కొందరు అధికారులు ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని, సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అధికారులను సంప్రదించి తమ సమస్యలను వివరించే సమయంలో ప్రజలతో అసభ్యకరమైన భాషలో మాట్లాడటం, దురుసుగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రజల పట్ల ఇలాంటి వైఖరి అవలంబించడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.
విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. అత్యవసర విద్యుత్ మరమ్మతులను వెంటనే చేపట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

జన్నారం విద్యుత్ శాఖ పరిధిలో ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం, ప్రజలతో అనుచితంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత అధికారులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం

రైతులు మరియు ప్రజల నుంచి వచ్చే విద్యుత్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, అత్యవసర సమస్యలకు వెంటనే సిబ్బందిని పంపించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
ప్రజల ఫిర్యాదులను పక్కన పెట్టకుండా, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా అందించేలా జన్నారం విద్యుత్ శాఖపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం ద్వారా కోరుతున్నారు

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

- రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం
- పంట నష్టపరిహారం, డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ





**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**పెంబి: రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.పెంబి మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో విద్యుత్ షాక్ కారణంగా మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. అదే కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన డిజిటల్ రేషన్ కార్డులను కూడా అందజేశారు.పంట నష్టపరిహారం వివరాలు

- గోస్కుల శ్రీను -- రూ.1,08,000/-
- గోస్కుల తిరుమల -- రూ.1,44,000/-
- కోప్పుల జ్యోతి -- రూ.1,44,000/-
- ఎలిగేటి అనిల్ కుమార్ -- రూ.2,16,000/-
- ఒడ్నాల ఉమ -- రూ.1,44,000/-

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులు, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.
పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.అలాగే నూతన డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
సెప్టెంబర్ 27, 2026
ప్రజావాణి
తెలుగు డైలీ



# ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

- వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి





**రాయపోల్, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని మండల అధ్యక్షుడు వడ్లకొండ బిక్షపతి అన్నారు.
వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిని శనివారం సిద్దిపేట జిల్లా, రాయపోల్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వడ్లకొండ బిక్షపతి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.
కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు చింతకింది కరుణాకర్, మండల ఉపాధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, కార్యదర్శి నవీన్, సోషల్ మీడియా కార్యదర్శి స్వామి, ధర్మ సమాజ పార్టీ మండల కన్వీనర్ గూని నందు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు స్వామి, కళాకారుడు ఎండి ఇసాక్, యూసుఫ్, బుధవ్వ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్, రజక సంఘం సభ్యులు, రాజు, చక్రి, మహేందర్, కరుణాకర్, మల్లయ్య, రజక కుల బాంధవులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై జయంతిని విజయవంతంగా నిర్వహించారు..

# చాకలి ఐలమ్మ రైతాంగ పోరాట మాతృమూర్తి ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజావాణి శాయంపేట** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిజాం నవాబు పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దోపిడీ, దొరల దౌర్జన్యాలు, బహుజనులు ఎదుర్కొన్న వివక్ష, మహిళలు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన చైతన్య జ్యోతి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాదని, ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగిన మహోన్నత ఉద్యమమని పేర్కొన్నారు.తాము సాగు చేస్తున్న భూమిపై హక్కు సాధించాలనే సంకల్పంతో పేదలు, రైతులు, కూలీలు సంఘటితమై పోరాడిన చారిత్రక సందర్భంలో చాకలి ఐలమ్మ ముందుండి నాయకత్వం వహించి విజయాన్ని సాధించిందని ఎమ్మెల్యే అన్నారు. ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి తరాల కు కూడా ఆదర్శప్రాయమని, సామాజిక న్యాయం, భూ హక్కులు, సమాన అవకాశాల కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు.తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పాత్ర చిరస్మరణీయమని, ఆమె జయంతిని నిర్వహించడం ద్వారా రైతాంగ పోరాట స్ఫూర్తిని, మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల హక్కుల సాధన గాథలను కొత్త తరాలకు పరిచయం చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.
వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం, వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. జమీందారుల పాలనలో కొనసాగిన వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. చాకలి ఐలమ్మ సామాజిక సేవకురాలిగా, భూ పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాట పటిమ, ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని, నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.
సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను, వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు.
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు, పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు తుపాకుల ఎలగొండ స్వామి, జక్కుల వెంకట రమణ, కొత్తకొండ శ్రీలక్ష్మి, తమ్మారపు బ్రహ్మయ్య, సట్టు వెంకటేశ్వర్లు, తెనాలి వీరబాబు, మాచర్ల వేలాద్రి, పగిడల కృష్ణవేణి, కణతాల నరసింహారావు, హరిప్రసాద్, వట్టికోట అప్పారావు, వల్లపు సోమరాజు, అమరగాని వెంకటేశ్వర్లు, లింగబోయిన పుల్లారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, బిసి కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

- అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం
- రజక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



**బెజ్జంకి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాలను సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల రజక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల రజక సంఘ నాయకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి,చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్, పాలకవర్గ సభ్యులు పాల్గొని ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం, ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు రజక కుల బాంధవులంతా ఐక్యంగా కృషి చేయాలని దీటి రాజు పిలుపునిచ్చారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రజక సోదరులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీజేపీ సంగ రవి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండలో సి పిఐ భారీ ర్యాలీ, అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా








**ప్రజావాణి, సెప్టెంబర్26,**హనుమకొండ : ముఖ్య ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే సీఈసి పదవి నుండి తొలగించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో, ధర్నాలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక పెద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ప్రధాన వక్తగా మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని, ?ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.?అక్రమంగా తొలగించిన ఓటర్లందరి పేర్లను వెంటనే పునరుద్ధరించాలని, ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాలని కోరారు. ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు హక్కును కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓట్లను తొలగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఈసిని పదవి నుండి తొలగించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్ ఎ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కర్రె లక్ష్మణ్, జక్కు రాజు గౌడ్, నకీర్త ఓదెలు, వేల్పుల సారంగపాణి, కామెర వెంకటరమణ, గుంటి రాజేందర్, మాలోతు శంకర్ నాయక్, రాసమల్ల దీనా, కొట్టె వెంకటేశ్, మాలోతు మంగ, నోముల కిషోర్, గోకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా రోశయ్య విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లు..

- త్వరలోనే ఆవిష్కరణ: వాసవి క్లబ్ నిర్వాహకులు..
- ప్రమీల టవర్ సెంటర్ వద్ద స్థల పరిశీలన..



**కోదాడ పట్టణం, సెప్టెంబర్ 26/ ప్రజావాణి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లను వాసవి క్లబ్ కోదాడ ప్రతినిధులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని స్థానిక ప్రమీల టవర్ సెంటర్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని క్లబ్ నిర్వాహకులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య, వాసవి క్లబ్ నాయకులు మాట్లాడుతూ.. పరిపాలనాదక్షుడు, 'ఆర్యవైశ్య రత్న' అయిన కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని కోదాడ పట్టణ నడిబొడ్డున ప్రతిష్ఠించుకోవడం తమకు ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైశ్య ప్రముఖుల సమక్షంలో త్వరలోనే విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఓరుగంటి పాండు, కార్యదర్శి ఉప్పల అశోక్, కోశాధికారి వెంపటి ప్రసాద్, రీజియన్ చైర్మన్ వంగవీటి నాగరాజు, ఐపీసీ వంగవీటి లోకేశ్వరరావు, జిల్లా సెక్రటరీ సర్వీసెస్ జగిని ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావుతో పాటు పలువురు వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# మోడీ పాలనపై"ఇనుగుర్తి"లో 'బిజెపి'సేవా కార్యక్రమాలు..





**ప్రజావాణి,ఇనుగుర్తి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన పై సేవాహి సంకల్ప్ అభియాన్ లో భాగంగా మండల కేంద్రం ఇనుగుర్తి హై స్కూల్ లో బిజెపి మండల అధ్యక్షులు దుంపల సందీప్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీ పిహెచ్ఎస్ లో స్థానిక హెచ్ఎం అమ్మ యాకయ్య అధ్యక్షతన విద్యార్థులకు'ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలన'అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. దీనికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మదన్ లాల్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు దేశభక్తి, సేవా భావం, స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై అవగాహన కల్పించడం కోసమే ఈ చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతతో అద్భుతమైన చిత్రాలను గీసి తమ ప్రతిభను చాటారని కొనియాడారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అంద చేశారు. పరిసరాలను పరిశుభ్రం చేసిన బిజెపి..అంతకుముందు పాఠశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలను చెత్తను స్వచ్ఛభారత్ లో భాగంగా బిజెపి నాయకులు పరిశుభ్రం చేశారు. పరిశుభ్రత కేవలం ప్రభుత్వాల పని మాత్రమే కాదని అందరి బాధ్యతని చాటి చెప్పడానికి పరిశుభ్ర భారత్ కోసం మోదీ 2014లో స్వచ్ఛభారత్ ప్రవేశపెట్టారని ఇది ఉద్యమంలా కొనసాగుతోందని నాయకులు చెప్పారు. కార్యక్రమంలో బిజెపి నేతలు కాలేరు నేతాజీ,డా.వెంకటేశ్వర్లు, గాయపు సురేందర్ రెడ్డి,పరిపాటి నరసయ్య, మునిగంటి యాకయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి: ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్





**ప్రజావాణిపరకాలసెప్టెంబర్26** పరకాల: పరకాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. భోజనం నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలి మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బొచ్చు కళ్యాణ్ కోరారు. పరకాల పట్టణంలో విద్యారంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, పట్టణ కార్యదర్శి అస్రాఫ్తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, రజక సంఘం అధ్యక్షుడు నగేష్, ఉపాధ్యక్షులు సాయిలు, బాలయ్య, ప్రవీణ్, వెంకటి, రాందాస్, సాయిలు, గంగారం, గ్రామ యువకులు శివకుమార్ యాదవ్, రాజు బీరప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏడీఏగా ప్రవీణ్ చారి బాధ్యతలు




**నారాయణఖేడ్:- (వీ) (ప్రజావాణి)**నారాయణఖేడ్ డివిజన్ ఇన్చార్జ్ ఏడీఏగా నాగలిగిద్ద ఏవో ప్రవీణ్ చారి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. వ్యవసాయ క్షేత్రం లోని సమస్యల పరిష్కారానికి రైతులకు తన వంతు కృషి చేస్తానని ప్రవీణ్ చారి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన నూతన్ కుమార్ బదిలీపై వెళ్లడంతో ప్రవీణ్ చారి కి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

# చిన్నారి హరిప్రియకు ఆశీస్సులు అందించిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షుడు: లింగాల తిరుపతి

- బిఆర్ఎస్ నడికూడా మండల అధికార ప్రతినిధి: లింగాల తిరుపతి



**పరకాల ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో సెప్టెంబర్ 26:** పరకాలలోని ఆర్ఆర్ గార్డెన్‌లో కౌకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు దుమాల వెంకటేష్--కీర్తనల ఏకైక పుత్రిక చి. హరిప్రియ నూతన పలపుష్ప అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమసమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ నడికూడ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి హాజరై చిన్నారి హరిప్రియను ఆశీర్వదించారు.

లింగాల తిరుపతి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు

చిన్నారి హరిప్రియను ఆప్యాయంగా ఆశీర్వదించిన లింగాల తిరుపతి, ఆమె ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

హాజరైన బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో కౌకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, రైతు కోఆర్డినేటర్ ఓదెల భాస్కర్, ఉపసర్పంచ్ ముక్కెర రాజు, వార్డు సభ్యుడు పేర్వాల శరత్‌బాబు, మాజీ సర్పంచ్ అల్లే శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ముక్కెర సురేష్ పాల్గొన్నారు.

పలువురు బీఆర్ఎస్ నాయకుల హాజరు బీఆర్ఎస్ నాయకులు దౌల్తబాజీ చందర్‌రావు, సాంబయ్య, అల్లే రమేశ్, పైళ్ల ప్రేమ్‌చందు, మాచర్ల వేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొని చిన్నారి హరిప్రియకు ఆశీస్సులు అందించారు. కుటుంబ సభ్యులను అభినందించారు.

# దబ్బతోగులో దొంగల హల్‌చల్: వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ పరికరాలు చోరీ!

- రూ. వేల విలువైన రాగి వైరు, ఆయిల్ ఎత్తుకెళ్లిన దుండగులు
- పోలీసులకు ఫిర్యాదు.. సమగ్ర విచారణకు గ్రామస్తుల డిమాండ్



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26 (మన సమగ్ర ప్రజావాణి):**అశ్వారావుపేట మండలం వినాయకపురం పంచాయతీ పరిధిలోని దబ్బతోగు గ్రామంలో వ్యవసాయ విద్యుత్ పరికరాల చోరీ కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు మడకం బాబు తన పొలానికి సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న 25 కేవీ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. నడిరాత్రి సమయం చూసి ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టిన దొంగలు, దాని లోపల ఉన్న విలువైన రాగి (కాపర్) వైరింగ్, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ మరియు ఇతర కీలక పరికరాలను దొంగిలించారు. అనంతరం ఉపయోగపడని బయటి ఇనుప డబ్బా, ఇతర వ్యర్థ భాగాలను రోడ్డుపైనే పడేసి పరారయ్యారు.

పంట పొలాలకు నీరందక రైతు ఆవేదన:ప్రస్తుతం పొలం పనులు తీవ్రంగా జరుగుతున్న సమయంలోనే ఈ చోరీ జరగడంతో బాధిత రైతు మడకం బాబు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమవ్వడంతో పంటలకు నీరు పారించే అవకాశం లేక వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వాపోయారు. రూ. వేలల్లో నష్టం వాటిల్లడమే కాకుండా, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ లేదా మరమ్మతులు పూర్తయ్యే వరకు సాగునీరు అందక పంట నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు ఈ ఘటనపై బాధిత రైతు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించనున్నారు. పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా పని అయి ఉంటుందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచి, దొంగలను త్వరగా పట్టుకుని తమకు న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు




**మద్దూరు సెప్టెంబర్ 26, ప్రజా వాణి,** ప్రభుత్వ జూనియర్ కళాశాల మద్దూర్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ కొలను .శ్రీనివాస్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. శ్రీనివాస్ చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పాలకుర్తి లో గల విస్నూర్ దొరకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం ప్రజల హక్కుల కోసం దొరల పెత్తందారులకు రజాకార్లకు వ్యతిరేకంగా చేతిలో రోకల్ని పట్టి పేద ప్రజల హక్కులను కాపాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి పరిధిలో డీఎంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్ ఆకస్మిక తనిఖీలు

- అనుమతి లేని డయాగ్నస్టిక్ సెంటర్‌కు ద నోటీసు జారీ
- కేజీబీవీలో బాలికలకు ఆరోగ్య అవగాహన, రేబీస్ వారోత్సవాల సమాచారం






**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 26(మన సమగ్ర ప్రజావాణి):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ తుకారం రాథోడ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవల నాణ్యతను పెంచడంతో పాటు ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలును పరిశీలించేందుకు ఈ తనిఖీలు చేపట్టారు.

ఆరోగ్య కేంద్రంలో రికార్డుల పరిశీలన

పీహెచ్‌సీ ఎర్రగుంట పరిధిలోని అన్నపురెడ్డిపల్లి సబ్ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్ఓ, వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మంజూరవుతున్న సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేయాలని, గ్రామీణ ప్రజలకు వేళకు ప్రాథమిక వైద్యం అందిస్తూ ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.

ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్‌కు నోటీసులు

అనంతరం మండలంలోని రెండు ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లను తనిఖీ చేశారు. వాటిలో ఒక కేంద్రం ఎలాంటి అనుమతులు, నమోదు (రిజిస్ట్రేషన్) లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించి, సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా సరైన ఆధారాలతో వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేజీబీవీలో బాలికలకు పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన

తర్వాత అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ)ను సందర్శించిన డీఎంహెచ్ఓ, విద్యార్థినులతో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న 'యాంటీ రేబీస్ వారోత్సవం' సందర్భంగా కుక్కకాటు నివారణ, అప్రమత్తతపై అవగాహన కల్పించారు. కుక్కకాటుకు గురైతే భయపడకుండా వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో కడిగి ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. దీంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ స్నానం చేయడం, గోళ్లు కత్తిరించుకోవడం, ఆహారానికి ముందు-మరుగుదొడ్డి వాడిన తర్వాత సబ్బుతో సరిగ్గా చేతులు కడుక్కోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థినులకు వివరించారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష సర్పంచులకు వివక్ష ఎందుకు?

- అధికారుల తీరుపై నేలపై కూర్చొని నిరసన.. వేడెక్కిన మండల సర్వసభ్య సమావేశం





**దేవరకొండ గుడిపల్లి, ప్రజావాణి సెప్టెంబర్ 26:** గుడిపల్లి మండలంలోని రైతు వేదికలో శనివారం మండల ప్రత్యేక అధికారి రామావత్ దస్రు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. తమ గ్రామాల్లో సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు నేలపై కూర్చొని అధికారులకు దండం పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిలుకమర్రి సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి తదితరులు నిరసనలో పాల్గొన్నారు. తాము ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచులమనే కారణంతో తమ గ్రామాల సమస్యల పరిష్కారంలో అధికారులు వివక్ష చూపుతున్నారని వారు ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన సర్పంచుల గ్రామాల్లో పనులు, సమస్యల పరిష్కారం జరుగుతున్నప్పటికీ తమ గ్రామాల్లో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు మండల సమావేశాల్లో కూడా ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చామని సర్పంచులు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖలకు గ్రామాల్లోని సమస్యలను పలుమార్లు తెలియజేసినా స్పందన లేదని, సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు గ్రామాల వైపు కనీసం రావడం లేదని ఆరోపించారు.

నేలపై కూర్చొని దండం పెడుతూ నిరసన

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచులు సమావేశం జరుగుతున్న సమయంలో నేలపై కూర్చొని అధికారులకు దండం పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ సర్పంచులు నేలపై కూర్చొని ఉన్న సమయంలోనే అధికారులు సమావేశాన్ని ప్రారంభించారని వారు పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చి, లేచి తమ సీట్లలో కూర్చోవాలని కనీసం కోరలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సర్పంచ్ అయిన దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి కూడా నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని వారు అన్నారు.

జిల్లా అధికారులు స్పందించాలి

మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా చూడాల్సిన అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సర్పంచులు కోరారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచుల గ్రామాల్లో కూడా సమస్యలను పరిష్కరించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని, సర్పంచుల పట్ల ఎలాంటి వివక్ష లేకుండా సమానంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు కోరారు.

# ఊరకుంట్ల చెరువు ఎఫ్ టీ ఎల్ లో అక్రమ బోరు

- అక్రమ కట్ట, విద్యుత్ సరఫరాపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్







**పెద్దవంగర , సెప్టెంబర్ 26 ప్రజావాణి** పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలోని ఊరకుంట్ల చెరువు ఎఫ్ టీ ఎల్ పరిధిలో అక్రమంగా బోరు ఏర్పాటు చేయడంతో పాటు, చెరువు శిఖం నుంచి చెరువు మధ్యభాగం వరకు అక్రమంగా కట్ట ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు ఆరోపించారు. సంబంధిత అనుమతులు లేకుండా అక్కడ విద్యుత్ సరఫరా చేస్తున్నారని వారు తెలిపారు. చెరువు ప్రజల అవసరాలకు, వ్యవసాయానికి ఉపయోగపడే ముఖ్యమైన నీటి వనరు కావడంతో ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఇలాంటి కార్యకలాపాలు కొనసాగితే చెరువు పరిరక్షణకు, నీటి నిల్వ సామర్థ్యానికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో పాకనాటి రామకృష్ణ రెడ్డి, పాకనాటి శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు సంబంధం ఉన్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువును అధికారులు వెంటనే పరిశీలించి, ఎఫ్ టీ ఎల్ పరిధిలోని బోరు, కట్ట నిర్మాణం మరియు విద్యుత్ సరఫరాపై విచారణ చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు లేదా ఇతర కార్యకలాపాలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యసరపు అనిల్,జలగం భూపాల్,జలగం సంజీవ,ఎర్రబెల్లి రవి,యసరపు వెంకన్న,శివరాత్రి పల్లా వెంకన్న, కొమ్ము రామచంద్రు,జలగం శ్రీను,యసరపు యాకయ్య,జలగం సందీప్ మరియు జలగం హరీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ

- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ప్రజావాణి, నేరేడుచర్ల ( 26.09.2026)** తెలంగాణ తెగువను, తెలంగాణ పోరాటన్ని ప్రపంచానికి చాటిన వీర నారి చాకలి ఐలమ్మ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో నిర్వహించిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదంతో నాటి జమిందార్ జాగీర్దార్ దేశముఖ్ లకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించి పోరు బాట పట్టి నైజాం రాజుకు గుణపాఠం నేర్పి దున్నేవాడిదే భూమి అని నిజమైన సాగుదారుడకే హక్కు కల్పించాలని తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు చరిత్ర సిపిఐ పార్టీది అని ప్రపంచం నివ్వెర పోయేలా ఒడిసెల రాళ్లతో కారాపు నీళ్ల తో పోరాటం నడిపిన చరిత్ర ప్రజలది అని నాటి నుంచి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించి అన్ని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని ఆయన అన్నారు నాటి సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తర్వాత అందిపుచ్చుకొని పాలకులు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ఎండగడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత వారి దరిచేరేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ తక్కెళ్ళ నాగార్జున, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు గజ్జల కోటేశ్వరరావు , నరసింహారావు కొమ్ము బిక్షం బెల్లంకొండ రాములు చిలకరాజు జానయ్య సిరికొండ నారాయణ దీప్లా నాయక్, బోనగిరి నాగమ్మకొమరాజు లక్ష్మి, పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శం: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

- అశ్వారావుపేటలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించిన ఎమ్మెల్యే
- సామాజిక న్యాయ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని వెల్లడి
- హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్, ఆత్మ కమిటీ చైర్మన్ మరియు స్థానిక నాయకులు



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26 (మన సమగ్ర ప్రజావాణి):** తెలంగాణ సమాజంలో హక్కుల పోరాటానికి, మహిళా చైతన్యానికి వీరనారి చాకలి ఐలమ్మ నిలువెత్తు రూపమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొనియాడారు. అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే శనివారం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రజల హక్కుల కోసం సాగించిన వీరోచిత పోరాటం

అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. "తెలంగాణ సాయుధ పోరాటంలో నాడు దొరల, భూస్వాముల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ధీరనారి చాకలి ఐలమ్మ. స్వంత భూమి, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది. ఆమె చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి రాజకీయ, సామాజిక చైతన్యానికి ఎంతో ఆదర్శవంతమైనవి" అని పే

మహిళా సాధికారతకు నిదర్శనం

మహిళా శక్తికి, సామాజిక న్యాయ పోరాటానికి చాకలి ఐలమ్మ జీవితం ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆనాడు ఆమె రగిల్చిన చైతన్య జ్వాలే నేటి తెలంగాణ సమాజానికి మార్గదర్శకమని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రంలతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో అన్ని పార్టీల నాయకులు

- గుడిపల్లి మండల కేంద్రంలో ఘనంగా 131వ జయంతి వేడుకలు



**దేవరకొండ గుడిపల్లి, ప్రజావాణి సెప్టెంబర్ 26:** గుడిపల్లి మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ రజక సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, రజక సంఘం నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ యువత ఆమె స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సర్పంచులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణలో చాకలి ఐలమ్మ స్ఫూర్తికి గుర్తింపుగా కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక సమాచారం కూడా పేర్కొంటోంది.

# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు

- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డిమార్కెట్ డైరెక్టర్లు





**జమ్మికుంట సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మన తెలంగాణ వీర వనితచాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయం యందు పుల్లూరి స్వప్న సదానందం చైర్-పర్సన్ పాలకవర్గంసమక్షంలో చాకలి ఐలమ్మ ఫోటో ముందు పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి, ఘన నివాళు లు అర్పించి జయంతి వేడుకలు చాల ఘనముగా జరుపుకోవడంజరిగిందిఅనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూబలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి నాటి దొరల పాలనను వెట్టిచాకిరిని విస్నూర్ దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి భూస్వామ్య దోపిడీని ధిక్కరించి తన భూమి కోసం ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణా తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తిని ఇచ్చిన ధీరవనితా అని కొనియాడుతూ వారి జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించడం జరిగినది చాకలి ఐలమ్మ ఆశయాలను ఇలాగే కొనసాగించాలని కొనియాడారుఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా వైస్- చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి సభ్యులు శ్రీపతి రెడ్డి సునీల్ సతీష్ రాజేశ్వరరావు సదానందం సురేష్ దీక్షిత్ శ్రీనివాస్ రెడ్డి రషీద్ పాషా తిరుపతి శ్యామ్ కుమార్ శ్రీనివాస్ ప్యాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అర్తి దారుల సంఘం హమాలీ దడువై ల సంఘం అధ్యక్షులుఎరబెల్లి రాజేశ్వర్ రావు మార్కెట్ సిబ్బంది, అడ్తి మరియు ఖరీదు వ్యాపారస్తులు గుమస్తాలు హమాలీ దడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ జయంతికి మంథని బిజెపి ఘన నివాళి



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంథనిలో తెలంగాణ గడ్డపైన భూమికోసం భుక్తి కోసం బానిస బ్రతుకుల విముక్తి కోసం నిజాం రజాకార్ ఆకృత్యాలకు తొత్తులుగా ఉన్న జమిందార్ లేదా దొర గడీల అఘాయిత్యాలను సాయుధ పోరాటం ద్వారా అణిచివేసి పేద ప్రజల కు దొరల ఆధీనంలో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పంచిపెట్టి వారి కన్నీళ్లను తుడిచిన చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ బృందం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించగా పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ జయంతి వేడుకల్లో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ గారు పట్టణ మాజీ అధ్యక్షులు చిలువేర సతీష్ సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ గారు పట్టణ ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్ ఎడ్ల సాగర్ పట్టణ కార్యదర్శులు పార్వతి విష్ణు మాచిడి శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

- భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె పోరాటం చిరస్మరణీయం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాళులర్పించారు



**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరో సెప్టెంబర్ 26** వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాలకుర్తి గడ్డ పోరాట స్ఫూర్తిని, తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనితగా ఐలమ్మ నిలిచారని పేర్కొన్నారు.

మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం

చాకలి ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యసాహసాలు మహిళా లోకానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సూదాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

# అశ్వారావుపేటలో ప్రాజెక్ట్ స్థాయి పోషణ మాసం వేడుకలు

- ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహారమే పునాది: అధికారుల పిలుపు
- హాజరైన జిల్లా సంక్షేమ అధికారి జీ.వీ.ా. లెనినా, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రదీప్
- గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన





**అశ్వారావుపేట, సెప్టెంబర్ 26 (మన సమగ్ర ప్రజావాణి):** స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ (ICDS) ప్రాజెక్టు అశ్వారావుపేట ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రాజెక్ట్ స్థాయి అవగాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సభ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆయాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ అవగాహన సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారి (DWO) శ్రీమతి జీ.వీ.ా. లెనినా, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్, పంచాయతీ రాజ్ ఈవో శ్రీమతి షేక్ హసీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

పోషకాహారం -- ఆరోగ్యకరమైన జీవితం

ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జీ.వీ.ా. లెనినా, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రదీప్ మాట్లాడారు. మానవాళి శారీరక, మానసిక వికాసానికి సమతుల్య ఆహారం ఎంతగానో అవసరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు ఎదుగుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. మనకు స్థానికంగా, తక్కువ ఖర్చుతో లభించే ఆకుకూరలు, కాయగూరలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు (మిల్లెట్స్), గుడ్లు మరియు పాలు వంటి సహజ పోషకాలు నిండిన ఆహారాన్ని ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల ఉత్పన్నమయ్యే రక్తహీనత (అనీమియా), పోషకాహార లోపాలను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ పోషణ మాసాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా విస్తృత ప్రచారం

ఈ సందర్భంగా అధికారులు ఐసీడీఎస్ సిబ్బందికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. పోషణ మాసం ద్వారా లభించే సందేశాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, గర్భవతులు, బాలింతలు మరియు తల్లిదండ్రులకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్లపై క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేస్తూ "పోషకాహారం -- ఆరోగ్యకరమైన కుటుంబానికి పునాది" అనే దివ్య సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, పౌష్టికాహార లోప రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ విశేష కార్యక్రమంలో అశ్వారావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీమతి కె. ముత్తమ్మ, ఏసీడీపీఓ కుమారి ఎం. అలేఖ్య, మండలంలోని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ప్రాజెక్ట్ సిబ్బంది, మండల పరిధిలోని వివిధ సెంటర్ల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి ఎంపిక

- సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచిన ముమీజుద్దీన్




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 26** పెద్దపల్లి: టెన్నిస్ బాల్ క్రికెట్‌లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ముమీజుద్దీన్ ప్రతిభ చాటాడు. జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చాడు. టెన్నిస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 28న హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో అండర్-17 విభాగంలో నిర్వహించిన సెలెక్షన్ ట్రయల్స్‌లో ముమీజుద్దీన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. అతని ఆటతీరు, ప్రతిభను పరిగణనలోకి తీసుకున్న ఎంపిక కమిటీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. ఈ నెల 27, 28 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో ముమీజుద్దీన్ పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థిని రైజింగ్ సన్ పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్, పీఈటీ తగురం తిరుపతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ముమీజుద్దీన్ తన ప్రతిభను ప్రదర్శించి విజయాలు సాధించాలని, తద్వారా పాఠశాలతో పాటు పెద్దపల్లి జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థి క్రీడా ప్రతిభకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం





**జమ్మికుంట సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** జమ్మికుంట పట్టణ పరిధిలో నేడు చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వనికి వారి పక్షాన రజక సంఘం కుటుంబసభ్యుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అలాంటి వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ ఐ భాస్కర్,ఏఈ వికాస్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది రజక సంఘం అధ్యక్షులు వరంగంటి సదానందం బూరుగుపల్లి రాము గంగారపు శ్రీకాంత్ రజక సంఘం నాయకులు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# తుమ్మనపల్లి గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం.



**హుజురాబాద్ రూరల్ ప్రజావాణి:-**స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు తుమ్మనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో "శ్రమదాన కార్యక్రమం" నిర్వహించడం జరిగింది దీనితో పాటు నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో వ్యర్థాలను సక్రమంగా వేరు చేయడం, గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం మరియు పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవడం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంతో పాటు "ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్స్"పంపిణీ చేయడం కుడా జరిగింది. ఈరోజు జరిగినటు వంటి కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ అన్నాడి మాధవి-రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ కాశీరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బుర్ర విజయ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టెం శ్రీనివాస్ సార్ మరియు వార్డు సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఎం ఎల్ హెచ్ పి డి.సంగీత ఏఎన్ఎం వి.పద్మ ఆశా కార్యకర్తలు కారోబార్ మరియు గ్రామ ప్రజలు తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

- **ప్రజా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి**
- **చిట్యాల మండల కేంద్రంలో ప్ర జా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**చిట్యాల, ప్రజావాణి** హనుమకొండ నవీన్ బ్యూరో సెప్టెంబర్ 26: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

భూమి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ పోరాటం

ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి పేదలు, కూలీలు, మహిళల హక్కుల కోసం పోరాడిన స్ఫూర్తిదాయక నాయకురాలని అన్నారు. అణచివేతకు



ఏమాత్రం భయపడకుండా తన హక్కుల కోసం పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదని, భూమి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం సాగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని అన్నారు. నేటి సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

యువత హక్కుల కోసం ముందుకు రావాలి

యువత విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక వివక్ష, దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.

"చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం.. ప్రజా హక్కుల కోసం ఐక్యంగా పోరాడతాం" అని ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య, వీసీకే రాష్ట్ర యువజన అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్, డీవైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఉప్పుల కిరణ్తో పాటు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- **తెలంగాణ వీరవనిత స్ఫూర్తిని నేటి తరానికి చాటాలి: ఒంటెరు చక్రి 21 వ వార్డు కంటెస్టెంట్ కౌన్సిలర్ పరకాల మున్సిపాలిటీ**




**ప్రజావాణి నవీన్ బ్యూరో, హనుమకొండ:**తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన చాకలి ఇలమ్మ జయంతి సందర్భంగా 21వ వార్డు కంటెస్టెంట్ ఒంటెరు చక్రి ఆమెకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ వీరవనితగా చాకలి ఇలమ్మ అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చాకలి ఇలమ్మ జీవితం తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని ఒంటెరు చక్రి పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా నిలబడిన ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం

చాకలి ఇలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. చాకలి ఇలమ్మ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఇదే తమ ఘన నివాళి అని ఒంటెరు చక్రి తెలిపారు.

# చాకలి ఐలమ్మ త్యాగాలు చిరస్మరణీయం

- **జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 26** తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు చిరస్మరణీయమని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాసరి ఉష



మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు. నాటి సామాజిక పరిస్థితులను ఎదుర్కొంటూ, తన ధైర్యసాహసాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహనీయురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ పోరాట పటిమను, త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆమె చూపిన బాటలో నడుస్తూ బీసీ వర్గాల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, రజక సంఘం సభ్యులకు చాకలి ఐలమ్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి, బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, బీసీ జేఏసీ రజక కన్వీనర్ బొద్దుపల్లి లక్ష్మణ్, సిరవేన స్వప్న, శారద, అబ్దుల్ మాలిక్, అశోక్, శ్రవణ్, రాహుల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ మహేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజావాణి:**కురవి మండల కేంద్రానికి చెందిన బండారి రమేష్ సతీమణి, అంగన్వాడీ టీచర్ బండారి మహేశ్వరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ వారి నివాసానికి వెళ్లి మహేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఉమమహేశ్వరి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్, అంబటి వీరభద్రం గౌడ్, అవిరే మోహన్ రావు, వాగ్య నాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, రామ్ నాయక్, గొల్లపల్లి రజినీకాంత్, చింతమల్ల ప్రవీణ్, బానోతు రమేష్, దైద భద్రయ్య, బండి మల్లయ్య తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ పౌరుషానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ: కులకచర్లలో ఘనంగా 131వ జయంతి వేడుకలు

**పరిగి సెప్టెంబర్ 26 (ప్రజావాణి)**తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల రజక సంఘం అధ్యక్షుడు టి. రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. త్వరలోనే ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టనున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ తెగువకు, పౌరుషానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. భూస్వామ్య ఆధిపత్యానికి, అహంకార ధోరణులకు వ్యతిరేకంగా పేద, బడుగు, బలహీన



వర్గాల హక్కుల కోసం వీరోచితంగా పోరాడిన నిప్పుకణిక ఆమె అని పేర్కొన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు.

హాజరైన ప్రముఖులు: ఈ వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ బొల్సని భీమ్ రెడ్డి, సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య, కుల్కచర్ల మండల బీ ఆర్ ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు సేరి రాంరెడ్డి,ఏఎంసి చైర్మన్ బి.ఎస్. ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ మలే విజయ్ కుమార్, న్యాయవాది బాల ముకుందం, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, దళిత సంఘాల కన్వీనర్ తుప్పాలి అశోక్ కుమార్, జిల్లా నాయకులు ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, మలే కృష్ణయ్య గౌడ్, చెలిమిల్ల చంద్రలింగం, గదే మహిపాల్, రాంపూర్ సర్పంచ్ తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

మరియూ పీ ఏ సి యస్ డైరెక్టర్లు భరత్ రెడ్డి, టి. రామచంద్రయ్య, ఎల్లయ్య, బోయిని కృష్ణయ్య,గ్రామ పెద్దలు రాములు, తుప్పలి వెంకటేష్, నాగని వెంకట్ రాములు, బిచ్చయ్య, జెట్టిగల వెంకటయ్య, శివాని ఎల్లయ్య,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్మ శ్రీనివాస్, బాలులతో పాటు రజక సంఘం నాయకులు లక్ష్మయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, హన్మంతు, గోపాల్, భీమయ్య, చిన్న బాలయ్య, బాలు, తిరుపతి, వెంకటేష్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# మంచాలలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



**రంగారెడ్డి జిల్లా మంచాల మండలం సెప్టెంబర్ 26 :(ప్రజావాణి) :**మంచాల గ్రామంలో రజకసంఘం మండల అధ్యక్షుడు లొంగరి మల్లేష్ ఆధ్వర్యం లో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చ-తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అడుగు జాడల్లో నడవాలి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్. వేడుకల సందర్భంగా మంచాల మండలం రజక సంఘం అధ్యక్షుడు లొంగరి మల్లేష్ ఆ ధ్వర్యంలో మండల కేంద్రంలోని చెరువు కట్టపైన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవే సి నివాళులర్పించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మం చాల మండలం వైయస్సార్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి ఈ సందర్భంగా వైయ స్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటలో రజాకార్లకు ఎదురొడ్డి పోరాటం చేసిన గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలిఐ లమ్మ అని అన్నారు పేదల బలహీన బడుగు వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహ నీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు సామాజిక న్యాయం ఆత్మగౌరవం సమానత్వం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటంనేటి తరానికి ఆదర్శం అని అన్నారు భూమి భుక్తి కోసంజీవ న హక్కుల కోసం ఆమెచేసిన పోరాటం అణగారిన వర్గాల్లో హక్కులపట్ల ఆమె చైతన్యాన్ని పెం చింది అని అన్నారు ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన నేను ఉన్నాను అంటూ అండగా నిల బడి దొరల గడీలు కులగొట్టి వందలాది ఎకరాల భూములు పేద ప్రజలకు పంచిన గొప్ప పోరా ట యోధురాలు చాకలిఐలమ్మ అని గుర్తుచేశారు ప్రతి తెలంగాణ పౌరుడు చాకలి ఐలమ్మ పో రాటాన్ని సేవలను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడిచి చాకలిఐలమ్మఆశయసాధ న కోసం కృషి చేయాలని అనిఅన్నారు ఈకార్యక్రమంలో మంచాల మండలం రజక సంఘం ఉ పాధ్యక్షులు మొగిలి శ్రీశైలం మరియు రజక సంఘం రాష్ట్ర నాయకులు అవతాపురంశ్రీరాములు మంచాల మం డలం గౌరవ అధ్యక్షులు గాలయ్య మంచాల గ్రామశాఖ రజకసంఘం అధ్యక్షులు వడ్లకొండ యాదయ్య మరియు రజకసంఘం నాయకులు మొగిలి గిరిబాబు మొగిలి మహేష్ జ పాల బుగ్గరాములు అన్నారం యాదయ్య లక్షణాలు నారాయణ అన్నారం యాదయ్యమంచాల గ్రామం వార్డ్ సభ్యుడు మాల్గ శ్రీశైలం గ్యారశేఖర్.మంచాల మండలం నాయిని బ్రహ్మ అధ్యక్షుడు అశ్వల బాలరాజ్ మల్ల లింగం గడ్డం ప్రభాకర్ గడ్డం రాజు కడారి లింగం ఏర్పుల నరేష్ మాచర్ల అబ్బయ్య వివిధ పార్టీల నాయకులు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఛలో యాదగిరిగుట్ట

- **ప్రభుత్వానికి కృతజ్ఞత సభను జయప్రదం చేయండి**
- **ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య,అశోక్**

**చేర్యాల : సెప్టెంబర్ 26 ప్రజావాణి** నేడు 27న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన ఛలో యాదగిరిగుట్టలో జరిగే ప్రభుత్వానికి కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య గౌడ్, అందె అశోక్ లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన చేర్యాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి అందే అశోక్ లు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు, కాంగ్రెస్ పార్టీ



2023 అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చినటువంటి , హామీలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయటానికి కేశవరావు కమిటీ వేసి నందులకు ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉద్యమం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం అదేవిధంగా 9వ వార్షికోత్సవం, సందర్భంగా కేశవరావు కమిటీ సభ్యులకు తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాటం చేసిన నాయకులను, ఆహ్వానించడం జరిగిందని వారు అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులు పాల్గొనాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మహమ్మద్ జహీరుద్దీన్, బండోజు భాస్కర్, ఆరుట్ల బాల నరసయ్య, 1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య, తెలంగాణ అభ్యుదయ సినీ గేయ రచయిత, కవి గణయాది, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, యాకూబ్, లక్ష్మయ్య,ఉపేందర్ రావ్, ఆడెపు వెంకయ్య, ఇన్నారెడ్డి, అడెపు సంతోష్, నర్ర నర్సయ్య, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నాయకుడు ఇప్పకాయల పవన్, యువజన నాయకుడు పంతం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- **రూ.31 వేలకు బండ బీరప్ప కుటుంబ కైవసం - - భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన శోభాయాత్ర**

**మేడిపల్లి సెప్టెంబర్ 26( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. గణేష్ లడ్డూను రూ.31,000 వేలకు బండ బీరప్ప కుటుంబ సభ్యులు వేలంలో దక్కించుకున్నారు. అనంతరం గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల కోలాహలం నిర్వహించారు. భక్తులు,యువత పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు. డప్పు



వాయిద్యాలు,భక్తి గీతాల నడుమ సాగిన శోభాయాత్ర స్థానికంగా పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ సభ్యులు,కాలనీ ప్రజలు సహకరించారు. ఈ కార్యక్రమంలో మరాఠి మల్లేష్,మరాఠి మత్స్యగిరి,దయ్యాల అలివేలు,శ్రీ కార్యసిద్ధి విఘ్నేశ్వర యూత్ సభ్యులు జోగు నరేష్,మైల మల్లేష్,



హనుమంతుల రాజు, బండ మహేందర్,తుప్పతి నరేష్,దయ్యాల సాయి,బండ రవీందర్, జోగు రమేష్,మరాఠి చంద్ర ప్రసాద్,మరాఠి యశ్వంత్, జెట్ట శివ,మరాఠి సాయితేజ, భక్తులు యువత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు సర్వర్ అహ్మద్

- ఉత్తముడికి అవార్డులే ఆయనకు ఆభరణాలు.
- స్నేహ బృందమే ఆయన ఆస్తులు.
- భారత్ గురు రత్న జాతీయ
- అవా ర్డు 2026 గ్రహిత...
- మహమ్మద్ సర్వర్ అహ్మద్
- ప్రధానోపా ధ్యాయులు.ఉద్యోగ విరమణ పొందుతున్న మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఉద్యోగ ప్రస్థానం.






**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)**-ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో సర్వర్ అహ్మద్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని పాప్కాపూర్ పాఠశాలలో పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడడంతో పాటు తమ లక్ష్యంగా పెట్టుకున్న ఆ ఉపాధ్యాయుడు ఏటూరు నాగారం ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలను నిర్వహిస్తూ అటు విద్యార్థులు తల్లిదండ్రుల, అధికారుల మన్ననలు పొందినారు. ఏటూరు నాగారం మండలం లోని ప్రాథమిక పాఠశాల పాప్కాపూర్ లో గత 14 సంవత్సరాలుగా పనిచేశారు. గ్రామస్తులు సహకారంతో పాఠశాలకు ఆటస్థలం కోసం రెండు ఎకరాల భూమి సేకరించడం జరిగింది. ఉపాధ్యాయుడు అంకితభావం గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లను ప్రైవేట్ పాఠశాలలకు పంపించమని శపథం చేశారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఆ గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలకు వెళ్లలేదు. గ్రామంలో కొంతమంది డ్రాప్ అవుట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన కాకుల మర్రి లక్ష్మణ్ బాబు చే పాఠశాల ఆవరణలో ఒక చేతి బోర్ వేయించడం జరిగింది. అలాగే కెనరా బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి పాఠశాలలో 4 ఫ్యాన్లు పెట్టుకోవడం జరిగింది. గ్రామంలో విద్యా బోధనతో పాటు గిరిజనులను సామాజికంగా గ్రామంలో యువతీ, యువకులు సుమారు 48 మందికి ఓపెన్ టెన్త్ పరీక్షలు వ్రాయించారు. అలాగే గ్రామంలో యువజన సంఘం, మహిళా సంఘాలు ఏర్పాటు చేసి వారికి కుట్టు మిషన్ల శిక్షణ, ఎలక్ట్రిషన్ శిక్షణ ఇప్పించడం జరిగింది. పాఠశాలలోబాల బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాలలో ప్రభుత్వ సామాజిక, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని మరికొంతమంది ఉపాధ్యాయులు తమ పాఠశాలను తీర్చిదిద్దితే బంగారు తెలంగాణ నిర్మించబడుతుందనీ ప్రశంసించడం జరిగింది. సర్వర్ అహ్మద్ ఉపాధ్యాయ వృత్తి తో పాటు పర్యావరణ కాపాడడం, గిరిజనుల్లో మూఢనమ్మకాలను నిర్మూలించడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధ్యాయ సంఘంలో ప్రాథమిక సభ్యులు నుండి టి ఆర్ టి యు లో సభ్యత్వం తీసుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం చేపట్టిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ములుగు జిల్లా తెలంగాణ టీచర్స్ యూనియన్ అధ్యక్షునిగా నియమితులై సంఘం బాధ్యతలు నిర్వహించారు.

కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు... .

జనవరి 2018 తేదీన కలాం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వివిధ రంగాలలో ఉత్తములను గుర్తించి వారికి ఘన సన్మానాలు చేయడం జరిగింది. అలాగే ములుగు జిల్లా కేంద్రంలో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.లక్ష్మీదేవి పేట గ్రామంలో విద్యావంతులైన పెద్దలకు, యువతి, యువకులకు విజ్ఞానాన్ని పెంపొందించడానికి తన సొంత గృహంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు .

తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పదవి కాలంలో ఉన్నప్పుడు, ఉపాధ్యాయులకు వారి వారి సమస్యలు పరిష్కారంలో ముందుండి సేవలు అందిస్తూ ఉపాధ్యాయులకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేసి వారిచే మన్ననలను పొందారు.సర్వర్ అహ్మద్ కు అవార్డులు రివార్డులు...

విద్య, ఇతర రంగాలలో మీ సేవలను గుర్తించి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ద్వారా పొందిన అవార్డులు. ఒకటి జెడ్ పి హెచ్ ఎస్ రామన్నగూడెం 2012లో పాఠశాల సముదాయ లో ఉత్తమ పాఠశాల, ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి ఘనంగా సన్మానించడం జరిగింది.

2017 సంవత్సరంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడి మండల కేంద్రంలో అవార్డు పొందడం పొందారు.2021లో ములుగు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా విశేష సేవలు అందించినకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందారు. వీరి యొక్క విశిష్ట సేవలు గుర్తించి అంబేద్కర్ సంఘం ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది .భూపాలపల్లి జిల్లా లో దళిత, గిరిజన టీచర్స్ యూనియన్ మాత సావిత్రిబాయి పూలే జిల్లా అవార్డు తో ఘనంగా సన్మానం పొందారు.బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో షిరిడిలో జరిగిన ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు తో సన్మానించారు, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అవార్డు తో ఘన సన్మానం జరిగింది.తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రూపాయలు 10,116 తో ఘన సన్మానం జరిగింది.

శారద ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాదు రాష్ట్ర స్థాయి అవార్డు తో ఘనంగా సన్మానించారు.

భారత్ గురు రత్న అవార్డు 100% లిటరసీ ఏపీ అండ్ తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలోని రవీంద్రభారతిలో నేషనల్ అవార్డు సగర్వంగా స్వీకరించారు.

లిలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవి విరమణ పొందుతున్న ఉత్తమ ఉపాధ్యాయుని గుర్తించి ఇచ్చిన అవార్డును స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ హైదరాబాద్ అధికారుల చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డుతో ఘనంగా సన్మానించారు.

.తేదీ 1:7:20 24 రోజున ఏటూరు నాగారం నుండి వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్కు బదిలీపై రావడం జరిగింది. ప్రధానోపాధ్యాయు లు గా బాధ్యతలు స్వీకరించి అట్టి పాఠశాలలో 18 మంది విద్యార్థుల నుండి 34 మంది విద్యార్థుల వరకు పెంచడం జరిగింది. అలాగే గ్రామంలో 100% ఎన్రోల్మెంట్ జరిగింది. విద్యార్థులకు డిజిటల్ టీవీ తో విద్య బోధన జరుగుచున్నది. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆరుగురు విద్యార్థులను వివిధ గురుకులాలకు పంపించడం జరిగింది. విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి గాను సోదర ఉపాధ్యాయుడు మాదాసు సుమన్ సహకారంతో పిల్లలకు విద్యాతో పాటు ఆటలు, పాటలు, క్విజ్ స్వయం పరిపాలన దినోత్సవం, పాఠశాల వార్షికోత్సవం తో పాటు విద్యా సంవత్సరంలో వివిధ పండుగల రోజులలో ఆ పండుగలకు చెందిన ప్రత్యేక నేపథ్యాన్ని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

సర్వర్ అహ్మద్ వివరణ..

గత కొన్ని సంవత్సరాలుగా ఏటూరు నాగారం మండలంలోని పాప్కాపూర్ మారుమూల ప్రాంతాలలో ఉపాధ్యాయునిగా, సామాజిక కార్యకర్తగా,అంతకు ముందు జర్నలిస్ట్ గా పనిచేస్తూన్న క్రమంలో నాకు వచ్చిన అవార్డు, రివార్డుకు లకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా యొక్క హృదయపూర్వక నమస్కారములు, ఉపాధ్యాయ వృత్తిలో నాకు సహకరించిన అధికారులకు, ఉపాధ్యాయులకు, ప్రజా ప్రతినిధులకు , గ్రామస్తులకు విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# తెలంగాణ విప్లవ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

- బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్
- బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు





**జమ్మికుంట సెప్టెంబరు 26 (ప్రజావాణి)** నైజాం నిరంకుశ పాలనకు విస్నూర్ జమీందార్ రాంచంద్రారెడ్డి (విస్నూర్ దేశ్‌ముఖ్) అరాచకాలకు వ్యతిరేకంగా నా భూమిపై నీ హక్కేందిఅని భూస్వామ్య గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన తెలంగాణ విప్లవ ప్రతీకవీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ తల్లికి శతకోటి ప్రణామాలు ఆమె పోరాటం మనకందరికీ స్ఫూర్తి దాయకమని వారు అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టంగుటూరి రాజ్ కుమార్, కైలాస కొట్టి గణేష్ రాచపల్లి ప్రశాంత్ గుర్రం పరుశురాములు తూర్పాటి శంకర్,ఆకుల పోచయ్య, తిరుపతి ఆడవాళ్ళ శ్రీధర్ అఖిల్ పసునూటి మల్లికార్జున్ తాటికంటి మల్లేష్ పనికిరా రమేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

- పేదలకు మెరుగైన వైద్యం అందించాలి: సీపీఎం



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రజావాణి:** కురవి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి, ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం కురవి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ వైద్యాధికారికి సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం కురవి మండల కార్యదర్శి పిట్టల వెంకన్న మాట్లాడుతూ.. కురవి, బలపాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, ఏఎన్ఎంల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే నేరేడ పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరినందున, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నూతన పీహెచ్‌సీ భవనం నిర్మించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు షుగర్, బీపీ వంటి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి...

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26**వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.శనివారం రోజు జిల్లా బి. అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా , భూమి , భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని , త ద్వారా సమాజాభివృద్ధి కి తోడ్పడినట్లు అవు తుందని అన్నారు. వారి పోరాటాలు , ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న దని తెలిపారు. కార్య క్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు , పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , అడ్మినిస్ట్రేషన్ అధికారి అంజిరెడ్డి , జిల్లా బి. సి అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు , వివిధ సంఘాల ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సన్మానం

- M M సి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి శానిటేషన్ ఇంచార్జ్ రఘు ప్రసాద్ లకు
- ఉప్పల్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )**గణేష్ నిమజ్జన ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి కమిషనర్ వినయ్ కుమార్ రెడ్డి ని, శానిటేషన్ ఇంచార్జ్ రఘు ప్రసాద్ ని కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రామంతాపూర్, బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు సందీప్, ఆగం రెడ్డి, రఫిక్, కొంపల్లి బాల్ రాజ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముల్కలపల్లి రాజేష్ ముదిరాజ్, కాప్రా సాయి గౌడ్, గంగపుత్ర విజయ్ భాస్కర్, షాగా శ్రీధర్, బల్రామ్, మంచాల రఘు, భాస్కర్, అనూప్ చారి, కిరణ్, మనీ, నాగయ్య, జేమ్స్, గాంధీ, శ్రీనివాస్ గౌడ్, గట్టయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యేందుకు కృషి చేసిన వీవీజ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు. మీ అందరి కృషి అభినందనీయం అని ఆయన తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి** మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన చిన్నారి తాటి సాయివర్ధన్ (5 సంవత్సరాలు) పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో ఘనంగా జరుపుకున్నారు. ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పీసీ విజయ్ గా పిలువబడే తాటి విజయకుమారస్వామి కుమారుడు చిన్నారి సాయివర్ధన్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.శనివారం మంథని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన 5 నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 9 రకాల నిత్యవసర వస్తువులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, నూనె, పప్పు, కారం, మసాలా, చక్కెర, చాపత్త, సబ్బులు, టూత్ పేస్ట్, తదితర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ బుద్దే స్వామి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే చిన్నారికి సేవా గుణాన్ని నేర్పించడం అభినందనీయమని, తల్లిదండ్రులను కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

చిన్నారి తండ్రి తాటి విజయకుమారస్వామి (పీసీ విజయ్) మాట్లాడుతూ.. తన కుమారుడు సాయివర్ధన్ 5వ పుట్టినరోజు సందర్భంగా పేదలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పుట్టినరోజు అంటే కేవలం కేక్ కట్ చేయడం, వేడుకలు చేసుకోవడం మాత్రమే కాకుండా, ఇతరులకు సహాయం చేసే గుణాన్ని చిన్నప్పటి నుండే నేర్పించాలనే ఉద్దేశంతోనే నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని అన్నారు. తమ కుమారుడు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని, సమాజ సేవలో ముందుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాలేజీ అఫ్ హోటల్ మేనేజ్మెంట్ లో వరల్డ్ టూరిజం డే ఫుడ్ ఫెస్టివల్

- పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు
- విద్యార్థులు చేసిన వరల్డ్ వ ండర్స్, క్యూలినరీ కాంపిటీషన్, కాక్టైల్స్ మొక్టైల్స్, ఫ్లవర్ ఆరెంజ్మెంట్స్, టవల్ ఆర్ట్స్, విద్యార్థులు చేసిన ప్రతిభను గుర్తించి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది





**హుజురాబాద్ సెప్టెంబరు 26 (ప్రజావాణి)** హుజురాబాద్ పట్టణంలో సార్ కాలేజీ ఆఫ హోటల్ మేనేజ్మెంట్ వరల్డ్ టూరిజం డే ఫుడ్ ఫెస్టివల్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు విద్యార్థులు చేసిన వరల్డ్ వండర్స్, క్యూలినరీ కాంపిటీషన్, కాక్టైల్స్ మొక్టైల్స్, ఫ్లవర్ ఆరెంజ్మెంట్స్, టవల్ ఆర్ట్స్, విద్యార్థులు చేసిన ప్రతిభను గుర్తించి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది అనంతరం సార్ కాలేజ్ చైర్మన్ అనూష రెడ్డి డైరెక్టర్ శ్రీజ రెడ్డి కి శుభాకాంక్షలు తెలపడం జరిగిందిపర్యాటకం అంటే కేవలం ఒక ప్రదేశాన్ని సందర్శించడం కాదు ఒక ప్రాంతం యొక్క చరిత్రను తెలుసుకోవడం, సాంస్కృతిని అర్థం చేసుకోవడం, ప్రజల జీవన విధానాన్ని అనుభవించడం, వారి ఆహార సాంప్రదాయాలను రుచిచూడడంఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, సొల్లు సునీత బాబు, సందమల్ల పుణ్య బాబు కొండ ప్రశాంతి మురళి రాజేశ్వర్ రెడ్డి సార్ కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు

# నేడు తెచ్చుకోనున్న బ్యాంకులు...

- లావాదేవీలు ఏవైనా ఉంటే ఆదివారం రోజునే పూర్తి చేసుకొండి.
- బ్యాంకు సమ్మె నేపథ్యంలో ఖాతా దారులకు ఇంచార్జ్ కలెక్టర్ పలు సూచనలు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26** ఈనెల 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా ఖాతాదారులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి 27.09.2026 అనగా ఆదివారం రోజు పనిచేసేలా ఆర్థిక శాఖ మరియు ఆర్.బి.ఐ చర్యలు తీసుకుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు .కావున ఖాతాదారులు అందుబాటులో ఉన్న వివిధ రకాల డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసు కోవాలి. అత్యవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలు ఏవైనా ఉంటే ఆదివారం రోజునే పూర్తి చేసు కోవాలని సూచిస్తున్నాం. ఖాతాదారులు ముందస్తు ప్రణాళికతో తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకోవాలని కోరుచున్నాము.

# నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




నేరేడుచర్ల, ప్రజావాణి, సెప్టెంబర్ 26.నేరేడుచర్లలో మండల కేంద్రంలో సెప్టెంబర్ 27న ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఝాఖా ఫంక్షన్ హాల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు.రాష్ట్ర మంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాలకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయ నున్నట్లు తహసీల్దార్ సురిగి సైదులు తెలిపారు .నేరేడుచర్ల మండలంలో మొత్తం 26 రేషన్ షాపుల పరిధిలో 13,971 రేషన్ కార్డులు వున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినారు.

# వినాయక నిమజ్జన మహోత్సవానికి మర్రి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం అల్ ఫ్రెండ్స్ యూత్



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల: సెప్టెంబర్ 26 (ప్రజావాణి), ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండల కేంద్రంలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన మహోత్సవాన్ని ఈ నెల 27వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మర్రి నిరంజన్ రెడ్డిని ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు కలిసి ఆహ్వానించారు.వినాయకుని ఆశీస్సులతో, యువత ఐక్యతతో భక్తిశ్రద్ధల మధ్య నిమజ్జన వేడుకను విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా మర్రి నిరంజన్ రెడ్డి హాజరైతే యువతలో మరింత ఉత్సాహం నెలకొనడంతో పాటు నిమజ్జన వేడుకకు మరింత శోభ చేకూరుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేఖర్‌తో పాటు ఆల్ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుకు ఆధార్ తరహాలో "విశిష్ట" గుర్తింపు కార్డులు

- ఏ ఈ ఓ రజిత
- సర్పంచ్ సుజాతమ్మ ప్రతాపరెడ్డి




చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 26చిన్నంబావి : రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే రైతులకు ఇకనుంచి కచ్చితంగా విశిష్ట గుర్తింపు కార్డు ఉండాలి ఏ ఈ ఓ రజిత అన్నారు. విశిష్ట కార్డు ఉన్న రైతులకు కేంద్ర పథకాలు సక్రమంగా అందుతాయి. అకాలవర్షాలు ,పకృతి విపత్తులు సమయంలో నమోదు చేస్తే రైతు పంట సాగు చేసిన పూర్తి వివరాలు తెలుస్తాయి. మరియు పీఎం కిసాన్, పంటల బీమా ఇతర కేంద్ర పథకాలు రైతులకు సకాలంలో అందుతాయి.ప్రతి రైతు ఆధార్ మరియు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నెంబరు. వెల్టూరు గ్రామంలో 125 మంది రైతులు విశిష్ట కార్డు ఆన్లైన్లో చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేచారు. వెల్టూర్ రైతు వేదికలో రైతు గుర్తింపు కార్డుల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు సర్పంచ్ బెఖ్యం సుజాతమ్మ గ్రామరైతులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- సిర్పల్లి తండా--3లో ప్రజలతో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సమావేశం
- సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్‌తో కలిసి అభివృద్ధి పనులపై ఆరా



నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుబీర్, సెప్టెంబర్ 26:--కుబీర్ మండలం ఫకీర్ నాయక్ తండా, సిర్పల్లి తండా--3 గ్రామస్తులతో మాజీ ఎమ్మెల్యే, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భోస్లే నారాయణరావు పటేల్ సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్, వార్డు సభ్యులతో కలిసి ప్రజలతో మాట్లాడి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్ తెలిపారు. ప్రజలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యం ఇవ్వవచ్చని నారాయణరావు పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతిరాజ్ చౌహాన్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, సిర్పల్లి తండా--3 గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన అంగన్వాడి మన బాధ్యత.

- హుజూర్ నగర్ సీడీపీఓ పార్వతి.





హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 (ప్రజావాణి)మన అంగన్వాడి మన బాధ్యత అని హుజూర్ నగర్ సీడీపీఓ అడావత్ పార్వతి, ఐసీడీసీ సూపర్వైజర్ నట్టే రమాదేవి అన్నారు. శనివారం హుజూర్ నగర్ మండల పరిధిలోని లింగగిరి సెక్టర్ పరిధిలో లింగగిరి రైతువేదిక నందు 9వ జాతీయ పోషణ మాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో సమాజ పోషణ ఆరోగ్యం, బాల్య దశలో విద్యా వికాసానికి ప్రధాన కేంద్రాలుగా ఉపయోగపడ తాయన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు కిశోర బాలికల్లో పోషకాహార లోపం తగ్గించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పలు అంగన్వాడి కేంద్రాలకు చెందిన 16 మంది గర్భిణీ స్త్రీలకు ఘనంగా సీమంతం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏవో స్వర్ణ, లింగగిరి పిహెచ్సి డాక్టర్ వేణుగోపాల్, పోషన్ అభియన్ బీసీ రాజేష్, విజయ్ కుమార్, సాయి త్రిలోక్, పంచాయతీ కార్యదర్శి సోనేర్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు, పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 28 నుండి దేశ వ్యాప్తంగా బ్యాంకు సమ్మె ప్రారంభం...!

- ఆర్థిక లావాదేవీలపై తీవ్ర మైన ప్రభావం..!
- దేశవ్యాప్తంగా 3 రోజుల సమ్మెకు పిలుపు..!




యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ఈ దేశవ్యాప్త సమ్మె అనేక ఆర్థిక లావాదేవీలపై గణనీయమైన ప్రభావం చూపవచ్చు. ఈ..బ్యాంకు సమ్మె దృష్ట్యా , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ తమ వినియోగదారులకు సలహాలను జారీ చేశాయి. ఇప్పటివరకు , ఎస్‌బిఐ , ఇండియన్ బ్యాంక్ , పంజాబ్ నేషనల్ బ్యాంక్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగ దారులకు సలహాలను జారీ చేశాయి. బ్యాంక్ యూనియన్లు 2026 సెప్టెంబర్ 28 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా 3 రోజుల సమ్మెకు పిలుపు నిచ్చాయని పంజాబ్ నేషనల్ బ్యాంక్ వినియోగదారులకు తెలియజేసింది. అలాగే, ఇతర బ్యాంకింగ్ అవసరాలను సెప్టెంబర్ 25 లోపు బ్రాంచులలో పూర్తి చేసుకోవాలని కోరింది. మీడియా నివేదికల ప్రకారం , బ్యాంక్ ఆఫ్ ఇండియా , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఇలాంటి సందేశాలనే పంపి , వినియోగదారులను ఏటీఎంలు , మొబైల్ బ్యాంకింగ్ , ఇంటర్నెట్ బ్యాంకింగ్ , బీసీ పాయింట్లు , యూపీఐ లను ఉపయోగించు కోవాలని కోరాయి. ఈ..బ్యాంకు సమ్మె సెప్టెంబర్ 28 నుండి 30 వరకు కొనసాగుతుండగా, సెప్టెంబర్ నెలలోని నాలుగవ శనివారం అయిన సెప్టెంబర్ 26న బ్యాంకులు మూసి ఉండ నున్నాయి. ఆదివారం అయిన సెప్టెంబర్ 27న కూడా బ్యాంకులు మూసి ఉంటాయి. ఫలితంగా ఈ ఐదు రోజుల బ్యాంకు సమ్మె కారణంగా వినియోగదారులు , సంస్థలు ఆర్థిక లావా గదేవీల కోసం వేచి ఉండవలసి వస్తుంది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఎస్‌బిఐ , మంగళ వారం ఒక ప్రకటనలో తన వినియోగదారులకు ఈ సలహాను జారీ చేసింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్ , మొబైల్ అప్లికేషన్లు , యుపిఐ సౌకర్యాలు యథావిధిగా పని చేస్తాయని అందులో పేర్కొంది.

బ్యాంకు యూనియన్ డిమాండ్లు ఏమిటి...?

ఈ..బ్యాంకు సమ్మెకు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపునిచ్చింది. మూడు రోజుల పాటు జరిగే ఈ దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా , బ్యాంకు యూనియన్లు ఐదు రోజుల పని వారాన్ని , పనితీరు ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకులు ఆదివారాలతో పాటు , నెల రెండో , నాలుగో శనివారాల్లో కూడా మూసి ఉంటున్నాయి. ఆర్‌బిఐ , ఎల్‌ఐసిల మాదిరిగా ఐదు రోజుల పని వారాన్ని కల్పించాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. మార్చి 2024 వేతన ఒప్పందంలో దీనికి అంగీకరించినప్పటికీ , ఈ విషయం ఇంకా నిలిచి పోయింది. పీఎల్ఐ పథకాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ ఉంది. సవరించిన పీఎల్ఐ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడాన్ని ఉద్యోగులు కూడా నిరసిస్తున్నారు. ఉన్నత స్థాయి బ్యాంకు అధికారులు , కింది స్థాయి ఉద్యోగుల ప్రోత్సాహకాల విషయంలో గణనీయమైన వ్యత్యాసం ఉంది.బ్యాంకు ఉద్యోగుల నిరసనల నేపథ్యంలో , కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సవరించిన పథకం అమలును సెప్టెంబర్ 2026 వరకు తాత్కాలికం గా నిలిపివేసింది. అయితే ఐదు రోజుల సమ్మెను నివారించేందుకు , అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఆదివారం నాడు సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపా లను నిర్వహించు కోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అను మతించింది. దీని తరు వాత అన్ని బ్యాంకు శాఖలు , కార్యాలయాలు, ఏటీఎం అనుసంధానిత శాఖలు , కరెన్సీ చెస్ట్‌లు పూర్తిస్థాయిలో పని చేస్తాయి. బ్యాంకు యూనియన్లు గతంలో సెప్టెంబర్ 11న ఒక రోజు సమ్మె నిర్వహించాయి. తమ డిమాండ్లు నెరవేర్చక పోతే , అక్టోబర్ 26 నుంచి దేశవ్యాప్త నిరవధిక సమ్మె ను ప్రారంభిస్తామని సమ్మె చేస్తున్న బ్యాంకు యూనియన్లు ఇప్పుడు హెచ్చరించాయి.

# క్యాష్ లెస్ పేరుతో యూస్ లెస్ పనులు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

- యూపిఐ ఛార్జీల పేరుతో సామాన్య ప్రజలపై మోయలేని భారాలు
- ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్
- ఏఐవైఎఫ్ ఆ ధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం







ప్రజావాణి, సెప్టెంబర్ 26హనుమకొండ: దేశంలో సామాన్య ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, చిన్న వ్యాపారుల రోజువారీ జీవితంలో భాగమైన ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ)పై కొత్త వ్యాపారి రుసుము (ఎండీఆర్) విధానం తీసుకురావడం పనికి మాలిన చర్యఅని, డిజిటల్ విధానంతో క్యాష్ లెస్ పేరుతో యూస్ లెస్ పనులు చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వమని, కేంద్ర ప్రభుత్వం యూపీఐ చెల్లింపులపై ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐవైఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తా లోని బి ఆర్ భగవాన్ దాస్ విగ్రహం వద్ద "కేంద్ర ప్రభుత్వం యూపీఐ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని" డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ హాజరై మాట్లాడుతూ క్యాష్ కి స్వస్తి పలికి ప్రజలందరూ డిజిటల్ చెల్లింపుల ద్వారా తమ కార్యకలాపాలు కొనసాగించాలని పెద్ద ఎత్తున భారీ కటౌట్లతో మీడియాలో ప్రకటనల ద్వారా ప్రజలను మభ్యపెట్టిన మోడీ, యూపీఐ చెల్లింపుల ద్వారా ఎటువంటి చార్జీలు విధించమని ఆనాడు తెలిపారన్నారు. ఒక ప్రణాళిక బద్ధంగానే ముందు ఉచితంగానే సేవలు అందిస్తామని ఆ తర్వాత విపరీతమైన చార్జీలు వసూలు చేయడం సర్వసాధారణంగా మారిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానం ప్రకారం ?2,000కు మించిన వ్యక్తి, వ్యాపారి లావాదేవీలపై 0.4 శాతం వ్యాపారి రుసుము, 75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలపై ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా 300 వరకు వర్తిస్తుందన్నారు. వ్యక్తి, వ్యక్తి లావాదేవీలు, 2,000 వరకు వ్యాపారి లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఈ కొత్త రుసుము విధానం వల్ల భవిష్యత్తులో చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న యువతపై పడే ఆర్థిక ప్రభావంపై స్పష్టమైన హామీ, పారదర్శకత అవసరమన్నారు. ప్రభుత్వం ప్రకారం మొత్తం వ్యాపారి లావాదేవీల్లో సుమారు 96 శాతం ప్రభావితం కావని, అయినప్పటికీ మిగిలిన లావాదేవీలపై రుసుము విధించే విధానాన్ని ప్రజా ప్రయోజనాల కోణంలో సమీక్షించాలన్నారు. గడచిన 12 సంవత్సరాలుగా పెట్రోల్ డీజిల్ సిలిండర్ ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై అధిక భారాన్ని మోపారు. అదేవిధంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్ మాట్లాడుతూ ప్రజల డిజిటల్ చెల్లింపులు, ప్రజల ప్రయోజనాల కోసమే వుండాలన్నారు. రుసుముల భారానికి కాదు అనే నినాదంతో పారదర్శకమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపు వ్యవస్థ కోసం ప్రజా చర్చను ముందుకు తీసుకెళ్లాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూపీఐపై కొత్త వ్యాపారి రుసుము విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు కంచెర్ల కుమారస్వామి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు తాటికంటి మమత, హనుమకొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ గుగులోత్ సురేష్, పసునూరి సునీల్, పల్లకొండ శ్రీకాంత్, పెనుకుల మధు, నాయకులు జెట్టి కృష్ణ, ఈర్ల లావణ్య, అల్లం శివ, శ్వేతా, కావ్య, తురుక శోభన్,రంజిత్, విజయ్, అరవింద్, కుమార్, రాజు, వెన్నల, కృష్ణవేణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను బిఆర్ఎస్ కంచుకోటగా మారుస్తాం..

- బిఆరెస్ పార్లమెంటరీ లీడర్ రవిచంద్ర
- కేటీఆర్ సమక్షంలో ఇనుగుర్తి నుంచి బిఆర్ఎస్ లో చేరిక..



ప్రజావాణి,ఇనుగుర్తి: మహబూబాబాద్ నియోజకవర్గాన్ని బిఆర్ఎస్ కంచుకోటగా మారుస్తామని బిఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులను చూసి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనను ఛీదరించుకుంటున్నారని చెప్పారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆ పార్టీని వీడి శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ కు తరలివచ్చి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు.మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇనుగుర్తి ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి,ఆయనతో పాటు వచ్చిన సుమారు 500 మంది కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలకు కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు.ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత మాట్లాడారు,ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుంటుపడిపోవడంతో నిరాశ చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ కుటుంబాలు ఆ పార్టీకి మూకుమ్మడిగా గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ లో చేరారన్నారు.ఇనుగుర్తికి ఘనమైన చరిత్ర ఉందని,కాకతీయులు కొంతకాలం ఇక్కడి నుంచే పాలన చేశారని,100 ఏండ్ల కిందటనే తెలుగు పత్రిక ప్రచురణ జరిగిందని తెలిపారు.దివంగత మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు తన చిన్నతనంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని,మా ఊరు వాలీబాల్ క్రీడకు పేరుగాంచిందని, జాతీయ జట్టుకు వెంకటనారాయణ కెప్టెన్ గా వ్యవహరించారని చెప్పారు. మండల కేంద్రం ఎప్పుడో కావలసి ఉండగా,రాజకీయ కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదని,తనతో పాటు పార్టీ నాయకులు రవీందర్ రావు,కవిత, సత్యవతి రాథోడ్,శంకర్ నాయక్ తదితరులు విజ్ఞప్తి చేయడంతో మహానేత కేసీఆర్ తమ చిరకాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# దొరల గడీలను కదిలించిన పోరుబాట... ఐలమ్మ ఆశయ సాధనకు పునరంకితమవుదాం!

- చెన్నారావుపేటలో ఐలమ్మ 131వ జయంతి వేడుకలు



చెన్నారావుపేట సెప్టెంబర్ 26 ప్రజావాణి "నా ఎకరం చేనులో నా విత్తనం పండింది... పంట నాదే, నా నేల నాదే" అంటూ నాడు దొరల గడీల పునాదులను కదిలించిన ధీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధ చాకలి ఐలమ్మ అని రజక కుల పెద్ద చాపర్తి రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో చాపర్తి రాజు నాయకత్వంలో ఐలమ్మ 131వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా, స్ఫూర్తిదాయక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి, తీపి పదార్థాలు పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...?ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ ముక్తి కోసం సాగిన చారిత్రక పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ కేవలం ఒక విప్లవం మాత్రమే కాదు... అది అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక.భయానికి బదులు తిరుగుబాటు రజాకార్ల దౌర్జన్యాలకు, భూస్వామ్య అణచివేతకు భయపడకుండా ఎదురొడ్డి నిలిచిన ఆమె ధైర్యం సమాజంలో స్వేచ్ఛా చైతన్యాన్ని రగిలించింది.ఐలమ్మ పోరాటాన్ని కేవలం స్మరించుకోవడమే కాదు... నేటి సామాజిక అన్యాయాలపై, హక్కుల సాధనపై ఆమె చూపిన తెగువను ఆచరణలో పెట్టడమే మనం ఇచ్చే నిజమైన నివాళి. మహిళా సాధికారతకు, వర్గ పోరాటాల స్ఫూర్తికి ఆమె జీవితం ఎప్పటికీ ఒక మార్గదర్శి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కేశవులు, ననమాస రాములు, గట్ల కృష్ణయ్య, గట్ల కోటేశ్వర్, మంద రంజిత్, తడక రాజు, మాదాసి మల్లయ్య, మంగ రవితేజ, సాయిరాం, కుసుమ రవి, మర్రి మధుకర్, ఎస్.కె. స్కయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలు..

- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఊరట..
- ప్రభుత్వ వైద్యసేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 26**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని 367 మంది లబ్ధిదారులకు రూ.1,65,94,650/- (1 కోటి 65 లక్షల 94 వేల 6 వందల 50 రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులు మరియు పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 91 మంది లబ్ధిదారులకు రూ.91,10,556/- (91 లక్షల 10 వేల 5 వందల 56 రూపాయలు) విలువ గల కళ్యాణ లక్ష్మి ఒ షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ... ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలు, బదులు అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్య ఖర్చులకు ఊరట కల్పిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు-నైపుణ్య శిక్షణ, విద్యా-వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది అలాగే మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని గుర్తు చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై లెక్కలు తేల్చేందుకు సిద్ధమయ్యామని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అలాగే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్ల పర్వం తమ దృష్టికి వచ్చిందని విద్యాసంస్థలను కాపాడుకునేందుకే గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు..పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ రహదారి పనులు మొదలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కళ అయిన ఆర్టీసీ బస్ డిపోను త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు దసరా నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్ మరియు మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు మండల పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా సంఘాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ లలిత రమేష్ యాదవ్



**,సెప్టెంబర్26. ప్రజావాణి న్యూస్//సంగెం**
సంగెం మండలం కేంద్రంలో చాకలి ఐలమ్మకొంగు నడుముకు చుట్టవే చెల్లమ్మ, కొడవళ్లు చేపట్టవే చెల్లమ్మ" అని పాడుతూ పేదల పక్షాన నిలబడి భూమి కోసం, భుక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధురాలు కీ.శే. చిట్యాల (చాకలి) ఐలమ్మ అని పలువురు నాయకులు కొనియాడారు.శనివారం రోజున సంగెం మండల రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగెం సర్పంచ్ పేర్ల లలిత రమేష్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ ఆగపాటి రాజకుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండల బీసీ నాయకులు మునుకుంట్ల కోటేశ్వర్, మాజీ సర్పంచ్లు గుండేటి బాబు, ఎల్లయ్య, నల్లతీగల రవి, మునుకుంట్ల చంద్రశేఖర్, వీరాచారి మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, ఉపాధ్యక్షులు ఎ. రమేష్, బోగి రవి, బద్రీనాథ్, చాపర్తి శ్రీను, ఎన్. శంకర్, నాగేష్లతో పాటు గ్రామ నాయకులు కె. సంపత్, కె. శరత్, మెట్టుపల్లి మల్లయ్య, కృష్ణ, బాబు, జి. ఎల్లయ్య, రావుల సూరయ్య, మునుకుంట్ల శ్రీను, ఎన్. కుమార్, అప్పాల కవిత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టులో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**సమగ్ర ప్రజావాణి మల్యాల ముత్యంపేట కొండగట్టు, సెప్టెంబర్ 26:**కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.చివరి రోజు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. యాగశాలలో వేద పండితులు మూలమంత్ర హోమాలు, మహాపూర్ణాహుతి నిర్వహించారు.అనంతరం యాగశాల నుండి ఆలయం వరకు పవిత్రాలతో శోభాయాత్ర నిర్వహించారు. స్వామివారికి పట్టు పవిత్రాల అలంకరణ, కుంభప్రోక్షణ, పవిత్ర సమర్పణ కార్యక్రమాలను ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనంతో ఉత్సవాలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమగ్ర ప్రజావాణి న్యూస్, కొండగట్టు

# బోడుప్పల్ సత్తిరెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 01 లో ఘనంగా వినాయక శోభాయాత్ర

- పాల్గొన్న తోటకూర అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్
- మన గల్లీ గ ణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు





**మేడిపల్లి సెప్టెంబర్ 26 (మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సత్తి రెడ్డి కాలనీ రోడ్ నెంబర్ 01,లో మన గల్లి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు జడిగే మహేందర్ యాదవ్, భూక్యా సుమన్ నాయక్, రాసాల వెంకటేష్, సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్, తోటకూర శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొని గణనాయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్కంఠ భరితంగా,హుషారుగా సాగిన లడ్డు వేలం పాటలో 71,000 రూపాయలకు మహాగణపతి లడ్డూను నవీన్ గౌడ్ కుటుంబ సభ్యులు,కలశం 6000 రూపాయలకు కిషన్ కుటుంబం,స్వామి వారి పంచె నవీన్ గౌడ్ కుటుంబం, కాసుల హారం పాక ఆనంద్ వేలం పాటలో దక్కించు కున్నారు.వీరికి ముఖ్య అతిథులు స్వామివారి ప్రసాదాలను అందించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, కుంకుమార్చన,దీపోత్సవం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి కమిటీ సభ్యులు,కాలనీ వాసులు అత్యంత వైభవంగా వినాయక శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన గల్లీ గణేష్ అసోసియేషన్ సభ్యులు కిషన్,తిరుపతి, వెంకటేశ్వర్లు,మహేందర్, రాకేష్,పాక గణేష్,నర్సింగ్, నాగరాజు,నవీన్,ఆనంద్, సంతోష్, సతీష్,మల్లారెడ్డి, తిరుపతి,పవన్,నరేందర్, వర్షిత్,సహర్ష,రోషన్, కృష్ణ చారి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విషజ్వరంతో కల్తీ లక్ష్మయ్య మృతి

- మృతుని కుటుంబానికి రైతుబీమా చెల్లించాలి
- కొల్లాపురం మాజీ సర్పంచ్ జిల్ల యాకయ్య డిమాండ్



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 26. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని కొల్లాపురం గ్రామానికి చెందిన కల్తీ లక్ష్మయ్య అనే 45 సంవత్సరాలు గల రైతు, హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. విష జ్వరంతో వారం రోజులపాటు బాధపడుతూ, మంగళవారం రోజున మృతి చెందాడు. ఆయనకు భార్య రజిత 42 సంవత్సరాలు, కూతురు శ్రీలేఖ 20 సంవత్సరాలు, కుమారుడు శ్రీకాంత్ 17 సంవత్సరాలు గల ఇద్దరు సంతానం, భార్య ఉన్నారు. మృతి చెందిన రైతు కల్తి లక్మయ్య కుటుంబానికి ప్రభుత్వం రైతుబీమా చెల్లించాలని, కొల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ జిల్ల యాకయ్య డిమాండ్ చేశారు. తదానంతరం జిల్లా యాకయ్య మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. కల్తీ లక్మయ్య కుటుంబం తీవ్ర పేదరికంలో ఉందని, ఆసుపత్రి ఖర్చుల కోసం రెండు లక్షలు రూపాయలు వెచ్చించినా! అతని ప్రాణం దక్కలేదన్నారు. ఆర్వోఎస్ఆర్ ద్వారా వచ్చిన 2 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకుంటున్న లక్మయ్యకు రైతుబీమా వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం ఎస్ఐసీ ప్రీమియం చెల్లించక పోవడంతో క్లెయిమ్ డబ్బులు వస్తాయో? రావో? అని అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని లక్మయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జవహర్‌నగర్‌లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన మాజీ మేయర్ శాంతి, కోటేశ్ గౌడ్





**జవహర్‌నగర్, సెప్టెంబర్ 26:( ప్రజావాణి ప్రతినిధి)**జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, చాకలి ఐలమ్మ కాలనీ ధోబీఘాట్ వద్ద వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాటస్ఫూర్తి ఎనలేనివని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆమె పోరాటపటిమను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజి కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్ కుమార్ అశోక్ గుప్తా, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, పెద్ది మురళి, మూల సోమయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, పొలాస సాయికుమార్, పొలాస కిరణ్ కుమార్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, వివిధ సంఘాల కుల సంఘం ల నాయకులు, స్థానిక రాజకీయ నేతలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో సేవా కార్యక్రమం..

- పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**మంథని నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజావాణి:** చిన్నారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.
మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన తాటి విజయకుమారస్వామి (పీసీ విజయ్) కుమారుడు తాటి సాయివర్ధన్ ఐదో పుట్టినరోజు సందర్భంగా శనివారం మంథని సీఐ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఐదు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన తాటి విజయకుమారస్వామి (పీసీ విజయ్) కుమారుడు తాటి సాయివర్ధన్ ఐదో పుట్టినరోజు సందర్భంగా శనివారం మంథని సీఐ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఐదు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.ఒక్కో కుటుంబానికి బియ్యం, నూనె, పప్పు, కారం, మసాలా, చక్కెర, చపాతీ, సబ్బులు, టూత్‌పేస్ట్ తదితర వస్తువులతో కూడిన కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా సీఐ బుద్దే స్వామి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే చిన్నారికి సేవా గుణాన్ని అలవర్చడం అభినందనీయమని, తల్లిదండ్రులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చిన్నారి తండ్రి తాటి విజయకుమారస్వామి మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను కేవలం కేక్ కట్ చేయడం, సంబరాలు చేసుకోవడానికే పరిమితం చేయకుండా, పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చిన్నప్పటి నుంచే ఇతరులకు సహాయం చేసే గుణాన్ని నేర్పించాలనే ఆలోచనతో నిత్యావసర సరుకులను పంపిణీ చేశామని చెప్పారు. తన కుమారుడు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి, సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇప్పాయిపల్లిలో ఘనంగా గణనాథునికి ప్రత్యేక పూజలు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నరేందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ బొలసని భీమిరెడ్డి





**పరిగి సెప్టెంబర్ 26(ప్రజావాణి)**కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. చాకలి సావిత్రి-- బాలయ్య దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, పరిగి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) నరేందర్ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బొలసని భీమిరెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలు పరిగి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్రంపోటి మల్లేష్, రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, మాజీ సర్పంచ్ కావలి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, కుల్కచర్ల మండల గౌడ సంఘం ఉపాధ్యక్షుడు షాబాద్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, మండల రైతు సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తబలిజ రాజు, మార్కెట్ కమిటీ సభ్యుడు భరత్ రెడ్డి, నాయకులు తమ్మలి రామచంద్రయ్య, జి. ఆనంద్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గాదే రామయ్య, రఘు గౌడ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు పసుల మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వద్దే వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, నీల రాఘవేందర్, శంకర్, మధు, శివాజీ యువజన సంఘ సభ్యులు, గ్రామ మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శామీర్ పేటలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

● పాల్గొన్న మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ పై జాన్ అహమ్మద్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 26 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయెవృద్ధుల దినోత్సవం 2026 వేడుకలలో బాగంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కెపాసిటీ బిల్డింగ్ ఇన్ ఓల్డ్ ఏజ్ హోం అనే ప్రోగ్రాం, ఈ శనివారం నాడు షామీర్పేట్ MPDO ఆఫీసు ప్రాంగణం నందు గల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ ఆద్వర్యంలో ఆర్గనైస్ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ కీ కెపాసిటీ బిల్డింగ్ ఇన్ ఓల్డ్ ఏజ్ హోం అనే ప్రోగ్రాం పైన అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా డే కేర్ సెంటర్స్ సీనియర్ సిటిజన్స్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా తగిన స్టాండర్డ్స్ పాటించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రములో జిల్లా సంక్షేమ ఆధికారి శారద సూపర్ వైజేర్స్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్స్ ఐబొూ ఆఫీస్ స్టాఫ్, ఇతరులు పాల్గొన్నారు

# చేతనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీడీ డే వేడుకలు.



**కోటగిరి/ప్రజావాణి:–**నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పొతంగల్ మండలంలోని చేతనగర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలలో భాగంగా నాలుగో శనివారం ఈసీసీడీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంఎస్సీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన చిన్న పిల్లల బరువులు,ఎత్తులను తనిఖీ చేసి వారి ఎదుగుదల శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ దుర్పతి బాయి మాట్లాడుతూ. గర్భవతులు,బాలింతలు,పిల్లలు తమ దైనందిన ఆహారంలో ఆకుకూరలు,తాజా కూరగాయలను అధిక మోతాదులో తీసుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి తల్లి,పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ దుర్పతి బాయి,డీ. అనిత,గంగాసాగర్, అంకిత,అనిత,గర్భవతులు శ్రీలత, మౌనిక,సంగీత,లాలాబాయి, గంగాబాయి,ఆయమ్మ నవీన, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పర్యటన కు వచ్చిన మంత్రి పొంగులేటి కి స్వాగతం పలికిన అధికారులు, రాజకీయ నాయకులు







**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రజావాణి):** శనివారం, జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి జిల్లాకేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో జనగామ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, డప్పువాయిద్యాల నడుమ బోనాలతో ఆహ్వానించి, ఘన స్వాగతం పలికారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ గడ్డది కీలక పాత్ర - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి






**జనగామ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజావాణి):**
జిల్లా లోని బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం నిర్వహించిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయమని, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అయితే తొలి మహిళా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా ఎదిరించి పోరాడారని తెలిపారు. భూమి, హక్కులు, సమానత్వం, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలు సాగించిన పోరాటంలో ఐలమ్మ కీలక స్ఫూర్తిగా నిలిచారని, తెలంగాణ సాయుధ పోరాటంలో సుమారు 4 వేల మంది అమరులయ్యారని, 20 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి జనగామ ప్రాంతం గర్భగుడిగా నిలిచిందని, ఈ గడ్డ నుంచే పోరాట స్ఫూర్తి విస్తరించిందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మను కేవలం ఒక కులానికో, సామాజిక వర్గానికో పరిమితం చేయడం ఆమె పోరాట చరిత్రను చిన్నచూపు చూడటమేనని, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బైరాన్పల్లి, కూటికల్లు తదితర ప్రాంతాల్లో ప్రజలు నిజాం, రజాకార్ల అణచివేతను ఎదుర్కొని పోరాడారని, బైరాన్పల్లి ఘటనలో 130 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషాద చరిత్రను ఎప్పటికీ మర్చిపోవద్దని అన్నారు. 1946 నుంచి 1948 వరకు సాగిన ప్రజా పోరాటాలు తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టాలని, ఎలాంటి అణచివేత ఎదురైనా వెనుకడుగు వేయకుండా పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరించుకోవడంతో పాటు ఆమె పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

# మల్కాజ్గిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశం



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** GGH మల్కాజిగిరిలో 95–95–99 కార్యక్రమ పురోగతిని సమీక్షించిన APD TGSACS
మల్కాజిగిరి, మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా
డా. ఏ. రాజేశం, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ (APD), TGSACS మరియు స్టేట్ జాయింట్ డైరెక్టర్, ఎదీ ప్రోగ్రామ్, హైదరాబాద్, మానిటరింగ్ అండ్ అసెస్మెంట్ ఆఫ్ సర్వీసెస్ (MAS) కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (GGH), మల్కాజిగిరిని సందర్శించి సహాయక పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా 95–95–99 సూచికల పురోగతిని సమీక్షించి, హెచ్ఐవి మరియు టీబీ సంబంధిత సేవల అమలు తీరును పరిశీలించారు.

ICTC కేంద్రంలో హెచ్ఐవి సేవల సమీక్ష

ICTC కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా డా. రాజేశం గారు సంబంధిత రికార్డులు, రిజిస్టర్లు మరియు పనితీరు సూచికలను పరిశీలించారు. నెలవారీగా నిర్వహిస్తున్న హెచ్ఐవి పరీక్షలు, గుర్తించిన పాజిటివ్ కేసుల వివరాలను సమీక్షించారు. అలాగే కొత్తగా హెచ్ఐవి పాజిటివ్గా గుర్తించిన వ్యక్తులను ART సేవలకు అనుసంధానం చేసిన పరిస్థితిని పరిశీలించారు.
అదేవిధంగా HIV-TB క్రాస్ రిఫరల్ విధానాన్ని సమీక్షించారు. ICTC నుండి DMCకి, DMC నుండి ICTCకి జరుగుతున్న రిఫరల్స్, లింకేజీలు మరియు లబ్ధిదారుల ఫాలోఅప్ వివరాలను పరిశీలించారు.

CBNAAT కేంద్రం సందర్శన

అనంతరం డా. రాజేశం గారు CBNAAT కేంద్రాన్ని సందర్శించి TBకు సంబంధించిన రిజిస్టర్లు మరియు రికార్డులను పరిశీలించారు. HIV-TB సహవ్యాధి ఉన్న కేసుల చికిత్స, ఫాలోఅప్ మరియు చికిత్స స్థితిని సమీక్షించారు. అలాగే అర్హత కలిగిన PLHIVలకు నిర్వహిస్తున్న వైరల్ లోడ్ పరీక్షలు మరియు వైరల్ లోడ్ సప్రెషన్ పరిస్థితిని కూడా పరిశీలించారు.

బ్లడ్ బ్యాంక్ సేవల పరిశీలన

తదుపరి ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ను సందర్శించిన డా. రాజేశం గారు వాలంటరీ బ్లడ్ డొనేషన్ (VBD) సేకరణ మరియు రక్త పరీక్షల వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా HIV స్క్రీనింగ్కు సంబంధించిన వివరాలను సమీక్షించారు. రక్త పరీక్షల్లో ఎ×ఎ పాజిటివ్గా గుర్తించిన వ్యక్తుల లింకేజీ, చికిత్స మరియు ఫాలోఅప్ స్థితి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

95–95–99 లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి

సమీక్ష అనంతరం డా. రాజేశం 95–95–99 లక్ష్యాల సాధనకు సంబంధించి సిబ్బందికి పలు సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా ఇప్పటికే 1వ 95 మరియు 3వ 95 లక్ష్యాలను సాధించిందని, ప్రస్తుతం ప్రధానంగా 2వ 95 లక్ష్యంలో ఉన్న అంతరాన్ని తగ్గించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గుర్తించబడిన PLHIVలను ART చికిత్సకు అనుసంధానం చేసి, చికిత్స కొనసాగుతున్నట్లు నిర్ధారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ క్రమంలో మేడ్చల్––మల్కాజిగిరి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు మరియు ప్రైవేట్ ఆరోగ్య సంస్థలను జిల్లా బృందం సందర్శించి, అక్కడ ART చికిత్స పొందుతున్న PLHIV వివరాలను సేకరించి, అవసరమైన వారిని సంబంధిత కార్యక్రమ సేవలకు అనుసంధానం చేయడంతో పాటు చికిత్స కొనసాగింపు మరియు ఫాలోఅప్ను బలోపేతం చేయాలని సూచించారు.
ఖచ్చితమైన డాక్యుమెంటేషన్, సమయానుకూల రిఫరల్స్, ఆసుపత్రుల మధ్య సమన్వయం మరియు నిరంతర ఫాలోఅప్ ద్వారా ప్రతి అర్హత కలిగిన వ్యక్తికి అవసరమైన HIV మరియు ఎదీ సేవలు అందేలా చూడాలని డా. రాజేశం సిబ్బందికి సూచించారు. ఎఈ సహాయక పర్యవేక్షణ కార్యక్రమంలో బాబు రావు, సంయోజక్ డా. వై. శ్రీదేవి, ప్రోగ్రామ్ ఆఫీసర్, చీఖ్రూ డా. రాధ, మెడికల్ సూపరింటెండెంట్; డా. మాధురి, RMO డా. పి. వినోద్, PRO సంజీవ్, CPM, DISHA రమేష్, ICTC కౌన్సిలర్; కల్పన, SSK మేనేజర్ మరియు TB కార్యక్రమ సిబ్బంది పాల్గొన్నారు. పర్యవేక్షణ సందర్భంగా గుర్తించిన కార్యక్రమ పరమైన అంశాలు మరియు అంతరాలపై సమీక్ష నిర్వహించి, HIV-TB సేవలను మరింత బలోపేతం చేసి, జిల్లాలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సూచనలు మరియు మార్గదర్శకాలను TGSACS అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఏ. రాజేశం అందించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శం

● రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు -- ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్బండ్పై ఏర్పాటు చేయాలని డిమాండ్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 26:** తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్నగర్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప వీరవనిత అని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మహిళల్లో నూతన చైతన్యాన్ని తీసుకురావడంలో ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎంతో కీలకమైందని పేర్కొన్నారు.
సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఐలమ్మ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ, ఆమె సేవలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

ట్యాంక్బండ్పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చాకలి ఐలమ్మ సేవలను గుర్తించి హైదరాబాద్లోని ట్యాంక్బండ్పై తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రజక సంఘం నాయకులు కోరారు. అలాగే 50 సంవత్సరాలు దాటిన రజకులకు చేయూత పింఛన్ అందించాలని, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. రజకుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలవాలని నాయకులు కోరారు. రజక వృత్తిపై ఆధారపడుతున్న కుటుంబాలకు అవసరమైన సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్, తిర్రి శ్రీలత రాజేందర్, మంథిని నర్సింగ్, చాకలి ఐలమ్మ సేవా సంస్థ నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, బొడ్డుపల్లి అశోక్, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, ముత్తునూరి మల్లికార్జున్, బొడ్డుపల్లి లక్ష్మణ్, నక్క సంతోష్, మధునయ్య, రాజయ్య, రాచమల్ల అంజయ్య, బొడ్డుపల్లి మోహన్, బొడ్డుపల్లి సంపత్, ముత్తారం సర్పంచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనూరు PACS డైరెక్టర్గా ఉప్పుల గంగయ్య ఎన్నిక

● ఘనంగా సన్మానించిన సామాజిక నేత దొబ్బల సమూయేలు



**కోనరావుపేట : ప్రజావాణి సెప్టెంబర్ 26** కొనరవుపేట మండలం, సుద్దాల: కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) డైరెక్టర్గా సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల గంగయ్య ఎన్నికైన సందర్భంగా సుద్దాల గ్రామంలో అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వ్యక్తి ాూజా డైరెక్టర్గా ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గంగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా కోనరావుపేట మండలం సామాజిక నేత దొబ్బల సమూయేలు మరియు సుద్దాల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రామోజీ సాయి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర రమేష్ ఆధ్వర్యంలో ఉప్పుల గంగయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కొలనూరుPACS డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన గంగయ్య రైతులకు అందుబాటులో ఉంటూ, రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు ఎంతో ముఖ్యమైనవని, వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సంబంధిత అంశాల్లో రైతులకు సహకారం అందించడంలో PACSలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల గంగయ్య డైరెక్టర్గా ఎన్నిక కావడం గ్రామానికి గర్వకారణమని, ఆయన తన పదవికి న్యాయం చేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఉప్పుల గంగయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకంతో డైరెక్టర్గా ఎన్నికైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన బాధ్యతను ప్రజల, ముఖ్యంగా రైతుల ప్రయోజనాల కోసం వినియోగిస్తానని తెలిపారు. PACS పరిధిలోని రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బుర్ర రమేష్, నాయకులు ఉప్పుల అంజయ్య, కచ్చకాయల మహేష్, అలువాల రవి, బాలయ్య, రవి, రాజు, నర్సయ్య, నాగరాజు, శంకరయ్య తదితరులు పాల్గొని పాల్గొన్నారు.....

# డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రవి రాథోడ్







**కొత్తగూడ మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 26. (మన సమగ్ర ప్రజావాణి):–** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో సిరబోయిన విక్రాంత్, తండ్రి శ్రీధర్ కు తేది:21-09-2026 న డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారణ అయిన నేపథ్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ శనివారం బాధితుని నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్ అలాగే వైద్య సిబ్బంది తో కలిసి, బాధితుని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా పెరుగుదలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. అలాగే ఇంటిలో అలాగే పరిసర ప్రాంతాల్లో దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో కూడా దోమల నివారణ మందును స్ప్రే చేయించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా అలాగే సామూహికంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వరం ఉన్నవారిని గుర్తించి అవసరమైన పరీక్షలు అలాగే వైద్య సేవలు అందించాలని, మండల వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తేజ్ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు డెంగ్యూ, మలేరియా అలాగే ఇతర సీజనల్ జ్వరాల నివారణలో భాగంగా, తమ పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, జ్వర బాధితులను గుర్తించి, అవసరమైన పరీక్షలు అలాగే చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో అలాగే చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి, వైద్య సిబ్బంది మరియు ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డికి వినతిపత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్





**జవహర్ నగర్, సెప్టెంబర్ 26 ( ప్రజావాణి ప్రతినిధి)** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, ఘట్కేసర్ సర్కిల్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ శనివారం మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.
బోడుప్పల్, ఘట్కేసర్ సర్కిళ్ల పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పార్కులు, పారిశుధ్యం, ఓపెన్ జిమ్‌లు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేయాలని ఆయన కమిషనర్‌ను కోరారు.
ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు కేటాయించాలని వజ్రేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎదులాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామల అమర్, మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్, మాజీ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్, విశ్వనాథం, ఉదయ్ కుమార్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైనే 'ఓపెన్ వైన్స్': జిఓలను బొందపెట్టిన ఎక్సైజ్ దందా!

- పర్మిట్ రూములు లేకపోవడంతో ప్రధాన రహదారులే 'ఓపెన్ బార్లు'!
- ప్రభుత్వ జిఓ నిబంధనలు గాలికి... రోడ్లపైనే మద్యం బాటిళ్లతో 'మందు'బాబుల రచ్చ!
- బయటకు రా వాలంటేనే వణుకుతున్న గిరిజనులు, మహిళలు!
- కళ్లున్నా చూడలేని స్థితిలో ఆబ్కారీ అధికారులు... మామూళ్ల మత్తే కారణమా?




**వాజేడు, సెప్టెంబర్ 26 (ప్రజావాణి):** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎక్సైజ్ జిఓ నిబంధనలకు వాజేడు మండలంలో అడుగడుగునా తూట్లు పొడుస్తున్నారు. వైన్స్ షాపు నిర్వాహకులు నిబంధనల ప్రకారం వినియోగదారులు కూర్చుని తాగడానికి వీలుగా 'పర్మిట్ రూమ్' ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇక్కడ ఆ ఊసే లేదు. దాని పర్యవసానంగా వైన్స్ పరిసరాలు, ప్రధాన రహదారులు, ప్రభుత్వ స్థలాలన్నీ బహిరంగంగా 'ఓపెన్ వైన్స్'గా మారిపోతున్నాయి.
రోడ్లపైనే తాగుడు... భయంతో బాటసారులు:
పర్మిట్ రూమ్ సదుపాయం లేకపోవడంతో షాపుల్లో మద్యం కొనుగోలు చేసిన మందుబాబులు రహదారుల పక్కనే ద్విచక్ర వాహనాలపై, కల్వర్టులపై, దుకాణాల అరుగులపై కూర్చుని బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. సాయంత్రం వేళల్లో ఈ రహదారులు దాటాలంటే మహిళలు, పాఠశాల విద్యార్థినులు, గిరిజనులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మద్యం మత్తులో ఆకతాయిల అసభ్యకర వ్యాఖ్యలు, గొడవలతో ఆ ప్రాంతమంతా అశాంతి నెలకొంటోంది.
జిఓ నిబంధనలు ఏం చెప్తున్నాయి?:
ఎక్సైజ్ చట్టం మరియు జిఓ ప్రకారం పర్మిట్ రూమ్ లేకుండా మద్యం అమ్మకాలు జరిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడానికి అవకాశమిచ్చినా సదరు వైన్స్ షాపు లైసెన్స్‌ను రద్దు చేసే అధికారం అధికారులకు ఉంది. కానీ వాజేడులో కళ్లముందే రోడ్లు 'ఓపెన్ బార్లు'గా మారుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం తనిఖీలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల మత్తులో జోగుతూ నిబంధనల ఉల్లంఘనను అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
వెంటనే సీజ్ చేయాలి: ప్రభుత్వ జిఓను తుంగలో తొక్కి, పర్మిట్ రూమ్‌లు లేకుండా రోడ్లపైనే 'ఓపెన్ వైన్స్' సంస్కృతిని ప్రోత్సహిస్తున్న షాపులపై జిల్లా ఎక్సైజ్ అధికారులు, కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాసంఘాలు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

# హెచ్ఐవీ అపోహల సుడిగుండాలను దాటి.. స్వచ్ఛందంగా పరీక్షలకు ముందడుగు

- గ్రామీణ చైతన్యానికి గురిజాల!
- మొబైల్ ఐసీటీసీ ప్రత్యేక శిబిరంలో 80 మంది గ్రామీణుల భాగస్వామ్యం
- మారుమూల పల్లెల్లో మారుతున్న ఆలోచనా దృక్పథం.. వైద్యుల ప్రశంసలు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 26 ప్రజావాణి** సామాజిక భయాలు, అనవసర అపోహలు, ముసుగుకప్పిన మానసిక సంకోచాలు.. ఇవన్నీ ఒకప్పుడు హెచ్ఐవీ పరీక్షల పేరు వింటేనే పల్లె జనాలను భయపెట్టే అంశాలు! కానీ, అవేమీ తమ ఆరోగ్య చైతన్యాన్ని అడ్డుకోలేవని నిరూపించారు చెన్నారావుపేట మండలంలోని గురిజాల గ్రామస్థులు. ప్రాణాంతక వైరస్‌లపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముందస్తు నిర్ధారణే సరైన మార్గమని చాటుతూ ఆదర్శంగా నిలిచారు. శనివారం గురిజాల గ్రామంలో మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో వైద్యురాలు డాక్టర్ సరోజ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరం ప్రారంభంలో గ్రామీణుల్లో ఉన్న భయాలను పోగొట్టేలా అవగాహన సదస్సు సాగింది. సమాజంలో మారుతున్న జీవనశైలి, ప్రబలుతున్న రకరకాల వైరస్‌లు, వివిధ ఆరోగ్య సమస్యల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు నివారణ చర్యలపై డాక్టర్ సరోజ బృందం సుదీర్ఘంగా వివరించింది. ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఎలాంటి ఆరోగ్య నష్టం జరగదని ధీమా ఇచ్చారు. ?సదస్సు ఇచ్చిన ధైర్యంతో, గ్రామీణులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షల విభాగాన్ని ఆశ్రయించారు. ఎలాంటి సందేహాలు లేకుండా సుమారు 80 మంది గ్రామస్థులు పరీక్షలు చేయించుకోవడం ఈ శిబిరం సాధించిన అతిపెద్ద విజయం. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చైతన్యం వెల్లివిరియడం అభినందనీయమని, గురిజాల పల్లె ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిందని వైద్య వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. ?సమిష్టి కృషితో సాధించిన విజయం ?ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తూ శిబిరాన్ని విజయవంతం చేసిన మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ కుమారస్వామి, లింక్ వర్కర్ మంజుల సుభాషిణి, స్థానిక స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను నిర్వాహకులు ప్రత్యేకంగా కొనియాడారు. చొరవ చూపి పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ, వైద్యాధికారులకు, సహకరించిన గ్రామ పెద్దలకు నిర్వాహక బృందం కృతజ్ఞతలు తెలిపింది.

# ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ తన రాజకీయ ఎదుగుదలపై కుట్రలు

- తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకు కొందరు కావాలనే తప్పుడు ప్రచారం
- తప్పుడు ప్రచారాలపై ఫైర్ చట్టపరంగా ఎదుర్కొంటానని హెచ్చరిక








**జమ్మికుంట సెప్టెంబర్ 26 (ప్రజావాణి)** తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకు కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఇమ్రాన్ ఆరోపించారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులు పెట్టిస్తూ తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయనమండి పడ్డారు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి కి తను అండగా ఉన్నారనే కారణంతోనే కొందరు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇమ్రాన్ ఆరోపించారు వెంకటస్వామి దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాగా తాను మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని పేర్కొన్న ఆయనసామాజిక వర్గాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీలో కలిసి పనిచేయడాన్ని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని తాను కలవడాన్ని సైతం కొందరు కావాలనే వివాదా స్పదంగా చిత్రీకరిస్తున్నారని ఇమ్రాన్ ఆరోపిం చారు పార్టీ కార్యక్రమాల్లో భాగంగానే తాను నాయకులను కలుస్తున్నానని ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని స్పష్టం చేశారు కాంగ్రెస్‌లో అగ్రవర్ణాలకు చెందిన కొందరు నాయకులు మా ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారు ఒక వర్గానికి చెందిన నాయకుడిని మరో వర్గానికి చెందిన నాయకుడు కలవడాన్ని కూడా తప్పుగా చిత్రీకరించడం వారికుట్రలో భాగమే అని ఇమ్రాన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తనపై జరుగుతున్న ప్రచారాల వెనుక రాజకీయంగా ప్రత్యర్థి వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కొన్ని మీడియా సోషల్ మీడియా వేదికలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులే వెనుకఉండి తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని పేర్కొన్నారు తనపై తప్పుడు ఆరోపణలు అసత్య పోస్టులు చేసిన వారిపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఇమ్రాన్ తెలిపారు తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారంకొనసాగిస్తే చట్టపరంగా ఎదుర్కొంటానని హెచ్చరించారు పార్టీ కోసం పనిచేస్తున్న నాపై కుట్రలు చేయడం మానుకోవాలి తప్పుడు ప్రచారాలతో భయపెట్టలేరు అని అసత్య ప్రచారాలు చేసే వారినీ వదిలే ప్రసక్తి లేదు అని ఇమ్రాన్ స్పష్టం చేశారు

# జిల్లెల్లలో వైద్య శిబిరం.. 106 మందికి వైద్య పరీక్షలు!

- 26 మందికి డెంగ్యూ రాపిడ్ టెస్టులు.. ఎవరికీ పాజిటివ్ లేదు



**తంగళ్లపల్లి, సెప్టెంబర్ 26, ప్రజావాణి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసు నిర్ధారణ కావడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో శనివారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ చంద్రిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 106 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 26 మందికి రాపిడ్ టెస్టులు నిర్వహించగా, ఎవరికీ డెంగ్యూ పాజిటివ్ రాలేదని వైద్యాధికారి తెలిపారు. మరో ఎనిమిది మందికి వైరల్ ఫీవర్ ఉన్నట్లు గుర్తించి తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రిక రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్ల ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిల్వ నీటిలో దోమల లార్వా వృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 ప్రజావాణి :** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కురవి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి

- చాకలి ఐలమ్మ జయంతిలో దేవరం మల్లేష్



**చిలుకూరు సెప్టెంబర్ 26(ప్రజావాణి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతిని భారత మహిళా సమైక్య ఆధ్వర్యంలో బేతవోలు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా కార్యదర్శి దేవరం మల్లేష్ మాట్లాడుతూ భూస్వామ్య, దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. కష్టపడి పండించిన పంటపై కప్పం చెల్లించాలన్న భూస్వాముల ఒత్తిడిని ఎదిరించి ప్రజలను చైతన్యపరిచారని పేర్కొన్నారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు మాదాసు మేరీ, కార్యదర్శి రెమిడాల జయసుధ, జెర్రిపోతులగూడెం సర్పంచ్ గుగులోతు లలిత, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేవిడియాల రాజు, రామ్‌శెట్టి కోటయ్య, తాళ్లూరి వెంకటయ్య, వినోద్, పెద్దమల్లయ్య, విజయలక్ష్మి, తాళ్లూరి కోటమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్లతో నిర్మించిన నంచర్ల--చౌదర్పల్లి బీటీ రోడ్డు ప్రారంభించిన

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26:** మహమ్మదాబాద్ మండలం నంచర్ల-చౌదర్పల్లి గ్రామాల మధ్య రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణంతో గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ని ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణంతో నంచర్ల-చౌదర్పల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన

- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26:** శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బీసీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, విద్యా శాఖ ఆదికారి అబ్దుల్ ఘని, డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, సెప్టెంబర్ 27, 2026
మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ
15

# ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పనే లక్ష్యం

● గ్రామీణాభివృద్ధి,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 (ప్రజావాణి)**గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తాళ్లపల్లి సర్పంచ్ రచన వెంకటరామిరెడ్డి అన్నారు. ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో రిసోర్స్ మ్యాప్ రూపొందించి గ్రామంలోని వాస్తవ అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రచన వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి,గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఎలుక రామస్వామి, టీపీ పుష్పలత, కార్యదర్శి తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు పల్లె మధు, రాజమౌళి, రాజేందర్, వడ్డిక లత, రాజమణి, వీవో అధ్యక్షురాలు శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవ పోస్టర్ ఆవిష్కరణ





**చిలుకూరు సెప్టెంబర్ 26( ప్రజావాణి):** ఎస్టీయూ 80 వసంతాల వైభవోత్సవాల పోస్టర్‌ను చిలుకూరు మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురగాని లింగయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 27న హైదరాబాద్‌లో నిర్వహించే వైభవోత్సవాలకు మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.స్వాతంత్ర్యానికి పూర్వమే ఉపాధ్యాయుల హక్కుల కోసం ఏర్పడిన సంఘం ఎస్టీయూ అని, సంఘం చేపట్టిన ఉద్యమాల ఫలితంగా ఉపాధ్యాయులకు అనేక జీవోలు, పీఆర్సీలు, డీఏలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండు ఆదినారాయణ, బాలబోయిన పవన్, ఎలగొండ శ్రీనివాస్, మాదా సామ్సన్, శ్యామ్‌సుందర్, గురువారెడ్డి, అనంత రామారావు, కొండ రామాంజనేయులు, రామ్‌శెట్టి, రామ నరసయ్య, కంపసాటి కృష్ణ, దొంగరి శ్రీను, కొండ ధనమూర్తి, దొంగరి వీరబాబు, డీవీఎల్ ప్రసాద్, కొండ వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## బచ్చలి పాండు ని ఆకస్మిక మరణం జ్ఞానమాల కార్యక్రమనీకి తీరని లోటు: నిత్య జ్ఞానమాల నిర్వహణ సభ్యులు




**కూకట్ పల్లి న్యూస్ 26సెప్టెంబర్ 2026(ప్రజావాణి దినపత్రిక )**కూకట్ పల్లి డివిజన్ కి చెందిన జ్ఞానమాల సలహాదారులు బచ్చలి పాండు కొద్దిరోజులుగా ఆరోగ్యం సహకరించక ఇంట్లోనే ఉంటు చికిత్స తీసుకుంటూ శనివారం మధ్యాహ్నం కన్నుమూశారు ఈ సందర్భంగా జ్ఞానమాల నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ మరి కొద్దీ రోజుల్లోనే నిత్య జ్ఞానమాల కార్యక్రమం దశాబ్ది ఉత్సవని జరుపుకుంటున్న వేళ మీరు మా నుండి దూరం కావడం చాలా బాధాకరమని, బస్తికి, అంబేద్కర్ సంఘానికి మరియు నిరంతర నిత్య జ్ఞానమాల కార్యక్రమనీకి మీరు అందించిన సేవలు మరువలేనివి, మర్చిపోలేనివి, మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అలాగే మీ కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యని ఇవ్వాలని జై భీమ్ లతో పాండు పార్థివదేహానికి దమ్మ నివాళులు అర్పించారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

● రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ పుట్టపాక అంజయ్య



**చిలుకూరు సెప్టెంబర్ 26 (ప్రజావాణి):** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ పుట్టపాక అంజయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, ఉపాధ్యక్షుడు సిరాపురపు శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా నాయకులు షేక్ సాయిబెల్లి, డాక్టర్ గంగాధర్, ఆంజనేయులు, హుస్సేన్, ముత్తారెడ్డి, వెంకటి, సోమయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు

# శోకసంద్రంలో ఉన్న గౌడ కుటుంబాలకు మోకుదెబ్బ ఓదార్పు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 26 ప్రజావాణి** కష్టకాలంలో ఉన్న గౌడ కుటుంబాలకు గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంఘం నాయకులు మోకుదెబ్బ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల నర్సంపేట డివిజన్ పరిధిలో మృతి చెందిన గౌడ కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన నర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్ మాతృమూర్తి కీ.శే. నర్సమ్మ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.శోకసంద్రంలో ఉన్న ఐలుమల్లు గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్‌లను ఓదార్చి ధైర్యం చెప్పారు.?అలాగే, వరంగల్ కీర్తినగర్‌లో అనారోగ్యంతో అకాల మరణం పొందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్, మోకుదెబ్బ వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, ధోనికెలా సారంగపాణి గౌడ్, మాచర్ల కొమ్మలు గౌడ్,గోడిశాల మల్లయ్య గౌడ్, గిరగాని రవీందర్ గౌడ్, వేముల మొగిలి గౌడ్, గిరాగాని శ్యామ్ గౌడ్, నాగేల్లి రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధనగిరిలో రైతు కృషి విజ్ఞాన కేంద్రానికి భూమి కేటాయించండి - మంత్రికి వినతి



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన, విస్తరణ మధ్య తెలంగాణ సలహా మండలి సభ్యుడు మంతపురి యాదగిరి శనివారం వినతి పత్రం అందజేశారు.

జనగామ జిల్లాలో తెలంగాణ రైతు కృషి విజ్ఞాన కేంద్రం (ు=ఎఖ) కొరకు రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. అట్టి భూమి కేటాయింపునకు సంబంధించి జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆగస్టు 20న సీసీఎల్ఏకు లేఖ రాశారని, ఆ 30 ఎకరాల ప్రభుత్వ భూమిని వ్యవసాయ యూనివర్సిటీకి అప్పగించి, చదును చేయుటకు నిధులు కేటాయించి కేంద్రాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

మధ్య మండలి పరిధిలోని వరంగల్, ఖమ్మం, మెదక్ జిల్లాలలో ప్రతి జిల్లాలో TRVK ఏర్పాటు నిమిత్తం మెదక్, హనుమకొండ, జనగామ, ములుగు, భూపాలపల్లి ఈ ఐదు జిల్లాలలో సుమారు 30 నుండి 50 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జనగామ జిల్లాలో ు=ఎఖ ప్రారంభించుట కొరకు గోవర్ధనగిరి గ్రామంలో 30 ఎకరాల ప్రభుత్వ భూమిని యూనివర్సిటీ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు గుర్తించి, ఆ భూమి కేటాయింపు కొరకు సీసీఎల్ఏకు లేఖలు రాయడం జరిగిందన్నారు.

అక్టోబర్ మొదటి వారంలో భీమదేవరపల్లి గ్రామంలో 35 ఎకరాల భూమిని కేటాయించి కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని, తదుపరి జనగామ జిల్లాలో కూడా ప్రారంభించాలని కోరారు. అలాగే మిగిలిన మెదక్, ములుగు, భూపాలపల్లి జిల్లాలలో కూడా ప్రభుత్వ భూమిని ఇప్పించి, ఆ జిల్లాలలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ు=ఎఖలను మంజూరు చేయించి వాటికి నిధులు కేటాయించి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

జనగామ జిల్లాలోని రైతులకు మంచి, మేలైన విత్తనాలు, పైరులకు అవసరమైన సూచనలు అందించుటకు యూనివర్సిటీ యంత్రాంగానికి నిధులు విడుదల చేయుటకు ఎమ్మెల్యే, ఎంపీ మరియు కలెక్టర్ సహాయ సహకారాలతో నిధులు మంజూరు చేయించాలని కోరారు.నారాయణరావుపేట, పెద్దపల్లి జిల్లాలలో ఆ జిల్లా కలెక్టర్ల నిధుల నుంచి సుమారు 30 లక్షల చొప్పున రెండు జిల్లాలకు 60 లక్షల రూపాయలు కేటాయించిన ఆ జిల్లా కలెక్టర్లకు మధ్య మండలి రైతుల ప్రతినిధిగా, రైతుల తరపున కృతజ్ఞతలు, అభివందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుడి శోభాయాత్ర

● గ్రామస్తులతో కలిసి గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్

● పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 26 భైంసా:--** నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్పాడ్ గ్రామంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి భక్తులు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన నిమజ్జన శోభాయాత్రలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పుచప్పుళ్లు, భక్తుల గణేష్ నామస్మరణలు, జై గణేశ్ నినాదాల మధ్య శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. యువకులు, మహిళలు, చిన్నారులు భక్తి పారవశ్యంతో వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా పండుగను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పండుగల నిర్వహణలో గ్రామస్తుల సహకారం, ఐకమత్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో గణేష్ మండలి నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శోభాయాత్ర ఏర్పాట్లను సమన్వయం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగ లక్ష్మీ – వినోద్ ఉప సర్పంచ్ బొప్పారం సాయ రెడ్డి ,మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, పెద్ద రామ్‌కుమార్, విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ నాయకులు, గణేష్ మండలి నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ పెద్దపల్లి జిల్లా శాఖకు నూతన కార్యవర్గం

● చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వరరావు.. వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లు



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 26** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖకు నూతన కార్యవర్గం ఎన్నికైంది. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో వివిధ హోదాలకు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి ముస్త్యాల రాజశేఖర్ ప్రకటించారు.నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పంపాటి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కావేటి రాజగోపాల్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు.జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఉప్పు రాజ్‌కుమార్, గంట్ల రామచంద్రరెడ్డి, మహమ్మద్ అబ్దుల్ మోయిద్, మెడగోని వెంకటేష్, అల్వారి సంపత్‌రావు, వేల్పుల రమేష్, గూళ్ల అంజన్‌కుమార్, దుడం వెంకట సాంబమూర్తి ఎన్నికయ్యారు.

నూతనంగా ఏర్పడిన కార్యవర్గం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనుంది. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడం, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడం, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వంటి అంశాల్లో నూతన కమిటీ కీలకంగా వ్యవహరించనుంది ఎన్నికల కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం నూతన కార్యవర్గం, మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవీకాలం ఎన్నిక జరిగిన తేదీ నుంచి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ మేరకు ప్రస్తుత కమిటీ పదవీకాలం 2029 అక్టోబర్ 5వ తేదీతో ముగియనుంది.ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి, సీఈఓకు సమాచారం నిమిత్తం పంపించినట్లు ఎన్నికల కార్యాలయం వెల్లడించింది.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

● ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి. సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 26:-**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ జీవితం, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని నిర్మల్ జిల్లా భైంసా మండలం వానల్పాడ్ గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్ అన్నారు. ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం వానల్పాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి -- వినోద్, ఉపసర్పంచ్ బొప్పారం సాయిరెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, నాటి సమాజంలో రజాకారులు, దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడి చరిత్రలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలన, అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ అన్యాయానికి ఎదురు నిలిచిన ఐలమ్మ ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తాయని అన్నారు. మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వం, సామాజిక న్యాయం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, పెద్ద రామ్‌కుమార్, రజక సంఘం నాయకులు, నాయకులు రజక సంఘము నాయకులు రాజు, భూమన్న, నవీన్, భూమేష్,సభ్యులు, యువకులు, గ్రామస్థాయి నాయకులు, సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజనాల బండలో ఘనంగా రామకోటి



**మన ప్రజావాణి చౌడేపల్లి**పౌర్ణమి సందర్భంగా అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని రాజనాల బండ ఆంజనేయస్వామి ఆలయంలో రామకోటి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్థానిక దాతల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.శనివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమైన రామకోటి కార్యక్రమం ఆదివారం ఉదయం 5 గంటల వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగనుంది. కొలతూరు ఓబుల్‌రెడ్డి భక్త ఆంజనేయస్వామి బృందం ఆధ్వర్యంలో భక్తులు రామనామ స్మరణ చేశారు. రామనామ జపంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.కార్యక్రమానికి మైక్‌సెట్ రమణ ఆధ్వర్యంలో ధ్వని ఏర్పాట్లు చేశారు. పలువురు స్థానిక దాతలు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. భవాని అమ్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించారు.పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఇతర భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. రామకోటి కార్యక్రమంలో భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేయడంతో పాటు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# మెదక్ పర్యాటక ప్రగతికి ప్రతిష్టాత్మక పురస్కారం

- కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు 'ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు'
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క చేతుల మీదుగా ఘన సత్కారం






**మెదక్ జిల్లా బ్యూరో ప్రజా వాణి సెప్టెంబర్ 26:**
మెదక్ పర్యాటక ప్రగతికి ప్రతిష్ఠాత్మక కిరీటం
కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు 'ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు'.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఘన సత్కారం
హైలైట్ సబ్‌హెడ్‌లైన్:
చారిత్రక కట్టడాల సంరక్షణ.. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి.. సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనకు గుర్తింపు
మరో పదునైన ఎంపిక:
మెదక్ టూరిజానికి కలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలకు ఘన గౌరవం 'ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు'తో సత్కారం.. భట్టి విక్రమార్క చేతుల మీదుగా పురస్కారం స్వీకరణ
మెదక్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేసిన విశేష కృషికి అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ప్రతిష్టాత్మక 'ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు' లభించింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా కలెక్టర్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.
జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, చారిత్రక కట్టడాల సంరక్షణ, పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తీసుకున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.అవార్డు అందుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు వెనుక జిల్లా పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది, మీడియా, ప్రజల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ పురస్కారం తమపై బాధ్యతను మరింత పెంచిందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పర్యాటక రంగ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# నేడు మోదీ సంకల్ప్ అభియాన్ విద్యార్థులకు వ్యాసరచన పోటీ

- భారతీయ జనతా పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 26. మన సమగ్ర ప్రజావాణి**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం లోని అరవింద హైస్కూల్‌లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో "సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన దేశ అభివృద్ధి తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జిగా పొదిల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్ హాజరై విద్యార్థులను అభినందించి, దేశ అభివృద్ధి సుపరిపాలన పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పింగిలి శ్రీనివాస్, జిల్లా ఉపధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ , జిల్లా నాయకులు మోతిలాల్, పడాల నాగరాజు, గుండాల వీరన్న, సాయి, దేసు సురేష్, ఉపాధ్యాయులు నల్లతీల మహిపాల్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళ్లకల్ శివారులో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గోదాంపై సంయుక్త దాడులు -- 296 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

- శ్రీ పి. నిత్యానందం, జిల్లా సివిల్ సప్లై అధికారి, మెదక



**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 26** జిల్లా సివిల్ సప్లై అధికారి ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా కాళ్లకల్ గ్రామ శివారులోని ఒక గోదాంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లను రీఫిల్లింగ్ చేస్తున్నట్లు అందిన సమాచారంతో సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ శ్రీ నర్సిములు మరియు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో సివిల్ సప్లై సిబ్బంది, పోలీసు సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన మొత్తం 296 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అనధికారికంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం, సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని జిల్లా సివిల్ సప్లై అధికారి తెలిపారు.ఇలాంటి అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, సిలిండర్ల అక్రమ నిల్వ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారి హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినా లేదా సమాచారం అందినా వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి అక్రమ కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి కోరారు.

# అమ్మకు అక్షరమాల

- ములుగు జిల్లాలో 3,597 మందికి అక్షరాస్యత పరీక్ష.
- 171 గ్రామ పంచాయతీలు, 20 పట్టణ వార్డుల్లో పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' ద్వారా ములుగు జిల్లాలోని 171 గ్రామ పంచాయతీలు, 20 పట్టణ వార్డుల పరిధిలో గుర్తించిన 3,597 మందికి ఆదివారం (27.9.2026) న మూల అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన మదింపు పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.
15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జాతీయ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉల్లాస్ విద్యా కేంద్రాల్లో 100 రోజులపాటు చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలపై శిక్షణ పొందిన అభ్యర్థులు 150 మార్కులకు పరీక్ష రాయనున్నట్లు వివరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జాతీయ సార్వత్రిక విద్యాపీఠం నుంచి అక్షరాస్యత ధ్రువపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అభ్యర్థుల కోసం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో, ములుగు పట్టణ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు అభ్యర్థుల సౌకర్యాన్ని బట్టి రెండు గంటలపాటు పరీక్ష రాసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.
మండలాల వారీగా ఏటూరునాగారంలో 435 మంది, గోవిందరావుపేటలో 223 మంది, కన్నాయిగూడెంలో 220 మంది, మంగపేటలో 421 మంది, ములుగు మండలంలో 115 మంది, ములుగు పట్టణ పరిధిలో 120 మంది, తాడ్వాయిలో 23 మంది, వెంకటాపూర్‌లో 325 మంది, వెంకటాపురంలో 719 మంది, వాజేడులో 996 మంది చొప్పున మొత్తం 3,597 మంది పరీక్ష రాయనున్నట్లు వివరించారు.అక్షరజ్ఞానం వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు రోజువారీ జీవితంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలు నేర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లావాదేవీలు, ఆరోగ్య సూచనలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని నిరక్షరాస్యులు సద్వినియోగం చేసుకొని పరీక్షకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించి అక్షరాస్యులుగా సమాజంలో గౌరవం, గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. అభ్యర్థుల కుటుంబ సభ్యులు వారిని ప్రోత్సహించి పరీక్ష కేంద్రాలకు పంపించాలని కోరారు.పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, కూర్చునే సదుపాయం వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గుర్తించిన అభ్యర్థులందరూ పరీక్షకు హాజరయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా శాఖల సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- ఘనంగా సత్కరించిన పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ



**పరిగి సెప్టెంబర్ 26(ప్రజావాణి)** విద్యా రంగానికి విశేష సేవలందిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ టీఎస్ కుల్కచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ ప్రతినిధులు వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు:
శ్రీ కావలి శ్రీశైలం -- స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు), కుల్కచర్ల శ్రీ విస్లావత్ తులసి నాయక్ -- స్కూల్ అసిస్టెంట్ (గణితం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాల్వీడ్ శ్రీ కొండ ఎల్లయ్య -- స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ముజాహిద్‌పూర్ శ్రీ భక్తవత్సల్ -- స్కూల్ అసిస్టెంట్ (హిందీ), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు), కుల్కచర్ల ఎం ఆంజనేయులు -- స్కూల్ అసిస్టెంట్ (భౌతికశాస్త్రం), ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పుట్టపహాడ్ ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు మాట్లాడుతూ, నిరంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం మండలానికే గర్వకారణమని కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి దస్తయ్య, గౌరవ అధ్యక్షుడు డి వెంకటయ్య,పెంటయ్య,బస్వరాజు,ఆనంద్, రాఘవేందర్ రెడ్డి, శేఖర్,మండల పీఆర్‌టీయూ పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో ఇందిరమ్మ మైనారిటీ పథకం అమలులో అధికారుల ఏకపక్ష వైఖరి

- నిబంధనలకు నీళ్ళు సిఫారసులకే పెద్దపీట వేసిన అధికారుల తీరుపై మైనార్టీల ఆగ్రహం.
- సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండానే లబ్ధిదారుల ఎంపిక చేసిన అధికారుల తీరుపై విమర్శలు.
- ఇందిరమ్మ మైనారిటీ పథకం కేటాయింపుల్లో అధికారుల గోప్యత ఏలా.
- కోటగిరి మండలంలో మైనారిటీ మహిళా యోజన ఎంపిక ప్రక్రియపై అధికారుల స్పష్టత కోరిన ప్రజలు.



**కోటగిరి/ప్రజావాణి:**–కోటగిరి మండలంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం అమలులో అధికారుల వ్యవహారశైలి స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.ఒక్కో యూనిట్‌కు రూ.50,000 చొప్పున వంద శాతం సబ్సిడీతో మైనార్టీ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన ఈ పథకం అధికారుల ప్రణాళికాలోపం కారణంగా అర్హులకు పూర్తి స్థాయిలో చేరలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మండలానికి కేటాయించిన ఆరుగురు లబ్ధిదారులలో ఐదు యూనిట్లను కేవలం మండల కేంద్రానికే పరిమితం చేయడం మరో యూనిట్‌ను ఎత్తొండ గ్రామానికి కేటాయించడంపై ఇతర గ్రామాల మైనార్టీ వర్గాల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.నిబంధనలను పక్కనపెట్టి స్థానిక ప్రజాప్రతినిధులకు, సర్పంచ్ ఫోరమ్‌కు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికారులు అత్యంత గోప్యంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోంది.అర్హులైన నిరుపేద మహిళలను విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా కొందరి సిఫారసుల మేరకే అధికారుల కనుసన్నల్లో ఈ ఎంపిక ప్రక్రియ సాగిందనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఎంపికైన ఆరుగురు లబ్ధిదారుల దరఖాస్తులు, అర్హతలు,క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు వెల్లడించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చౌడేపల్లి లో కళాజాత బృందాల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన




**మన ప్రజావాణి చౌడేపల్లి సెప్టెంబర్ 26** అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి స్టాండ్ నందు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కళాజాత బృందం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ గ్రామాల్లో కళాజాత కార్యక్రమాల ద్వారా ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి నివారణ,వ్యాధి వ్యాప్తి,రక్తదానం,రక్తపరీక్షలు,రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.2026 సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాకారుల బృందం తెలియజేశారు.ఎంపిక చేసిన గ్రామాల్లో కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించి,ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై సందేశాన్ని అందిస్తున్నామని,అలాగే రక్తదానం ప్రాముఖ్యత, సురక్షితమైన రక్తమార్పిడి, ఐసీటీసీ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమాల ద్వారా హెచ్ఐవీపై అపోహలను తొలగించి, వ్యాధి నివారణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని కళాకారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్.డబ్ల్యూఎస్ గణేష్, డిఆర్పి వల్లీ,కళాబృందం సభ్యులు జయశంకర్, వీరాస్వామి,లక్ష్మిదేవి,నారాయణ రెడ్డి,రమణమ్మ, అగస్తీశ్వరయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగు పర్యాటక ప్రగతికి రాష్ట్రస్థాయి గుర్తింపు

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుకు ఘన సత్కారం




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామం వేదికగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
తెలంగాణ సమగ్రాభివృద్ధికి, ములుగు జిల్లా పర్యాటక ప్రగతికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావును ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.
ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల శిల్పకళా వైభవం రామప్ప దేవాలయం, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు--వేలాడే వంతెన, తెలంగాణ నయాగరాగా ప్రసిద్ధి చెందిన బొగత జలపాతం, ప్రకృతి వనమూలికల నడుమ దట్టమైన గుట్టపై వెలసిన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు మెరుగైన వసతులు కల్పిస్తూ స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో ప్రతిభ కనబరుస్తున్న అధికారుల సేవలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవ, ప్రోత్సాహం, నిరంతర పర్యవేక్షణతో ములుగు జిల్లా పర్యాటక రంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. మంత్రి అందిస్తున్న సలహాలు, సూచనలు, ఆదేశాలు జిల్లా పర్యాటక ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ గౌరవం జిల్లా అధికారుల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. జిల్లాలోని చారిత్రక, ప్రకృతి, ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి దేశవిదేశాల పర్యాటకులను ఆకర్షించేలా నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి

**● మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపు..**

**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి సెప్టెంబర్ 26** చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించిన మంత్రి, వెంకట్ స్వామి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కార్మిక, ఉపాధి కల్పన, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



**పోరాట పటిమకు ప్రతీక ఐలమ్మ**

ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సామాజిక అన్యాయాలను ఎదురించి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం



చేపడుతున్న కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

**ఐలమ్మ స్ఫూర్తితో లక్ష్యాల సాధన**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని అన్నారు. ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాల సాధనకు ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన చైర్ పర్సన్ బల్లా పల్లవి





**అనంత పురం సెప్టెంబర్ 26 ప్రజా వాణి** అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను చైర్ పర్సన్ బల్లా పల్లవి శనివారం పరిశీలించారు. ప్రతి శనివారం సంత నిర్వహిస్తున్న సందర్భంగా రైతులతో చైర్ పర్సన్ బల్లా పల్లవి ముచ్చటించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శనివారం రైతులకు ఉచితంగా భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం తో పాటు భోజనం ఎలా ఉందని రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఆదివారం మాల పున్నమి పర్వ దినాన్ని పురస్కరించుకుని పొట్టేళ్ల కొనుగోళ్లు, అమ్మకాలతో సందడిగా మారిన మార్కెట్ యార్డ్ను సందర్శించి రైతులతో మాట్లాడారు.

# హైదరాబాద్ లో జరుగుతున్న 52 ఏళ్ల అరుణోదయ కళాజతర





**పలాస ప్రజావాణి ప్రతినిధి** అరుణోదయ ప్రజాకళా జాతర కార్యక్రమంలో భాగంగా ఈనెల 26, 27, 28 తేదీలలో బాగ్ లింగంపల్లి, తెలంగాణ ఆర్టీసీ కళావేదిక, హైదరాబాదులో జరుగుతున్న 52 ఏళ్ల అరుణోదయ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు కోనేరు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 50 ఏళ్ల పాటు విమలక్క ప్రస్థానం, ప్రజా కళా జాతర జరుగుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం, ఏ ఐఎఫ్ టి యు,పిడిఎస్యు (వి), పి ఓ డబ్ల్యు స్త్రీ (విముక్తి) నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మొదటి శనివారము కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సాహిత్యం వర్ధిల్లాలి! ప్రజా కళలు వర్ధిల్లాలి! అరుణోదయ జిందాబాద్! ప్రజా సంఘాల వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

# పెనుమూరు మండలంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ

**● పంచాయతీల వారీగా కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డులు అందజేత.. భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**

**పెనుమూరు సెప్టెంబర్ 26 (ప్రజావాణి ప్రతినిధి):** పెనుమూరు మండలంలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం పులికల్లు గ్రామంలో జరిగింది. పులికల్లులోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ మహాసముద్రం దయాసాగర్ రెడ్డి నివాసం వద్ద ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పెనుమూరు మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన కార్యకర్తలకు పంచాయతీల వారీగా వైఎస్సార్‌సీపీ పార్టీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పెనుమూరు మండల మాజీ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ మరియు ప్రస్తుత మండల



కన్వీనర్లు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మాజీ రాష్ట్ర డైరెక్టర్లు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల మాజీ చైర్మన్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, యువజన విభాగం అధ్యక్షులు, మండల పార్టీ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, యువత, ప్రజలు, జగనన్న అభిమానులు



పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యకర్తలంతా సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. గుర్తింపు కార్డుల పంపిణీ ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**● అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్, 26 మన ప్రజా వాణి** అనంతపురం నగరంలోని శ్రీ వాణి డిగ్రీ , పీజీ కళాశాలలో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఎంపీ వ ముచ్చటించారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు.ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న కృషిని తెలియజేశారు.శ్రీ వాణి కళాశాల ఫౌండర్ డాక్టర్ నారాయణమ్మ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యతో పాటు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలు వంటి అనేక వసతులు కల్పిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న సేవలను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజమ్మ కోఆర్డినేటర్ సుధీర్ రెడ్డి అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదువుకోవాలి. నేటి సమాజానికి, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలి. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలి.విద్యార్థులు మంచి విద్యతో పాటు చక్కగా మాట్లాడటం, క్రమశిక్షణతో వ్యవహరించడం, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం వంటి విలువలను కూడా అలవర్చుకోవాలి.ఆత్మవిశ్వాసంతో స్వయం ప్రకాశంగా ఎదిగి, సమాజానికి మరియు దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలి.యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు. వారి కలలకు, లక్ష్యాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# ప్రజల వద్దకే వైద్య సేవలు

**● మంత్రి సత్య కుమార్ యాదవ్...**

**అనంతపురం,సెప్టెంబరు26 మన ప్రజా వాణి** ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.శనివారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వారి నిధుల నుండి రూ. 75 లక్షల వ్యయంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి, జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఓలేటి రత్నమయ్య, కోనంకి గంగారాం, వెంకటరమణ, మిద్దెల నరసింహులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి, ఆర్ ఎం ఓ లు డా . సుధారాణి, డా. హేమలత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. విజయశ్రీ,ఏ .ఓ. మల్లికార్జున రెడ్డి, మాజీ మేయర్ స్వరూప ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు వైద్య సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సేవా తత్పరత భావంతో కృషిచేసి తన నిధుల నుండి విశ్రాంతి భవనాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రిలో అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. ముఖ్యంగా వివిధ హోదాల్లో ఖాళీగా ఉండే ఉద్యోగాలను భర్తీ చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఆసుపత్రిలో అనేక ప్రాంతాల నుండి రోగులు వైద్య చికిత్సల కోసం వస్తుంటారని వారి సహాయకుల కోసం నిర్మించిన ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా 550 బెడ్లకు పైగా రోగులు వస్తుంటారని, ఇతర జిల్లాల కంటే అధిక సంఖ్యలో ఈ ఆసుపత్రికి బెడ్లు పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఆసుపత్రిలో వివిధ స్థాయిలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాడు –నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులన్నీ అసంపూర్తిగా మిగిలిపోయాయని కేవలం కేవలం జీవోలు ఇచ్చారని స్పష్టత లేని కారణంగా వైద్య ఆరోగ్యశాఖలో అభివృద్ధి పనులు పూర్తి కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 756 కోట్ల రూపాయలను మౌలిక సదుపాయాల కల్పన కోసం సహకారం అందిస్తున్నదని అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఐ వి ఆర్ ఎస్ సర్వేలో 78 శాతం వరకు ప్రజల నుండి స్పందన సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు.



అనంతపురంలో క్యాన్సర్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రుల్లో వైద్యులు ఇతర సిబ్బంది బాధ్యత యుతంగా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగాప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతున్నదని మారుమూల ప్రాంతాల్లో సైతం వైద్యులు తమ విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది జనాభాను తమ కుటుంబ సభ్యులతో సమానంగా జవాబుదారి తనంతో వైద్య శాఖ సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల అభివృద్ధికి ప్రజలు, దాతలు తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా సంజీవిని కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు 42 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. నిన్నటి రోజున ధర్మవరంలో అనంతపురం మరియు శ్రీ సత్య సాయి జిల్లాలకు సంబంధించి 71 ఆరోగ్య రకాలను ప్రారంభించడం జరిగిందని రూ. 3వేలు నుంచి రూ 5వేలు వరకు ఖర్చయ్యే డయాబెటిస్, కిడ్నీ, కాలేయ, రక్త తదితర పరీక్షలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. అంతేగాక రాష్ట్రంలోని రెండువేల పైగా ఆసుపత్రులలో సమన్వయకర్తలను నియమించడం జరిగిందని రోగులకు వైద్య సేవ అందించడంలో భాగంగా ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలతో కలిసి ఆసుపత్రి వైద్యులు అపాయింట్మెంట్ మార్గ నిర్దేశం చేయడంతో పాటు చికిత్స అనంతరం మందుల వాడకం ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తారని మంత్రి తెలిపారు.

**మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం.**

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ...ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో తొలుత అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలు మరింతగా అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులకు వసతి ఏర్పాటుకు తన నిధుల నుండి రూ.75 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. అనంతపురం ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో– 2047 వికసి భారత్ లక్ష్యాల్లో భాగంగా వైద్య రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అనంతపురం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు మాత్రమే కాకుండా



చికిత్స కాలమంతా మానసిక లాజిస్టికల్ మద్దతును అందించే వారి సహాయకులకు కూడా సేవలు అందుతున్నట్లు తెలిపారు. తరచుగా ఈ సహాయకులకు సరైన ఆశ్రయం లేదా సౌకర్యాలు లేకుండా బహిరంగ ప్రదేశాలలో కారిడార్లలో లేదా ఆసుపత్రి ప్రాంగణంలో మరియు చుట్టుపక్కల వేచి ఉండాల్సిన దుస్థితిని ప్రజల ద్వారా గుర్తించి వారి అభ్యర్థన మేరకు ఈ సౌకర్యాన్ని కలిగించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాకాలం వేసవి సమయాల్లో ఎక్కువ కాలం ఆసుపత్రిలో ఉన్నప్పుడు సహాయకులు వేచి ఉండే సమయంలో లేదా విశ్రాంతి తీసుకునేటప్పుడు వారికి సురక్షితమైన పరిశుభ్రమైన మరియు క్రమబద్ధమైన వాతావరణాన్ని అందించడమే ఈ సౌకర్యం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. ఈ వసతి విశ్రాంతి భవనంలో మహిళలకు పురుషులకు వేరువేరుగా విభాగాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. అంతే గాక ఇలాంటి సముదాయాలు ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను ప్రతిబింబిస్తుందని ఎంపీ తెలిపారు. ఈ భవన నిర్మాణంలో భాగస్వాములైన దాతలకు ఎంపీ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో రోగులకు సరిపడే విధంగా బెడ్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారాలతో ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా అనేక ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ అధిక శాతం మంజూరు అయిందని అలాగే కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర అభివృద్ధికి అనేక విధాలుగా సహకరిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అన్ని పనులను, సమస్యలను పరిష్కరించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ను ఎంపీ ప్రత్యేకంగా కోరారు. అలాగే సి ఎస్ ఆర్ నిధులతో పాటు ఎంపీ లాడ్స్ ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం వైద్య శాఖలో వివిధ స్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పలువురు మంత్రాన్ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

# గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**● పోలవరం జిల్లా డీ సీ హెచ్ ఎస్ :డా. కె సాంబశివరావు**





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం సెప్టెంబర్ 26** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం తుపాను, వరదల మూలంగా ఇబ్బందులు పడకుండా ముందస్తు వైద్య సేవలు అందించేందుకు కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ కి తరలించిన గర్భిణీ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పోలవరం జిల్లా డీ సీ హెచ్ ఎస్ డా. కె సాంబశివరావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన కోతులగుట్ట సీ హెచ్ సీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాలనుండి ఆసుపత్రి కి వచ్చిన గర్భిణీ లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందుబాటులో గైనకాలంజస్టు ను నియమించడం జరిగిందని తెలిపారు. వీరికి రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. అనంతరం వరరామచంద్రాపురం మండలం ఒడ్డిగూడెం గ్రామానికి చెందిన ముత్యాల దుర్గా భవాని అనే మహిళ విద్యుత్ షాక్ కు గురై కోతులగుట్ట సీ హెచ్ సీ లో వైద్యం పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి ని అయన అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే మండలం ఉమ్మడివరం కు చెందిన నరేష్ అనే యువకుడు పాము కాటుకు గురై చికిత్స పొందు తున్న ఆ యువకుడి ఆరోగ్య పరిస్థితి ని కూడా అడిగి తెలుసు కున్నారు. ఈ ఇద్దరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు, గైనకాలజిస్ట్ డా శశికళ, డా. తేజ, డా. ప్రజ్వల, హెడ్ నర్స్ బొజ్జి, వైద్య సిబ్బంది పలీనా, రాజేశ్వరి, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ కె. రమేష్, జై. శ్రీనివాస రెడ్డి, రవితేజ రెడ్డి, బాలరాజు, అమరావతి జీవన్,తదితరులుపాల్గొన్నారు.




## మారథాన్‌లో 44 ఏళ్ల తర్వాత పతకం.. భారత్‌కు డబుల్ సిల్వర్

ఆసియా క్రీడల్లో భారత జోరు.. ఒకే రోజు రెండు రజతాలు టోక్యో: జపాన్ వేదికగా జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో భారత్ పతకాల వేట కొనసాగుతోంది. ఏడో రోజు భారత క్రీడాకారులు రెండు రజత పతకాలు సాధించారు. మారథాన్‌తో పాటు షూటింగ్‌లోనూ రజతాలు దక్కాయి. 44 ఏళ్ల నిరీక్షణకు తెర మారథాన్‌లో సావన్ బర్వాల్ రజత పతకం సాధించి భారత క్రీడలకు అరుదైన ఘనత అందించారు. ఆసియా క్రీడల మారథాన్ విభాగంలో భారత్‌కు 44 ఏళ్ల తర్వాత పతకం రావడం విశేషం. సావన్ ప్రదర్శనతో ఈ విభాగంలో భారత పతకాల నిరీక్షణకు తెరపడింది.షూటింగ్‌లోనూ మెరిసిన భారత త్రయం షూటింగ్‌లో తిలోత్తమా సేన్ (590), విదర్శా కె. వినోద్ (588), ఆషి చౌక్సీ (585)తో కూడిన భారత బృందం రజత పతకం సాధించింది. ముగ్గురి సమిష్టి ప్రదర్శన భారత్‌కు మరో పతకాన్ని అందించింది. మూడు స్వర్ణాలు, 11 రజతాలు, 12 కాంస్యాలతో మొత్తం భారత పతకాల సంఖ్య 26కు చేరాయి. గత ఆసియా క్రీడల్లో భారత్ 28 స్వర్ణ పతకాలు సాధించింది. ప్రస్తుత క్రీడల్లో ఇంకా పలు ఈవెంట్లు మిగిలి ఉండటంతో భారత అథ్లెట్లు మరిన్ని పతకాలపై గురి పెట్టారు.

## షాట్‌పుట్‌లో హ్యాట్రిక్ గోల్డ్ మిస్.. అథ్లెటిక్స్ ఫైనల్లో గుల్వీర్, అనిమేశ్..!

పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు పతక వేటలో దూసుకెళ్తున్నారు. షాట్‌పుటర్ తేజింజర్‌పాల్ సింగ్ తూర్ పసిడి పోరులో హ్యాట్రిక్ కొట్టలేకపోయాడు. వరసగా రెండు సార్లు గోల్డ్ మెడల్ ఒడిసిపట్టిన అతడు.. ఈసారి వెండిని ముద్దాడాడు. 10 వేల మీటర్లలో సిల్వర్ మెడల్ అందుకున్న గుల్వీర్ సింగ్ 1,500 మీటర్లలోనూ ఫైనల్ చేరాడు. అనిమేశ్ కుజుర్ సైతం 200 మీటర్ల పరుగులో సత్తా చాటాడు.జపాన్‌లోని నగోయలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత అథ్లెటిక్స్ జోరు చూపిస్తున్నారు. మిక్స్‌డ్ రీలే, మారథాన్ పరుగులో పతకాలు కొల్లగొట్టిన అథ్లెట్లు.. షాట్‌ఫుట్, స్ప్రింట్స్‌లోనూ మెరిశారు. షాట్‌పుట్‌లో వరసగా రెండుసార్లు గోల్డ్ మెడల్ కొల్లగొట్టిన తజిందర్ పాల్ తూర్ ఈసారి మాత్రం వెండి పతకంతోనే సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో ఇనుప గుండును 20.64 మీటర్ల దూరం విసిరి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. కానీ, తజిందర్‌కు షాకిస్తూ మొహమ్మద్రెజా తయబిసే(ఇరాన్)..20.81 మీటర్ల దూరంతో అగ్రస్థానంలో నిలిచాడు.

**ఫైనల్లో ముగ్గురు**

పురుషుల ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ముగ్గురు అథ్లెట్లు ఫైనల్ చేరారు. 200 మీటర్లలో అనిమేశ్ కుజుర్ అంచనాలు అందుకుంకున్నాడు. నిన్న 100 మీటర్ల పరుగులో



తేలిపోయిన అతడు.. శనివారం పట్టుదలతో పరుగు తీసి ఆశలు రేపాడు. ఇక 1,500 మీటర్లలో గుల్వీర్ సింగ్ పసిడి పోరుకు అర్హత సాధించాడు. ఇప్పటికే పది వేల మీటర్లలో రజతంతో మెరిసిన గుల్వీర్.. శనివారం పదిహేను వందల మీటర్లలో 3:45.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని ఫైనల్ బెర్తు పట్టేశాడు.

## పనామాతో పోటాపోటీ.. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆకట్టుకున్న భారత్..!



చరిత్రాత్మక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు గొప్పగా ఆడింది. ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో నిండిన పనామాను సమర్థంగా నిలువరించింది. బెంగళూరులో స్థానిక కంఠీరవం స్టేడియంలో అభిమానుల సందడి నడుమ మ్యాచ్‌ను డ్రాగా ముగించింది టీమిండియా. రియాన్ విలియమ్స్ ఏకైక గోల్ చేయగా.. ఆపై మెన్ ఇన్ బ్లూ పట్టుదలతో ఆడింది. ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పనామా ఫార్వర్డ్స్‌ను అడ్డుకొని, వారి గోల్ ప్రయత్నాలను తిప్పికొట్టి 1-1తో డ్రా చేసుకుంది.బెంగళూరులో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత జట్టు ఓడినా ఆకట్టుకుంది. ఈమధ్యే ఫిఫా వరల్డ్‌కప్ ఆడిన 44వ ర్యాంకర్ పనామాతో తలపడిన టీమిండియా(138వ ర్యాంక్) బలమైన డిఫెన్స్‌తో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. కంఠీరవం స్టేడియంలో ఆద్యంతం నువ్వానేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో రియాన్ విలియమ్స్ భారత్‌కు తొలి గోల్ అందించాడు. ఆరంభంలో బంతి పనామా ఆధీనంలోనే ఉండడంతో టీమిండియా గోల్ ప్రయత్నాలు ఫలించలేదు. చివరకు 41వ నిమిషంలో ప్రత్యర్థి గోల్ కీపర్‌ను బోల్తా కొట్టించిన రియాన్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపగా ఆధిక్యంలోకి వెళ్లింది మెన్ ఇన్ బ్లూ.

## కబడ్డీలో పసిడి కూత.. తొమ్మిదోసారి విజేతగా భారత్..!



ఆసియా క్రీడల కబడ్డీలో భారత జట్టు పసిడి పతకంతో గర్జించింది. మహిళలు స్వర్ణంతో మురిసిన కాసేపటికే పురుషుల జట్టు సైతం కనకంతో యావత్ భారతావనిని పులకింపజేసింది. ఈ మెగా టోర్నీలో ఇప్పటికే ఎనిమిదిసార్లు గోల్డ్ మెడల్ సాధించిన 'మెన్ ఇన్ బ్లూ' మరో విజయంతో తొమ్మిదో పుత్తడిని కొల్లగొట్టింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో ఇరాన్‌ను చిత్తు చేసిన అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాన్ని చేబూని మ్యాట్‌పై పరుగెట్టారు. విజయానందంలో జట్టు సభ్యులు, కోచ్‌లు కేరింతలు కొట్టారు.జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో భారత కబడ్డీ జట్లు పంజా విసిరాయి. కబడ్డీ కూతలో.. ఉడుం పట్టులో తమకు తిరుగులేదని చాటుతూ మహిళలు, పురుషుల విభాగంలో స్వర్ణం కైవసం చేసుకున్నాయి. శనివారం ఫైనల్లో ఇరాన్‌ను చిత్తు చేసి మహిళల జట్టు గోల్డ్ మెడల్ అందుకోగా.. కాసేపట్లోనే పురుషుల జట్టు సైతం పసిడిని ఒడిసిపట్టింది. ఫైనల్లో 40-34తో ఇరాన్‌ను ఓడించిన మెన్ ఇన్ బ్లూ గోల్డ్ మెడల్ అందుకుంది.

**రెండో అర్ధ భాగంలో..**

తొలి అర్ధ భాగంలో 17-18తో వెనకడిన భారత్.. అనంతరం మ్యాచ్‌ను తమ చేతుల్లోకి తీసుకుంది. కెప్టెన్, రైడర్ సునీల్ కుమార్ ఇరాన్ డిఫెన్స్‌ను ఛేదిస్తూ పాయింట్లు తీసుకొచ్చాడు. దాంతో.. ఇప్పటికే ఎనిమిది సార్లు ఆసియాడ్‌లో విజేతగా నిలిచినరికార్డు స్థాయిలో తొమ్మిదోసారి స్వర్ణాన్ని పట్టేసింది. అంతే.. భారత ఆటగాళ్లు మువ్వన్నెల జెండాను పట్టుకొని.. మ్యాట్‌పై పరుగులు తీసి ఈ థ్రిల్లింగ్ విజయాన్ని ఆస్వాదించారు.

## నాకు ఇదే చివరి వరల్డ్‌కప్.. ఆ విషయాన్ని అసలు పట్టించుకోను..!



భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌లో ఆడడంపై ఎవరికీ సందేహాలు లేవు. ఫామ్, ఫిట్‌నెస్ రీత్యా పటిష్టంగా ఉన్న విరాట్ మరోసారి భారత జట్టు విజయాల్లో కీలకం అవుతాడని మాజీ ఆటగాళ్లు, అభిమానులు విశ్వసిస్తున్నారు. కెరీర్లో చివరి ప్రపంచకప్ ఆడబోతున్న మాజీ సారథి కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాడు.

శంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌పై దృష్టి సారించిన కోహ్లీ మెగా టోర్నీకి తాను సదా సిద్ధంగా ఉన్నానని అన్నాడు. తిరువనంతపురంలో తొలి మ్యాచ్‌కు ముందు కోహ్లీ మాట్లాడుతూ తన సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'దేశం తరుపున నేను ఆడబోతున్న చివరి వరల్డ్‌కప్ ఇదే. ఇంతకంటే ప్రేరణ ఇంకేం కావాలి' అని వెల్లడించాడీ రన్ మెషీన్.కెరీర్ చరమాంకంలో ఉన్న విరాట్ కోహ్లీ మరో ప్రపంచకప్ లక్ష్యంగా సాగుతున్నాడు. వన్డేల్లో గొప్పగా ఆడుతున్న విరాట్ 2027 వరల్డ్‌కప్‌లో చెలరేగిపోవాలని భావిస్తున్నాడు. మెగా టోర్నీకి సన్నాహకంగా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతున్న కోహ్లీ తనకు ఇదే చివరి వరల్డ్‌కప్ అని పేర్కొన్నాడు.

## అనాహత్ సింగ్ స్టన్నింగ్ షో.. స్క్వాష్ ఫైనల్లోకి భారత క్రీడాకారిణి



నగోయా: భారత యువ ప్లేయర్, స్క్వాష్ క్రీడాకారిణి అనాహత్ సింగ్.. తన కెరీర్‌లో అత్యద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఏషియన్ గేమ్స్(గూంఊఖఅ +ఖఎవం)లో మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో ఆమె ఫైనల్‌కు ప్రవేశించింది. సెమీస్‌లో జపాన్‌కు చెందిన ఆరో నెంబర్ ప్లేయర్ సటోమి వాటానబేపై 3-2 తేడాతో విక్టరీ కొట్టింది. 18 ఏళ్ల భారత ప్లేయర్ అనాహత్ .. అసాధారణ రీతిలో తన గేమ్‌ను ఆడింది. తొలుత రెండు సెట్లను కోల్పోయి 2-0 తేడాతో వెనుకబడ్డ అనాహత్.. ఆ తర్వాత అనూహ్యంగా కోలుకున్నది. ఏకంగా చివరి మూడు సెట్లలో విజయం సాధించి .. ఏషియన్ గేమ్స్‌లో తనకు పతకాన్ని ఖాయం చేసుకున్నది. అనాహత్ 9-11 11-13 12-10 11-6 11-3 స్కోరుతో ప్రత్యర్థిపై గెలిచింది.ఇక భారత జోడి జోష్నా చిన్నప్ప, విలావన్ సెంథిల్ కుమార్.. బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నారు. హాంగ్‌కాంగ్‌కు చెందిన టాంగ్ మింగ్ హాంగ్, లీ కా యి చేతిలో 2-1 (11-10 2-11 11-10) తేడా స్కోరుతో భారత జోడి ఓటమి పాలైంది.

## ఇరాన్‌తో థ్రిల్లింగ్ ఫైనల్.. భారత మహిళల కబడ్డీ జట్టుకు గోల్డ్ మెడల్



నగోయా: ఏషియన్ గేమ్స్ మహిళల కబడ్డీ ఈవెంట్‌లో భారత జట్టుకు స్వర్ణ పతకం దక్కింది. జపాన్‌లో జరుగుతున్న 2026 ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళలు దుమ్మురేపారు. తాజా గేమ్స్‌లో ఇండియాకు ఇది మూడో గోల్డ్ మెడల్ కాగా, ఏషియన్ గేమ్స్‌లో నాలుగోసారి భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. టోకాయి సిజిటన్ జిమ్నాజియంలో ఇవాళ జరిగిన ఫైనల్‌లో ఇరాన్ తీవ్ర పోటీ ఇచ్చింది. హోరాహోరీగా సాగిన తుదిఫైట్‌లో భారత మహిళల జట్టు 37-34 పాయింట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆఖరి నిమిషం వరకు ఇరాన్ తన పోరాట పటిమను ప్రదర్శించింది. చివరకు కబడ్డీ ఫైనల్లో ఇండియా తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకున్నది. ఏషియన్ గేమ్స్‌లో ఇండియన్ మహిళల జట్టు అయిదు సార్లు ఫైనల్స్ లో ప్రవేశించగా, నాలుగు సార్లు స్వర్ణ పతకం గెలుచుకున్నది.ఫస్ట్ హాఫ్ టైంలో ఇండియా 22-16 స్కోరుతో ఆధిక్యాన్ని చాటింది. కానీ సెకండ్ హాఫ్‌లో ఇరాన్ అత్యుత్తమ ఆటను ప్రదర్శించింది. సెకండ్ హాఫ్‌లో 18-15 స్కోరుతో ఇరాన్ ఆధిక్యాన్ని ప్రదర్శించినా.. ఫస్ట్ హాఫ్ లీడ్ వల్ల భారత్‌కు విజయం ఈజీ అయ్యింది. మ్యాచ్ గెలిచిన తర్వాత భారత మహిళల బృందం విక్టరీ ల్యాప్ నిర్వహించింది. జాతీయ గీతం వందేమాతరాన్ని ఆలపించారు. జాతీయ జెండాతో భారత ప్లేయర్లు కోర్టులో పరుగులు తీశారు. ఇప్పటి వరకు ఏషియన్ గేమ్స్‌లో ఇండియాకు మహిళల కబడ్డీలో స్వర్ణ పతకం దక్కింది. కేవలం 2018లో మాత్రం భారత జట్టు సిల్వర్ మెడల్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.



## ప్రియదర్శి కేసీఆర్ పాత్ర చేస్తడో.. లేదోనని భయముండేది : ది ప్యారడైజ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల

నాని హీరోగా నటించిన చిత్రం ది ప్యారడైజ్ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్ర్కీనింగ్ అవుతున్న విషయం తెలిసిందే. దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో మోహన్ బాబు విలన్‌గా నటించగా.. కయాదు లోహర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. ది ప్యారడైజ్‌ను తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాని అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తుండగా.. ప్రత్యేకించి ఈ సినిమాలో వచ్చే కేసీఆర్ పాత్ర శంకరన్నకు తెలంగాణ ప్రజలు బాగా కనెక్ట్ అవుతున్నారు. శంకరన్న పాత్రలో టాలీవుడ్ యాక్టర్ ప్రియదర్శి నటించిన తీరుకు మూవీ లవర్స్ ఫిదా అవుతున్నారు. సక్సెస్ ఈవెంట్‌లో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రియదర్శి కేసీఆర్ మీద రీసెర్చ్ చేసి మరి శంకరన్న పాత్రను చేశాడట. ఇదే విషయమై శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ.. శంకరన్న పాత్రకు ఎవరైతే బాగుంటుందని చాలా వెతికాం. ప్రియదర్శి కేసీఆర్ పాత్రకు పర్‌ఫెక్ట్‌గా ఉంటాడని ఏఐలో డిజైన్ చేసి నాకు చూపించాడు. ఆ తర్వాత నాకు చాలా నమ్మకమొచ్చింది. ప్రియదర్శి ఈ పాత్ర చేస్తడో.. లేదో..? ఏమంటడో తెలియదు అని నాకు భయముండేది. కానీ ప్రియదర్శిని కలిసి చెప్పినప్పుడు వెంటనే ఒకే చెప్పి.. కేసీఆర్ పాత్రకు

## గాంధీ జయంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!




కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివ, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల రాసిన అద్భుతమైన పాటలకు సునద్ గౌతమ్ అందించిన స్వరాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే మార్కెట్లోకి విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, టీజర్ మరియు ట్రైలర్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించింది. విజువల్స్ పరంగా సినిమాను అత్యంత సుందరంగా మలిచిన రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ వర్క్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటకలో సాధించిన ఘనవిజయం తరహాలోనే తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రేమకథా చిత్రాన్ని ఆదరిస్తారని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రానా సమర్పణలో కార్తీక్ సుబ్బరాజు గే లవ్‌స్టోరీ 'డోరతీ'.. అక్టోబర్ 2న తెలుగులో గ్రాండ్ రిలీజ్!




ప్రముఖ నటుడు రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 1990ల నాటి నేపథ్యంలో సాగే ఈ కథలో సమాజంలోని పక్షపాతాలు, లింగ సమానత్వం, మరియు జెండర్ రాజకీయాల చుట్టూ తిరిగే విభిన్నమైన, ధైర్యమైన కథాంశాన్ని కార్తీక్ సుబ్బరాజు ఆవిష్కరించారు. టొరంటో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమై ప్రశంసలు పొందిన ఈ చిత్రానికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త బోల్డ్ అండ్ ఎమోషనల్ డ్రామా చిత్రం 'డోరతీ' . ఆస్కార్ అవార్డు విజేత గునీత్ మోంగా నిర్మించిన ఈ చిత్రంలో కీర్తి సురేష్ టైటిల్ రోల్ పోషించగా, సనంత్, రిషికాంత్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే తమిళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తాజాగా తెలుగులోకి రాబోతుంది.

## 'వారణాసి' గ్లింప్స్ ప్లే కాకపోవడంతో ఏడుపొచ్చేసింది.. నాని 'జెర్సీ'లా అరిచేశా: కార్తికేయ



'వారణాసి' గ్లింప్స్‌ను ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే గ్లింప్స్ ప్లే చేయాల్సిన సమయంలో అనూహ్యంగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో వేదికపై ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. భారీ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఇలాంటి సమస్య రావడంతో చిత్రబృందం కూడా కాసేపు ఆందోళనకు గురైంది. అప్పటి పరిస్థితిని గుర్తు చేసుకున్న కార్తికేయ.. తనకు నిజంగానే ఏడుపొచ్చేసిందని సరదాగా చెప్పారు. అయితే ఇందులో ఎవరి తప్పూ లేదని, సాంకేతిక సమస్య కారణంగానే గ్లింప్స్ సరిగ్గా ప్లే కాలేదని ఆయన వివరించారు. ఆ తర్వాత ఫార్మాట్ మార్చి గ్లింప్స్‌ను విజయవంతంగా ప్రదర్శించినట్లు తెలిపారు. ఆ సమయంలో తన పరిస్థితిని వివరించడానికి కార్తికేయ చెప్పిన పోలిక ఇప్పుడు అందరినీ నవ్విస్తోంది. నాని నటించిన 'జెర్సీ' సినిమాలో రైల్వే స్టేషన్‌లో భావోద్వేగానికి గురై గట్టిగా అరిచే సన్నివేశం ఉంటుంది. గ్లింప్స్ ప్లే కాకపోయిన సమయంలో తాను కూడా లోపల అదే స్థాయిలో అరిచేశానని కార్తికేయ సరదాగా చెప్పుకొచ్చారు. భారీ సినిమాల కార్యక్రమాలు బయటకు ఎంతో ఘనంగా కనిపించినప్పటికీ.. వాటి వెనుక నిర్మాతలు, సాంకేతిక బృందం ఎంత ఒత్తిడిని ఎదుర్కొంటారో ఈ సంఘటన ద్వారా అర్థమవుతుందని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. యాంకర్ సుమతో జరిగిన ఇంటర్వ్యూలో కార్తికేయ తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు విషయాలను కూడా గుర్తుచేసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాల రోజుల నుంచే రాజమౌళితో తన అనుబంధం కొనసాగుతోందని ఆయన చెప్పారు. రాజమౌళి ప్రతి సినిమాకు ముందుగానే విస్తృతంగా రిహార్సల్స్, ప్రణాళికలు ఉంటాయని కార్తికేయ వివరించారు. గ్లోబల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కలయికలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'వారణాసి'. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తుండగా.. ప్రస్తుతం చిత్రబృందం నిర్మాణానంతర కార్యక్రమాల్లో బిజీగా ఉంది. రాజమౌళి సినిమాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎంతో పక్కాగా ప్లాన్ చేస్తారనే విషయం తెలిసిందే. అయితే 'వారణాసి' టైటిల్, గ్లింప్స్ విడుదల కార్యక్రమంలో మాత్రం ఊహించని సాంకేతిక సమస్య చిత్రబృందానికి కాసేపు గుబులు పుట్టించింది. తాజాగా నిర్మాతల్లో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఓ ఇంటర్వ్యూలో ఆ సంఘటనను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.

## హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవి కొత్త మల్టీప్లెక్స్..



మెగాస్టార్ చిరంజీవి సినిమాలతోనే కాకుండా థియేటర్ వ్యాపారంలోనూ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. ఆసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌లో భారీ స్థాయిలో మల్టీప్లెక్స్ నిర్మాణానికి ఆయన భాగస్వామ్యం కావడం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద తెరను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నారనే వార్త బయటకు వచ్చినప్పటి నుంచి నగరంలోని సినీ అభిమానుల్లో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మించనున్న ఈ భారీ మల్టీప్లెక్స్ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ఈలోగా హైదరాబాద్‌లో మరో మల్టీప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆసియన్ సినిమాస్, చిరంజీవి నిర్ణయించినట్లు తాజా సమాచారం. ఈ కొత్త మల్టీప్లెక్స్‌కు 'ఆసియన్ మెగాస్టార్ సినీప్లెక్స్' అనే పేరు పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి 2027 సందర్భంగా ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ.. ఈ వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని కుషాయిగూడ ప్రాంతంలో ఉన్న టల్లూరి థియేటర్లను ఆసియన్ సినిమాస్, చిరంజీవి భాగస్వామ్యం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న థియేటర్లను ఆధునిక హంగులతో పునరుద్ధరించి, కొత్త రూపంలో ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. పాత థియేటర్లను పూర్తిగా ఆధునీకరించి మల్టీప్లెక్స్ తరహాలో మార్చడం, ప్రేక్షకులకు మెరుగైన ధ్వని, చిత్ర ప్రదర్శన అనుభూతిని అందించేలా సాంకేతిక మార్పులు చేయడం వంటి పనులు చేపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## 'లవ్ అండ్ వార్'.. విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ రిలీజ్!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'లవ్ అండ్ వార్'. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల షూటింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా నుంచి తాజాగా విక్కీ కౌశల్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. విడుదలైన పోస్టర్‌లో విక్కీ కౌశల్ చేతిలో సిగరెట్, లైటర్‌తో ఎంతో సీరియస్‌గా, ఇంటెన్స్‌గా చూస్తున్న లుక్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. నజరే మిలేంగీ, లేకిన్ హటేంగీ నహీ (చూపులు కలవొచ్చు.. కానీ పక్కకు తప్పుకోవు) అనే క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. భన్సాలీ చిత్రాల్లో ఉండే ప్రత్యేకమైన గ్రాండియర్, పాత్రల తీవ్రత ఈ లుక్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్ ఆర్మీ ఆఫీసర్లుగా నటిస్తుండగా, వారిద్దరి మధ్య అలియా భట్ పాత్రతో ముడిపడి ఉన్న ఒక బలమైన ట్రాయంగిల్ కథాంశంతో ఇది తెరకెక్కుతోందని తెలుస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసుకుంటోంది. రణ్‌బీర్, అలియా మరియు విక్కీ పాత్రల ఫస్ట్ లుక్స్ సినిమాపై ఉన్న క్రేజ్‌ను మరింత పెంచేశాయి. ఈ మోస్ట్ అవైటెడ్ విజువల్ వండర్ 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com